ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 3, పేజీలు : 12 వెల : 6.50


యువగళంలో దద్దరిల్లిన ప్రజాగళం 2లో

13న కోటంరెడ్డి టిడిపిలోకి! 3లో

తెలుగు చలనచిత్ర రంగంలో దర్శక ధ్రువతార


సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సాగర సంగమంవటి ఎన్నో కళాత్మక చిత్రాల సృష్టికర్త

ఐదు దశాబ్దాలు పైగా సినీ ప్రస్థానం

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత

# దివికేగిన 'కళాతపస్వి'

## ప్రఖ్యాత దర్శకుడు విశ్వనాథ్ కన్నుమూత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** కళాతపస్వి దర్శకుడు కె.విశ్వనాథ్(93) మహాభినిష్క్రమణం చెందారు. ఒక శంకరాభరణం, సాగర సంగమం,స్వాతిముత్యం,సిరిసిరి మువ్వ వంటి సినిమాలతో తెలుగు ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో రెపరెప లాడించిన దిగ్దర్శకుడు ఇక లేరు. తెలుగు సినిమాలకు సిరివెన్నెలలు కురిపించిన ఆపద్బాంధవుడు పరమపదించారు. తెలుగు సినిమాల్లో సంగీతానికి పెద్ద పీట వేసి,శృతి లయలు నేర్పిన దర్శక యశస్వి గురువారం అర్ధరాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా వయసు రీత్యావచ్చిన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఆయన అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. కానీ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఏ సినిమా అత్యధిక ఖ్యాతి తెచ్చిపెట్టిందో ఆ సినిమా విడుదలైన రోజే పరమపదించడం కాకతాళీయం. ఫిబ్రవరి 2,1980న శంకరాభరణ విడుదలైన రోజు, అదే ఫిబ్రవరి 2వ తేదీ,2023న కళాతపస్వి విశ్వనాథుని పరమపదించిన రోజు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మశ్రీ కె.విశ్వనాథ్ తెలుగు సినీ లోకానికి ఎంతో సేవ చేశారు. 1930 ఫిబ్రవరి 19న గుంటూరుజిల్లాలోని రేపల్లెలో జన్మించారు.మద్రాస్‌లో ≫2



# సలహాదారులు ఎంతవరకు అవసరం?

## హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

### వారిలో జవాబుదారీతనం లోపిస్తుందని వ్యాఖ్య

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరో పర్యాయం సంచలన వ్యాఖ్యలు చేసింది. అవకాశముందికదా అని ఇలా సలహాదారులను పెంచుకుంటూ పోవడం శ్రేయస్కరమా అని వ్యాఖ్యానించింది. సలహాదారులను నియమించుకుంటూ పోతే ఆ సంఖ్యకు పరిమితి ఏమి ఉందని ధర్మాసనం పేర్కొంది.దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి నియామకాలపై దాఖలైన పలు పిటిషన్లు కలిపి హైకోర్టు గురువారం విచారణ జరిపింది. సలహాదారుల నియామకంపై రాజ్యాంగ బద్ధతను తేలుస్తామని పునరుద్ఘాటించింది. ఎప్పటి నుంచో సలహాదారుల నియామకాలు జరుగుతున్నాయని,దీనిపై ≫2

# ట్యాపింగ్ నిగ్గు తేల్చాలి

## ● అధికారులను ఆదేశించిన సిఎం జగన్ ● అధికారపార్టీ ఎమ్మెల్యేల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై సిఎం సీరియస్



**విజయవాడ,ఫిబ్రవరి2.ప్రభాతవార్తప్రతినిధి:**అధికార పార్టీ ఎంఎల్‌ఎ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల వ్యవహారాన్ని సిఎం జగన్ సీరియస్‌గా తీసుకున్నారు. నెల్లూరు గ్రామీణ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ, నమ్మకంలేని పార్టీలో తానుండనంటూ ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. తనను అనుమానించిన చోట తానుండనని టిడిపిలోకి పోతానని తెలిపారు. ఈ వ్యవహారంపై సిఎం జగన్ అసహనం వ్యక్తం చేసారు. లేని సంప్రదాయాన్ని ఉన్నట్లుగా చెబుతూ పార్టీపై శ్రీధర్‌రెడ్డి బురద జల్లుతున్నారని సన్నిహితులు చెబుతున్నా, ఈ విషయాన్ని సిఎం జగన్ తీవ్రంగానే తీసుకున్నారు.ట్యాపింగ్ అవసరం మనకు లేదు. జరిగిదంటూ ఆరోపణ చేస్తున్నాడు, వాస్తవాలను నిగ్గు తెల్చమని అధికారులను ఆదేశించామన్నారు. ఈ విషయం రాజకీయంగాను, పోలీసుశాఖలోను తీవ్ర చర్చనీయాంశంగానే మారింది. సిఎం జగన్ ఈ అంశంపై ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇంటిలిజెన్స్ అధికారులతో నిన్న బాగా పొద్దుపోయే వరకు చర్చించారు. ఈ సందర్భంలో కోటంరెడ్డి నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జిని ఏర్పాటు చేయాలని భావించారు. అంతకు మించి చర్యలపై ≫2



## కోటంరెడ్డి స్థానంలో ఆదాల 2లో


రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచంలోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందిస్తూ..

జగనన్న విదేశీ విద్యాదీవెన



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

ఈ ఏడాది టాప్ 200 విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ. 19.95 కోట్లను నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

గత ప్రభుత్వంలో..

- ఇచ్చిందే అరకొర.. అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట..
- విదేశీ విద్యా సంస్థల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. పేలవమైన ర్యాంకున్న సంస్థల ఎంపికతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని దుస్థితి..
- అరకొరగా ఆర్థిక సాయం.. ఎస్సీ, ఎస్టీలకు కేవలం రూ.15 లక్షలు, ఇతరులకు కేవలం రూ.10 లక్షలు..
- ఫీజుల చెల్లింపులో పెద్దఎత్తున బకాయిలు పెట్టిన వైనం.. 2016-17 నుండి 3,326 విద్యార్థులకు సంబంధించిన రూ. 318 కోట్ల ఫీజులకు ఎగనామం.. తద్వారా స్కీం మూసివేత..
- కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి రూ. 6 లక్షల్లోపు ఉన్న వారు మాత్రమే అర్హులు.. కొద్ది మందికే ప్రయోజనం..

మనందరి జగనన్న ప్రభుత్వంలో..

- ఏ విధమైన కోటాలు లేకుండా అర్హులైన విద్యార్థులందరికీ సంతృప్త స్థాయిలో "జగనన్న విదేశీ విద్యా దీవెన".. ప్రతి ఏడాది 2 సీజన్లలో విదేశీ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు.. సంబంధిత శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీల నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ ద్వారా పూర్తి పారదర్శకంగా విద్యార్థుల ఎంపిక..
- నాణ్యమైన విద్యకు పట్టం కడుతూ వరల్డ్ యూనివర్సిటీ QS ర్యాంకింగ్స్ ప్రకారం టాప్ 200 యూనివర్శిటీల ఎంపిక..
- పూర్తి ఆర్థిక సాయం.. ప్రతిభకు పెద్ద పీట వేస్తూ టాప్ 100 QS ర్యాంక్ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, మిగిలిన వారికి గరిష్టంగా రూ. 1 కోటి వరకు ఎంతైతే అంత 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్.. 100 నుండి 200 QS ర్యాంకులు పొందిన యూనివర్శిటీలలో ఎంపికైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గరిష్టంగా రూ. 75 లక్షల వరకు 100% ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇక మిగిలిన విద్యార్థులకు గరిష్టంగా రూ. 50 లక్షలు లేదా ట్యూషన్ ఫీజులో 50% ఏది తక్కువైతే అది చెల్లింపు.. విదేశీ విశ్వవిద్యాలయానికి వెళ్లే విద్యార్థులకు విమాన, వీసా ఛార్జీలు సైతం రీయింబర్స్ చేస్తున్న మన ప్రభుత్వం...
- విదేశాలకు వెళ్ళే విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకునేలా వారి చదువులు ఒక్కో మెట్టూ ఎక్కే కొద్దీ 4 వాయిదాల్లో స్కాలర్‌షిప్స్ మంజూరు.. ఇమ్మిగ్రేషన్ కార్డు (I-94) పొందిన విద్యార్థులకు మొదటి వాయిదా, మొదటి సెమిస్టర్ ఫలితాల అనంతరం రెండవ వాయిదా, 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదలైన తర్వాత 3వ వాయిదా, విజయవంతంగా 4వ సెమిస్టర్ పూర్తి చేసి మార్క్ షీట్ సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్ లో అప్‌లోడ్ చేసిన తర్వాత చివరి విడతగా నాలుగవ వాయిదా చెల్లింపు.. తద్వారా శాచురేషన్ విధానంలో పూర్తి పారదర్శకంగా నిజమైన అర్హులందరికీ లబ్ధి..
- కుటుంబ వార్షిక ఆదాయ పరిమితి అర్హతను రూ. 8 లక్షలకు పెంచడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం..

"జగనన్న విదేశీ విద్యా దీవెన"లో ఏ రకమైన ఇబ్బందులున్నా టోల్ ఫ్రీ నెం 1902ను సంప్రదించగలరు

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 3 ఫిబ్రవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు "జగనన్న విదేశీ విద్యా దీవెన" ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్



పాదయాత్రకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# యువగళంలో దద్దరిల్లిన ప్రజాగళం

### పలమనేరులో నారా లోకేష్కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

### రాజ్యాంగాన్ని ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డ లోకేష్

**పలమనేరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** పలమనేరులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళంతో దద్దరిల్లింది.యువగళం పాదయాత్ర 7వ రోజులో భాగంగా చిత్తూరు జిల్లా,పలమనేరు నియోజకవర్గం,పలమనేరు మండలం నుండి పట్టణానికి పాదయాత్ర చేరుకుంది.మండలంలోని కేటిల్ ఫామ్ విడిది కేంద్రం నుండి ఉదయం బయలుదేరిన ఆయనకు వేల సంఖ్యలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాగమంగళం వద్ద వేల సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు ఆయనకు భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు.పాదయాత్రలో భాగంగా హాజరైన టిడిపి సీనియర్ నాయకులకు నారా లోకేష్ పాదాభివందనాలు చేశారు. స్థానిక నాగమంగళం వద్ద ఎంఎస్ఎంఇ యూనియన్ ప్రతినిధులు ఆయనతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంఎస్ఎంఇ పరిశ్రమల స్థాపనకు చదరపు మీటరుకు రూ.939కు ఇస్తే ఇప్పటి వైకాపా ప్రభుత్వం ల్యాండ్ రివైజ్డ్ కాస్ట్ పేరుతో అదనంగా రూ.383 వసూలు చేస్తుందని,కొత్త విధానం తీసుకు వచ్చి 33ఏళ్లకే లీజు ఇవ్వడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని,ఇండస్ట్రియల్ పార్క్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడం లేదని,సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నారా లోకేష్ను కలసిన న్యాయవాదులు అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ మోసం చేశారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.న్యాయవాదులకు ఇళ్ల స్థలాల అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టనున్నట్లు, అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్లపట్టాలు ఇచ్చేలాచర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.

## దివికేగిన 'కళాతపస్వి'

విష్ణు స్టూడియోస్లో సౌండ్ రికార్డ్ అసిస్టెంట్గా తన సినీ జీవితాన్ని ప్రారంభించారు. 1957లో వచ్చిన తోడికోడళ్లు సినిమాకు సౌండ్ ఇంజనీర్గా సినిమా కేరీర్ను ప్రారంభించారు. ఆ చిత్ర సమయంలో ఆయన పనితనం గుర్తించిన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు విశ్వనాథ్కు సహాయ దర్శకుడిగా అవకాశం ఇచ్చారు. అన్నపూర్ణ పిక్చర్స్లో దర్శకుడుగా కేరీర్ను ప్రారంభించారు. పాతాళ భైరవి సినిమాకు సహాయ దర్శకుడుగా పనిచేశారు. 1965లో ఆత్మగౌరవం సినిమాకు పూర్తి స్థాయి డైరెక్టర్గా పనిచేసే అదే ఒరవడిని కొనసాగించారు. ఆ సినిమా విజయం సాధించినా ఆయనకు వెంటనే అవకాశాలు రాలేదు, మొదట్లో కొన్ని కమర్శియల్ సినిమాలకు డైరెక్టర్ చేశారు. తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన శారద,సిరిసిరి మువ్వ చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఆయన సినిమాల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన చిత్రం శంకరాభరణం. కమల్ హాసన్తో ఆయన తీసిన స్వాతిముత్యం ఆస్కార్ బరిలో భారత అధికారిక ఎంట్రీగా ఎన్నికైన ఏకైక తెలుగు చిత్రం. ఆయన దర్శకత్వంలో ఇలా అనేక చిత్రాలు విజయవంతమై ప్రేక్షల ఎంతో ఆదరణ పొందాయి.

కళాతపస్వి పరమపదించడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలుగు సినీ దర్శకుల్లో విశ్వనాథ్ అగ్రగణ్యుడని ఏపీ సీఎం జగన్ కొనియాడారు. విశ్వనాథ్ మహోన్నివ్యక్తుల తెలుగు సినీరంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం లైఫ్టైం అచీవ్ మెంట్ అవార్డును విశ్వనాథ్కు ఇచ్చినఅంశాన్ని గుర్తు చేసుకున్నారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

**మంత్రులు,నేతల సంతాపం**

కళాతపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూయడంపై పలువురు మంత్రులు,నేతలు సంతాపాలు తెలిపారు. తెలుగు సినిమా దిగ్గజం కళా తపస్వి కె.విశ్వనాథ్ మరణం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తీసిన సినిమాలు తెలుగు సినిమాకే గర్వకారణమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు సంతాపం తెలిపారు. కళా తపస్వి విశ్వనాథ్ మరణం పట్ల బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:02/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 135286
2nd Prize Rs.7000/- 47676
3rd Prize Rs.3500/-
03404 14611 21233 29930 34087
42761 49442 62141 82449 97594
4th Prize Rs.200/-
0541 3316 3755 4426 5444 7102 8547
8738 9201 9850
5th Prize Rs.100/-
2551 2923 3855 4184 4669 4856 7424
7593 9036 9948
6th Prize Rs.50/-
0023 1709 3220 4517 5736 7607 9384
0240 1766 3258 4571 5986 7838 9494
0340 1807 3288 4585 6012 7917 9595
0360 1842 3344 4625 6017 7930 9701
0388 1968 3438 4655 6177 7947 9761
0500 2099 3575 4864 6184 8318 9826
0650 2169 3637 4917 6653 8381 9877
0987 2305 3706 5129 6755 8586 9899
1038 2312 3749 5175 6885 8617 9920
1105 2482 3814 5234 6967 8801 9994
1171 2528 3938 5330 7122 8917
1343 2533 4127 5341 7274 8935
1525 2636 4332 5404 7309 9222
1547 2748 4343 5629 7413 9237
1573 2800 4442 5693 7414 9274

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 336167
2nd Prize Rs.7000/- 23113
3rd Prize Rs.3500/-
18890 18913 21213 35580 44659
49123 54103 65049 81708 82705
4th Prize Rs.200/-
1073 1206 1287 1574 1751 2058 2276
2677 3558 6080
5th Prize Rs.100/-
0735 6027 6945 7813 8013 8246 8556
8714 9074 9440
6th Prize Rs.50/-
0162 1627 3204 5479 6411 7313 8948
0168 1741 3652 5555 6532 7321 9095
0325 1845 3681 5704 6540 7566 9341
0431 1858 3867 5728 6545 7716 9391
0629 2124 3963 5757 6623 7734 9516
0674 2370 3995 5774 6684 7935 9754
0708 2427 4150 5870 6758 8052 9836
0734 2637 4277 5933 6841 8183 9917
0906 2652 4384 5956 6916 8362 9918
0983 2755 4452 6112 6962 8369 9975
1077 2907 4483 6126 7021 8405
1093 2959 4582 6260 7153 8499
1164 3028 4999 6264 7196 8500
1432 3105 5373 6294 7262 8574
1499 3163 5477 6327 7311 8884

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:02/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 762839
2nd Prize Rs.7000/- 99421
3rd Prize Rs.3500/-
06420 08229 11155 45071 48443
50959 70560 81693 88753 90220
4th Prize Rs.200/-
0704 1212 3004 3667 5406 5975 7272
7341 8309 9392
5th Prize Rs.100/-
0603 1759 2379 2671 3001 3966 4461
6659 7301 9975
6th Prize Rs.50/-
0022 1621 3054 4899 6838 7733 9145
0048 1857 3319 5060 6930 7772 9366
0113 1944 3440 5160 7041 7823 9514
0250 1994 3517 5331 7056 7903 9854
0267 2033 3579 5427 7096 8121 9862
0307 2063 3589 5531 7111 8433 9897
0408 2176 3840 5667 7113 8504 9901
0479 2182 3887 5841 7145 8536 9935
0605 2219 3905 5904 7265 8688 9939
0617 2420 4134 5921 7304 8732 9954
0655 2465 4191 6224 7513 8789
0860 2536 4342 6338 7532 8888
0874 2563 4445 6353 7594 9020
1519 2573 4658 6416 7685 9046
1550 2776 4878 6728 7727 9127

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 235624
2nd Prize Rs.7000/- 54543
3rd Prize Rs.3500/-
38401 38493 39863 49102 63129
80096 82701 93503 97484 99312
4th Prize Rs.200/-
0030 2034 2806 3288 5261 6179 7281
8084 8854 9216
5th Prize Rs.100/-
1674 1929 2225 2239 3936 6633 6717
7458 8979 9331
6th Prize Rs.50/-
0141 1824 3096 4258 5483 7289 8910
0211 1838 3139 4290 5518 7461 9132
0236 1893 3415 4377 5583 7501 9145
0297 1989 3621 4402 5649 7564 9348
0386 2207 3800 4435 5920 7689 9450
0513 2282 3844 4485 5948 7974 9483
0567 2304 3856 4731 5961 8022 9516
0712 2492 3862 4970 5995 8127 9754
0849 2621 3919 4976 6069 8265 9810
0872 2640 3969 5041 6388 8318 9910
0977 2670 4005 5042 6461 8518
1052 2791 4138 5136 6794 8541
1139 2824 4148 5219 7076 8551
1357 2920 4206 5228 7133 8700
1367 3091 4216 5304 7176 8791

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:02/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 482893
2nd Prize Rs.7000/- 20364
3rd Prize Rs.3500/-
02302 04771 12054 39405 50754
52197 73501 82988 84424 84497
4th Prize Rs.200/-
0459 0635 2653 3422 3604 5785 7089
7999 8034 8770
5th Prize Rs.100/-
0036 0050 1171 1626 4509 4817 4823
6705 8112 9252
6th Prize Rs.50/-
0032 1175 2978 4110 5936 7632 9246
0127 1199 3482 4194 5941 7634 9408
0248 1288 3521 4206 6000 7662 9411
0506 1343 3540 4258 6036 7749 9432
0508 1411 3555 4259 6049 8077 9626
0584 1535 3556 4322 6126 8176 9707
0634 1666 3562 4451 6140 8209 9776
0747 1853 3657 4483 6381 8239 9889
0773 1866 3659 4488 6525 8385 9949
0912 2137 3663 4684 6608 8653 9959
0968 2342 3720 5303 7109 8851
0978 2434 3776 5436 7122 8871
1138 2795 3935 5636 7215 8933
1143 2940 3980 5683 7589 9019
1147 2953 4106 5691 7613 9042

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 619745
2nd Prize Rs.7000/- 36207
3rd Prize Rs.3500/-
00073 03758 34322 44046 50215
54265 54947 81317 86553 90139
4th Prize Rs.200/-
0576 1275 1481 4201 5116 6209 6411
6701 7588 7643
5th Prize Rs.100/-
0598 0891 3904 5966 7284 7468 7808
8049 8266 8898
6th Prize Rs.50/-
0048 1514 3332 4659 6000 7533 8703
0366 1952 3414 4681 6037 7657 9087
0477 2205 3439 4721 6070 7676 9164
0498 2213 3533 4737 6098 7689 9215
0521 2478 3553 4790 6102 7725 9228
0527 2525 3828 4868 6189 7846 9261
0570 2544 4224 4960 6419 7850 9264
0601 2545 4226 5162 6628 7866 9518
0818 2620 4236 5183 6775 7886 9538
0866 2626 4248 5261 6876 7982 9992
1055 3043 4284 5316 6934 8148
1065 3145 4387 5468 7036 8239
1221 3234 4413 5592 7306 8305
1404 3297 4566 5620 7358 8443
1446 3322 4575 5698 7377 8538

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:02/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 658835
2nd Prize Rs.7000/- 93100
3rd Prize Rs.3500/-
04464 04805 13770 44844 51724
56108 59927 69950 86390 96425
4th Prize Rs.200/-
0515 2688 3356 3877 4587 4894 7463
7792 8603 8690
5th Prize Rs.100/-
0311 0571 1382 3098 4515 5735 6851
7359 8428 9863
6th Prize Rs.50/-
0061 1676 3246 5210 6628 7681 9171
0078 1751 3316 5307 6713 7698 9294
0122 1986 3892 5378 6956 7732 9354
0263 2002 3898 5408 7035 7808 9556
0323 2072 3937 5459 7074 8010 9577
0379 2104 3985 5514 7240 8149 9724
0577 2115 4204 5520 7245 8325 9826
0676 2229 4292 5585 7256 8331 9860
0765 2370 4564 5639 7342 8655 9974
0830 2395 4766 6071 7385 8808 9998
0974 2682 4773 6136 7414 8871
0999 2854 4954 6270 7551 8959
1088 2990 4973 6363 7560 8966
1159 3203 4980 6542 7608 9119
1177 3225 5202 6581 7634 9134

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 336201
2nd Prize Rs.7000/- 77000
3rd Prize Rs.3500/-
23509 25391 37545 43372 63417
64686 74651 93264 93621 95715
4th Prize Rs.200/-
0423 1777 3040 3371 4165 5351 7165
7488 8467 9242
5th Prize Rs.100/-
2151 3015 3075 3391 4178 4432 4497
5140 5608 7299
6th Prize Rs.50/-
0060 1886 4111 5479 6658 7952 9160
0123 2024 4186 5520 6670 8078 9184
0298 2191 4216 5564 6710 8329 9270
0372 2196 4362 5720 6804 8387 9319
0384 2366 4539 5831 6813 8416 9359
0685 2585 4580 5840 7032 8482 9367
0694 2948 4634 5863 7125 8571 9636
0860 2963 4661 5937 7250 8598 9838
0914 3252 4765 6049 7262 8618 9879
0992 3317 4776 6070 7371 8657 9898
1403 3369 4792 6082 7615 8732
1421 3605 4862 6093 7716 8784
1566 3611 5061 6220 7739 8856
1616 3720 5460 6443 7890 9029
1863 3919 5477 6593 7916 9044

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:02/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 725115
2nd Prize Rs.7000/- 45734
3rd Prize Rs.3500/-
04260 09345 26626 31187 47641
49199 60747 63644 82689 96825
4th Prize Rs.200/-
1958 2985 3585 4172 5977 6085 6358
7692 8039 9219
5th Prize Rs.100/-
3060 3488 3672 3715 5000 5047 5357
6013 8291 9476
6th Prize Rs.50/-
0270 1461 2936 4182 6177 7442 8529
0321 1643 3072 4376 6435 7721 8530
0332 1983 3076 4386 6514 7747 8675
0333 1997 3130 4390 6602 7761 8845
0432 2103 3221 4485 6606 7820 8997
0446 2180 3247 4751 6617 7838 9139
0471 2229 3266 4866 6642 7968 9234
0623 2278 3269 4869 6772 8052 9804
0704 2302 3366 4949 6862 8101 9855
0933 2386 3512 5073 7091 8137 9946
1045 2393 3518 5245 7093 8242
1132 2490 3552 5453 7313 8278
1172 2497 3742 5480 7316 8336
1395 2736 4108 5566 7345 8379
1421 2929 4154 5725 7355 8402

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 434766
2nd Prize Rs.7000/- 62138
3rd Prize Rs.3500/-
03379 03586 19062 24632 26676
26863 27806 57317 82710 86532
4th Prize Rs.200/-
1148 2541 3109 3615 4240 4267 4335
5629 7538 8130
5th Prize Rs.100/-
0605 1857 1877 2126 2131 3528 4343
5088 6680 7610
6th Prize Rs.50/-
0000 1956 3939 5128 6687 7577 9488
0090 1991 3968 5194 6719 8105 9630
0178 2159 3989 5229 6743 8172 9653
0339 2759 4168 5252 6919 8264 9689
0402 2764 4184 5279 7122 8320 9703
0448 2835 4646 5479 7148 8420 9760
0635 2920 4692 5600 7202 8545 9779
0846 3107 4702 5620 7240 8558 9848
1168 3655 4800 5694 7355 8715 9936
1176 3677 4897 5846 7358 8717 9996
1529 3680 4986 5890 7388 8735
1602 3718 5033 6086 7451 8776
1659 3759 5083 6141 7548 8901
1722 3869 5090 6193 7574 8957
1800 3910 5126 6559 7576 9301

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:02/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 859244
2nd Prize Rs.7000/- 15530
3rd Prize Rs.3500/-
15826 26404 37358 37944 48155
59412 61214 72519 83602 94212
4th Prize Rs.200/-
0894 1437 1458 1881 3363 3517 3558
4586 5049 9849
5th Prize Rs.100/-
3006 3109 3668 4591 5537 5997 8205
8408 8680 9018
6th Prize Rs.50/-
0038 1501 3075 4415 6190 7688 8823
0238 1643 3116 4540 6238 7796 9213
0264 1711 3222 4541 6246 7831 9274
0298 1749 3251 4545 6285 7838 9288
0317 1796 3272 4746 6600 7910 9299
0570 1848 3639 4873 6677 7959 9428
0671 2034 3789 4948 6769 8043 9582
0779 2044 3885 5047 6936 8071 9839
0897 2360 3927 5050 7019 8194 9875
1038 2385 3940 5205 7178 8284 9985
1105 2484 3961 5398 7244 8297
1122 2515 4128 5483 7266 8405
1335 2876 4253 5563 7388 8471
1343 2953 4280 5606 7389 8595
1486 3064 4283 5869 7645 8778

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 193869
2nd Prize Rs.7000/- 82196
3rd Prize Rs.3500/-
14230 25590 36308 47644 47989
69146 69612 71569 82473 93381
4th Prize Rs.200/-
1033 2228 3564 4715 5409 6242 6624
7235 7746 8254
5th Prize Rs.100/-
1582 1586 1950 5742 5876 5999 6913
7072 7442 9329
6th Prize Rs.50/-
0128 1756 3449 4465 6239 7523 8837
0190 1777 3514 4622 6298 7531 9020
0448 1808 3531 4846 6311 7708 9211
0451 1887 3624 4980 6395 7724 9356
0489 2006 3641 5046 6481 7769 9460
0580 2423 3692 5102 6524 7840 9585
0632 2424 3751 5117 6583 7850 9598
0760 2470 3835 5237 6672 7992 9627
0832 2503 3862 5440 6687 8103 9771
0952 2573 3873 5477 6857 8189 9952
0953 2814 3962 5785 7041 8349
0956 2847 4037 5874 7111 8387
1077 2960 4195 6137 7136 8468
1124 3262 4250 6141 7333 8588
1651 3312 4421 6158 7429 8753

## ఎంతవరకు అవసరం?

ఎవరు అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు తమ వాదనల సందర్భంగా తీసుకుని వెళ్లారు. రాజ్యాంగ విరుద్ధంగా వీరిని నియమించబడ్డేదని తెలిపారు. వారికి కెబినెట్హోదాకుడా ఇస్తుంది లేదని వివరించారు. సలహాదారుల్లో అనేక మంది కాల పరిమితి ముగిసిపోయిందని ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్ట దృష్టికి తీసుకుని వెళ్లారు.వాదనలు విన్న హైకోర్ట ప్రభుత్వం బయటనుంచి సలహాదారులను నియమిస్తోందని వారిలో జవాబుదారి తనం ఎక్కడనుంచి వస్తోందనిప్రశ్నించింది. బయటి వారికి ప్రవర్తనా నియమావళి లేదన్నారు.వారి వల్ల సున్నిత సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 28కి హైకోర్టు వాయిదా వేసింది.




గురువారం న్యూఢిల్లీలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశంలో కేంద్ర మంత్రి రాజ్ కుమార్ సింగ్ తదితరులు

# ట్యాపింగ్ నిగ్గు తేల్చాలి

ఎటువంటి సమాచారం వెలుగులోకి రాలేదు. అయితే ఈ విషయాన్ని సీరియస్గా పరిగణిస్తున్న సీఎం జగన్ నిన్నటి సమావేశంలకు అనుగుణంగా నెల్లూరు జిల్లా వైకాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డితో చర్చించారు.నెల్లూరులో కోటం రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిల ఆరోపణలపై చర్చించారు.ఈ చర్చలు ఇలా జరుగుతుండగానే ఫోన్ ట్యాపింగ్పై రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్కుమార్ గుప్తా, ఇంటిలిజెన్ అధిపతి ఆంజనేయులు సీఎంవోలో ఉన్నతాధికారులను కలిసి ఫోన్ ట్యాపింగ్పై చర్చించారు.ఈ వ్యవహారంపై సిఎం జగన్ ఇంకా నాయకులతో మాట్లాడుతున్నారు.నెల్లూరు రూరల్ ఇన్చార్జిని నియమించే విషయంలో సీఎం జగన్ ఒక స్పష్టత వచ్చినట్లు సమాచారం. ఆదాల ప్రభాకరరెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించే దిశలో సీఎం జగన్ కార్యచరణ చేపట్టారు. రామనారాయణరెడ్డిలు తరచు పార్టీ వ్యవహారాలను రచ్చకీడుస్తున్న దశలో వారిపై మరింత కఠినంగా చర్యలు తీసుకుంటారా? ఇన్చార్జిలను వారి నియోజకవర్గాల్లో ప్రతిగా నియమించి ఊరుకుంటారా? అనే దిశలోను రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఇంకో వైపు సీఎం జగన్ ఇంట్లో నవీన్తో అవినాష్రెడ్డి మాట్లాడితే అందులో రాద్ధాంతం ఏమీలని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానిస్తున్నారు.చిన్నాన్న చనిపోయిన సమయంలో అవినాష్రెడ్డి సీఎం జగన్కు ఫోన్ చేయడం ఎలా తప్పవుతుందన్నారు.అలాగే ఫోన్ సిఎంకు నేరుగా అందకుంటే నవీన్కు చేసి,ఆయనకు ఇమ్మమన వచ్చు కడా అన్నారు.కోటం రెడ్డిపై చర్యలు ఏమీ ఉండవన్నారు.అతను టిడిపికి పోతానని అంత బహిరంగంగా చెప్పినప్పుడు ఇంకా అతనిపై చర్యలు ఎందుకన్నారు.అతని బతుకు రిమోట్ కంట్రోలింగన్నారు.అతని ఫోన్ ట్రాప్ చేయాల్సిన అవసరం లేదన్నారు.ఆరోపణ చేసాడు కాబట్టి ఆ దిశలో విచారణ చాలా సీరియస్గా ఉంటుందన్నారు.ట్యాంపింగ్ వ్యవహారం బట్టబయలు అయిన తరువాత కోటంరెడ్డిపై చర్యలు గట్టిగానే ఉంటాయని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# కోటంరెడ్డి స్థానంలో ఆదాల

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** అనుకున్నట్లుగానే నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ అధికార పార్టీ ఎంఎల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డిపై వేటుపడింది. ఆయన నియోజకవర్గంలో వైకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఆదాల ప్రభాకరరెడ్డిని ప్రభుత్వం నియమించింది. కోటంరెడ్డిని ఇంచార్జీ బాధ్యతలనుంచి తప్పించి ఆ స్ధానంలో ఆదాల ప్రభాకరరెడ్డిని నియమించడం ద్వారా ఇప్పటి వరకు తన పార్టీ అధిష్టానంపై విమర్శలు చేసిన కోటంరెడ్డి గట్టి దెబ్బతగిలింది.మంత్రి వర్గ పునర్ వ్యవస్ధీకరణ దగ్గర నుంచి కోటం రెడ్డి అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు.అవకాశం చిక్కినప్పుడు పార్టీపై విమర్శలు చేస్తూ వచ్చారు.అధికారులపై మండిపడ్డారు.ఒక దశలో ఆయన తాడేపల్లిలో సిఎం జగన్ను కలిసి తన గోడు విన్పించారు.పార్టీకి, ప్రభుత్వానికి విదేయంగా ఉంటానన్నారు.అయితే ఇటీవల తిరిగి పార్టీపై తెగబడటంతో పాటుగా తన ఫోన్ ట్యాపింగ్ చేసారని ఆరోపించారు. తనపై నమ్మకం లేని పార్టీలో ఉండనని వచ్చే ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేస్తానని తెలిపారు.ఈ క్రమంలో మంత్రి కాకాణి గోవర్దన్రెడ్డి,నెల్లూరు జిల్లాల పార్టీల సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయనకు నచ్చచేప్పే ప్రయత్నం చేసినా అదే రీతిలో కోటంరెడ్డి పార్టీపై విమర్శలకు దిగారు.ఈ క్రమంలో ఆయనను సిఎం జగన్ నియోజకవర్గ ఇంచార్జీ బాధ్యతలనుంచి తొలిగించారు.పార్టీకి అత్యంత విదేయుడైన ఆదాల ప్రభాకరరెడ్డిని నెల్లూరు జిల్లా గ్రామీణ ప్రాంత నేతలు,కార్యకర్తలను పిలిపించి మాట్లాడిన తరువాత సీఎం జగన్ ఇంచార్జీగా నియమించారు.పార్టీ బాధ్యతలు అత్యంత అంకితభావంతో నిర్వహించాలని ఇన్చార్జీ బాధ్యతలు ఆదాలకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.పార్టీలో కొన్ని దుష్టశక్తులుంటాయి.మనం మాత్రం వాటికి భిన్నంగా కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నియోజక వర్గాల సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డి,.ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# మన విద్యావ్యవస్థకు జాతీయ గుర్తింపు

## మొదటిరోజే విద్యాకానుక కిట్ అందాలి

### పాఠశాలల్లో మహిళా పోలీసు, ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో ప్రతి విద్యార్ధిని చిన్నతనంనుంచే చురుకైనవిద్యావేత్తగా తీర్చిదిద్దేందుకు పునాదివేస్తున్నామన్ని తెలిపారు. పాఠ్యం శాల్లో ఆలోచనాశక్తిని పెంచే అంశాలను పొందుపరుస్తున్నామని తెలిపారు. విద్యాకానుక కిట్ విద్యాసం వత్సరం ఆరంభమైన మొదటిరోజునే విద్యార్ధికి అందుతుందన్నారు. రాష్ట్రంలో పాఠశాల విద్య విధానం, స్కూళ్ల నిర్వాహణ అత్యంత సమర్ధవంతంగా అమలు కావాలని,మన బడి,నాడు,నేడు ద్వారా అభివృద్ది చేసిన అన్ని స్దాయిల పాఠశాలలపై నిరంతరం గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి జిల్లా కలెక్టరు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. విజయవాడ నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యాకానుకలోని వివిధ వస్తువులను,బూట్లు,బెల్టులు,పుస్తకాలను సీఎం జగన్ స్వయంగా పరిశీలించారు.బ్యాగులు,బూట్లు పూర్తిగా నాణ్యత్తో ఉండాలన్నారు. ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు- మ్యాపింగ్, విద్యాకానుక,పాఠ్యంశాలవారిగా ఉపాధ్యాయులు, ఇంగ్లీషు బోధన,డిజిటల్ లెర్నింగ్,పాఠశాల విద్య, ద్విభాషా పాఠ్యపుస్తకాలు, మనబడినాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు. విద్యాకానుక వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం రోజునే అందివ్వాలన్నారు. బ్యాగుల క్వాలిటీ, దుస్తుల నాణ్యతలో ఎటువంటి తేడా ఉండకూడదన్నారు.దుస్తులకు సంబంధించిన కుట్టు కూలీ చార్జీలు విద్యా సంవత్సరం ఆరంభంనాటికే తల్లిదండ్రుల ఖాతాల్లో పడాలన్నారు. పాఠశాలల స్దితిగతులను గమనించి అవసరమైన చోట స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్నుంచి నిధులు వాడుకోవాలన్నారు. పాఠశాలల నిర్వాహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. గ్రామాల్లో పారిశుద్యం, మంచినీటి నాణ్యత నిర్ధారణంశాలను విలేజీ క్లినిక్లపరిధిలోకి తీసుకుని రావాలన్నారు. వీటిపై ఎప్పటికప్పుడు విలేజ్క్లినిక్ల ద్వారా నివేదికలు పంపాలన్నారు. ప్రతి వారం గ్రామ సచివాలయ పరిధిలోని సంక్షేమ,విద్యా సహాయక అధికారి,మహిళా పోలీసు పాఠశాలలను సందర్శించాలన్నారు.నెలకు ఒక పర్యాయం ఆరోగ్యకార్యకర్త(ఎఎన్ఎం)తమ నిర్దేశిత పాఠశాలను సందర్శించాలన్నారు.పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యాకమిటీలు శ్రద్ద చూపించాలన్నారు. పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సీబీఎస్ఈ అఫిలియేషన్పై ముఖ్యమంత్రి జగన్కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. వైఎస్సార్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక).ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్ధుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సిఎం జగన్ అన్నారు..

# పోలవరం పరిహారం బ్యాంకుల్లో జమకాదు

## కేంద్రమంత్రి షేకావత్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం నిర్వాసితులకు నేరుగా పరిహారం బ్యాంకుల్లో జమ చేయడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. నిర్వాశితులకు నష్ట పరిహారం అంశంపై లోక్ సభలో వైకాంగ్రెస్పార్టీకి చెందిన వంగా గీత అడిగిన ప్రశ్నకు కేంద్రజలశక్తి శాఖా మంత్రి గజేంద్రసింగ్ షేకా వత్ లిఖిత పూర్వకంగా బదులిస్తూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎపి ప్రభుత్వం చేసిన ఖర్చును ఎప్పటికప్పుడు తిరిగి చెల్లిస్తున్నామని వివరించారు. భూసేకరణ, పునరావాసంపై రాష్ట్రం చేసిన ఖర్చుల చెల్లింపులో ఎటువంటి జాప్యం జరుగడం లేదన్నారు.భూసేకరణ కింద ఏప్రిల్ 2014నుంచి 2022 డిసెంబరు వరకు రూ.3, 7779.05 కోట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింద న్నారు. వాటిలో రూ.3,431.59 కోట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వంకు చెల్లించామ న్నారు. సహాయ పునరావాస ప్యాకేజీ కింద 2014 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబరు వరకు ఏపీ ప్రభుత్వం రూ.2,267.29కోట్లు బిల్లులు సమర్పిం చింద న్నారు. ఇప్పటి వరకు రూ.2,110.2 కోట్లు తిరిగి చెల్లించామన్నారు. పోలవరం విషయంలో కేంద్ర రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తోంద న్నారు.

# కొవ్వాడ అణు విద్యుత్పై వెస్టింగ్ హౌస్తో చర్చలు

### రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కొవ్వాడలో ఆరు అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు కోసం వెస్టింగ్ హౌస్కంపెనీ (అమెరికా)తో చర్చలు జరుపు తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్వెల్లడించారు. రాజ్య సభలో గురువారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయ సాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. వెస్టింగ్ హౌస్ కంపెనీతోచర్చలు ముగిసిన అనంతరం అణు విద్యుత్ కేంద్రంఏర్పాటుకు అయ్యే ఖర్చు, నిర్మాణా నికి పట్టే సమయం వంటి వివరాలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు ఖరారు అవుతాయని మంత్రి వివ రించారు. భూ సేకరణ, ప్రాజెక్టు ఏర్పాటుకు అవ సరమైన అనుమతులు పొందడం, ప్రాజెక్టు స్థలంలో భూమి స్వరూపస్వభావాలపై అధ్యయనం వంటి పనులు జరుగుతున్నాయని కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టు కోసం 2079 ఎకరాల భూమి అవసరం ఉంది. ఇప్పటికి 2061 ఎకరాల భూసేక రణ పూర్తయ్యిందని ఈ భూమిని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ పేరిట బదలాయించడం కూడా పూర్తయ్యిందని మంత్రి పేర్కొన్నారు.

# టిడిపితో పొత్తు ఉండదు

## సోము వీర్రాజు

**విజయువాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రయోజనాల కోసం టిడిపి తోపొత్తుపెట్టుకోమని బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుస్పష్టం చేసారు.కుటుంబ,వారసత్వ పార్టీలతో బిజెపి సైద్ధాంతికంగా పొత్తులు పెట్టుకోదన్నారు.తెలుగుదేశం పార్టీ విధానాలతో తాము ఏకీభవించేది లేదన్నారు.రాష్ట్రంలో బిజెపి అత్యంత శక్తివంత రాజకీయ ప్రత్యామ్నయంగా రూపొందుతుందన్నారు. జెఎస్పీతో కలిసి ముందుకు సాగాతామన్నారు.

## వారం - వర్జ్యం

**3-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
త్రయోదశి సా.06-44; పునర్వసు పూర్తి
వర్జ్యం రా.07-52 ల 09-37
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు సాను కూలం.సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు అదనపు ఆదాయం.

**సింహం:** ఆదాయానికి మించిన ఖర్చులు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివరాత్రి తిరునాళ్లకు శ్రీకాళహస్తి ముస్తాబు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్లకు ముస్తాబౌతుంది. ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలితో కలిసి సమావేశం నిర్వహించి సూచించారు. కాగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు మరో సారి సమీక్షించారు. పలు సూచనలు చేసారు. ఈ మేరకు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు పరుగులుతీస్తున్నారు. ఆయన ఆర్‌జెసి కావటంతో ఇతర ఆలయాలకు సంబంధించిన పరిపాలనను పర్యవేక్షించుకుంటూ మహాశివరాత్రి ఏర్పాట్లును తమ సిబ్బందితో అమలు చేస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్ల నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే రూ.కోటితో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయి. గతంలో పని చేసిన ఇఒల హయాం కన్నా ప్రస్తుత ఇఒ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణంలోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం, పెండ్లి మండపం, బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్లు వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్య నిర్వహణాధికారి వికెసాగర్‌బాబు ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్లపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిధుల్ని ఆహ్వానించే కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారు. ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సారధ్యంలో రధాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండురోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులుతీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు బందోబస్తుకు సంబంధించి వచ్చే సుమారు 1000మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవంలో ప్రత్యేకతలు:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది కొత్తదనంగా ఉండాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో కసరత్తు చేస్తున్నారు. ఆలయంలో ఉత్సవాల నిర్వహణలో ఎంతో ఆపార అనుభవం ఉన్న ఎఇఒలతో పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటులో కొత్తకళాకారుల్ని ఆహ్వానించుటకు తీర్మానించారు. ఉత్సవంలో ప్రధాన ఐదురోజుల్లో పంచవాయిద్యాలు, హైదరాబాదు బ్యాండు మేళాలు, ఇంద్రజాల ప్రదర్శనలు, బుట్టబొమ్మలు, కీలు గుర్రాలు, కరగాటం, గోవిందం గొడుగులు, భజన బృందాలు, పండరి భజనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. మరోరెండు మూడు కొత్త ఆకర్షణీయమైన కార్యక్రమాలు ఏర్పాటుకు పరిశీలిస్తున్నారు. అందులో విచిత్ర వేషాల కార్యక్రమాల్ని ఏర్పాటు చేయాలని చర్చిస్తున్నారు.

**ఏదీ నాటి శివరాత్రి వేడుకలు?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి తిరునాళ్ల అంటేఎంతో వేడుక. తిరునాళ్లకు ప్రత్యేకాకర్షణ మజిలి దుకాణాలు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పోలీసులు 'ట్రాఫిక్' ముసుగులో దుకాణాల్ని అనుమతించటంలేదు. దాంతో ఉత్సవాల్లో శోభ కనబడటం లేదు. సంబరాలు అంటే రోడ్ల పక్కన దుకాణాలు ఏర్పాటుచేస్తే ఆ కళాకాంతి ఎంతో శోభాయమానంగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితిలేదు. పోలీసులు దుకాణాల్ని అనుమతించక పోవటంతో ఉత్సవాల్లో కొత్తదనం కనబడటం లేదు. ఏదో దేవుళ్లఊరేగింపు జనం హాజరు కావటానికే పరిమితం అవుతుంది. అయితే గుడ్డిలోమెల్ల అన్నట్లు ప్రస్తుతం తేరువీధిలోకాకుండా ఆలయానికి సమీపంలోనే బజారువీధిలో అనుమతిస్తున్నారు.



## ఎల్లుండి నుంచి నూతన పరకామణి
# భవనంలో కానుకల లెక్కింపు
### ప్రారంభించిన ఐదునెలలకు అందుబాటులోకి!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో సుమారు 23కోట్ల రూపాయలు వ్యయంతో దాత సహకారంతో అధునాతన సాంకేతికతతో నిర్మించిన నూతన పరకామణి భవనాన్ని ఈనెల 5వతేదీ ఆదివారం నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు ఈ భవనాన్ని అన్ని విధాలా రూపుదిద్ది ప్రారంభమైన ఐదునెలల తరువాత వినియోగించుకునేందుకు సిద్ధం చేశారు. తొలిసారిగా 5వతేదీ ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, వైదిక పూజలు నిర్వహించనున్నారు. ఇదంతా ముగిసిన తరువాత నూతన పరకామణి భవనంలో నాణేలు, నోట్ల కట్టలు, బంగారు వెండి ఆభరణాలు లెక్కించనున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. వడ్డీకాసుల వెంకన్నను ప్రతిరోజూ 60వేలమంది వరకు భక్తులు దర్శించుకుని తమ మొక్కుబడులను కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్నారు. ఇలా రోజువారీగా సరాసరి 4కోట్లరూపాయల వరకు ఆదాయం శ్రీవారికి చేకూరుతోంది. ఈ కానుకలను లెక్కించేందుకు బెంగళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహకారంతో నాలుగుబ్లాక్‌లుగా నిర్మించారు.

అనాదికాలంనుంచి తిరుమలేశునికి కోట్లాదిమంది భక్తులు దర్శనానంతరం ఆలయంలోపల విమానప్రదక్షణప్రాకారంలో హుండీలో కానుకలు సమర్పిస్తున్నారు. ఇదివరకు ఈ కానుకలను ఆలయంలోపల పరకామణిలో లెక్కిస్తున్నారు. రోజురోజుకూ వడ్డీకాసులవాని హుండీ ఆదాయం పెరుగుతుండటం, లెక్కించేందుకు సిబ్బందికి స్థలం ఇరుకుగా ఉండటంతో అధునాతన విశాలభవనం అవసరాన్ని గుర్తించి పాలకమండలి కోరికతో అన్నప్రసాద భవనం సమీపంలో నిర్మించింది. 2022 సెప్టెంబర్ 28వతేదీ ఈ భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే. అయితే ఈ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తికాకపోవడం, తీర్చిదిద్దేపనులు జరుగుతుండటంతో ఇటీవల ముగిశాయి.

దీంతో ఈనెల 5నుంచి నూతనపరకామణి భవనంలో కానుకలు లెక్కించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆలయంలోపల వెంకన్న మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు కానుకల లెక్కింపు స్పష్టంగా వీక్షించే అవకాశం లేదు.

**భక్తులు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు :**

అధునాతనంగా నూతన టెక్నాలజీతో ప్రారంభమై అందుబాటులోకి రానున్న పరకామణి భవనం వెలుపల నుంచి భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు ఏర్పాటు చేశారు. హుండీకి చేరిన కానుకలు బంగారు వెండి ఆభరణాలు, నగదుకట్టలు, చిల్లర నాణేలను లెక్కించేందుకు టిటిడి అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ భవనంలోనే నిఘాభద్రత సిబ్బంది, విశ్రాంతి హాలు, పదిస్ట్రాంగ్‌గదులు, దాతలవిభాగం విశ్రాంత హాలుకూడానిర్మించింది. నూతన పరకామణి భవనంచుట్టూ కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు కానుంది. ఈ పరకామణిలో జర్మనీ టెక్నాలజీతో నాణేల లెక్కింపుకు ప్యాకింగ్ కోసం 2.80కోట్లతో రెండుయంత్రాలను ఏర్పాటుచేస్తోంది.



## 5న శ్రీవారి గరుడసేవ

**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు అత్యంత కమనీయమైన, ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ ఆదివారం నిర్వహిస్తున్నారు. మాసపౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి 7గంటలకు గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే భక్తుల కోరిక మేరకు తిరుమలలో ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.

## 9 నుంచి 19 వరకు జాతీయ పుస్తక మహోత్సవాలు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యంత ప్రాచుర్యం కలిగిన విజయవాడ నగరంలో ఈ పర్యాయం దాదాపు నెల రోజుల ఆలస్యంగా జాతీయ పుస్తక మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 9వ తేది నుంచి 19వ తేది వరకు విజయవాడ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఏటా స్వరాజ్ మైదానంలో జరిగే ఈ ఉత్సవాలు ఈ ఏడాది అక్కడ స్మృతి వనం నిర్మాణంలో ఉండటంతో నిర్వహణ ప్రాంగణం మారింది. ఉత్సవాలో భాగంగా ఈ ఏడాది రాచమల్లు రామచంద్రారెడ్డి, ముదివర్తి కొండమాచార్య మూర్తి, బెల్లంకొండ రామదాసు, అవసరాల సూర్యారావు శత జయంతి సభలు నిర్వహిస్తారు, 9వ తేదిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మహోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారని ఉత్సవ కమిటీ సమన్వయ కర్త ఎమెస్కో పబ్లిషర్ అధినేత దుపాటి విజయ్‌కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఫిబ్రవరి13వ తేది సాయంత్రం పుస్తక ప్రియులతో నగర వీధుల్లో పాదయాత్ర నిర్వహిస్తారు. పుస్తక మహోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు బెల్లపు బెబి, అధ్యక్షుడు మనోహర్‌నాయుడు, కార్యదర్శి కె.లక్ష్మయ్యతదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### విజయవాడ రైల్వే డివిజన్ సరకు రవాణా ఆదాయంలో
## అరుదైన రికార్డు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ సరుకుల రవాణా ఆదాయంలో అరుదైన రికార్డును సాధించింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఆదాయంలో అనుకున్న లక్ష్యాలను రెండు నెలల ముందే ఈ డివిజన్ అధిగమించింది. ఈ డివిజన్ పరిధిలో సరుకు రవాణాపై 2022-23 ఆర్థిక వార్షికానికి రూ.3,257 కోట్ల ఆదాయాన్ని విజయవాడ రైల్వే డివిజన్‌కు నిర్దేశించారు. అయితే గత నెల 28వ తేది గణాంకాలను అనుసరించి ఆ నాటికే రూ.3.271 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ ఏడాది మార్చి నెల31 నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడానికి అవకాశమున్నా, రెండు నెలలకు ముందే ఈ టార్గెట్‌ను సాధించింది. ఇంకా రెండు నెలల వ్యవధిలో ఆదాయం సరుకుల రవాణాతోనే కాకుండా ప్రయాణీకులపై వచ్చే ఆదాయంతో కలిపి రూ.5వేల కోట్లను సునాయాసంగా అధిగమిస్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది మొత్తం కలిపి రూ.3200కోట్లు ఆదాయాన్ని విజయవాడ రైల్వే కోట్లు ఆదాయం సాధించింది. ఈ ఏడాది అదనంగా మరో 1800ల కోట్లు నుంచి 2200 కోట్లు ఆదాయం లభిస్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత వరకు విజయవాడ రైల్వే డివిజన్‌కు 2018.-19లో రూ.5,136 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది ఆ ఆదాయాన్ని అధిగమించాలని విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు పట్టుదలతో ఉన్నారు.

### అనుబంధ ఆలయాల కుంభాభిషేకానికి
# బాలాలయాలు ఏర్పాటు



బాలాలయస్థాపనలో పాల్గొన్న చైర్మెన్ అర్చకులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాల కుంభాబిషేకానికి సన్నాహాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాల పర్యవేక్షణపై దృష్టి సారించారు. గురువారం మూడు ఆలయాల కుంభాభిషేకాల నిర్వహణ కోసం, జీర్ణోద్ధారణ కార్యక్రమాలకు బాలాలయ స్థాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తకన్నప్ప ధ్వజ స్థంభానికి బంగారుతాపటం చేయించిన సందర్భంగా ఆలాగే నీలకంఠేశ్వర స్వామి, ఆగస్తీశ్వరస్వామి ఆలయాల మహాకుంభాభిషేకానికి బాలలయం నిర్వహించారు. ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

### ఆలయాల పూర్వ వైభవానికి చొరవ

**పురాతన ఆలయాలకు జీర్ణోద్ధారణతో కొత్త హంగులు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా గ్రామాల్లో ఆలయాలు వెలిసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. అయితే పురాతన ఆలయం పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దాంతో ఆలయాలకు జీర్ణోద్ధారణ గావించి కొత్త హంగులు కల్పించుటకు చర్యలు తీసుకున్నామని చైర్మెన్ వివరించారు. భక్తకన్నప్ప కొండపై ధ్వజస్థంభ పూజల్లో స్థానిక స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో పూజలు వేదోక్తంగా నిర్వహించారు.

ఇక్కడ మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాలకు ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షిం చారు. జీర్ణోద్ధారణ పనులను చేపట్టనున్నట్లు వివరించారు. స్థానిక శాసనసభ్యులు బియ్యపుమ ధుసూధనరెడ్డి ప్రత్యేక దృష్టితో అనుబంధ ఆలయాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ ప్రధానర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ శోభారాణి, రాజేశ్వరి, సూర్యప్రసాద్, స్థపతి కుమార్, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, టెంపుల్ ఇన్సెపెక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మీ, ప్రత్యేకాహ్వానితులు పాలమంగళం నీల, పురోహితులు గోవింద స్వామి, పరిచారకులు శ్యాం శంకర్ స్వామి, అర్చకులు ప్రసాద్, మోహన్‌శర్మ, అప్పాజి శర్మ పాల్గొన్నారు.

## 13న కోటంరెడ్డి టిడిపిలోకి?

**నెల్లూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పార్టీలో జరుగుతున్న పరిణామాలు ......తన ఫోన్‌ట్యాపింగ్....తనపైన ఇంటలిజెన్స్ నిఘా... అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టాలనుకున్న వైఎస్సార్సీ అధిష్టానంతీరుపై ఒక్కసారిగా తిరుబాటు బావుటా ఎగురవేశారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి. ఆయన మనస్సు గాయపడింది. ఈ పరిణామాలన్ని ఆయన అవమానంగా బావించారు. ఇన్ని అవమానాలు జరిగిన తరువాత పార్టీలో ఇక ఉండను అని ఆయన తేల్చి చెప్పేశారు. శ్రీధర్‌రెడ్డిపైన జరుగుతున్న కుట్రలు ఆయన అనుచరులు, ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. త్వరలోనే టిడిపిలో చేరుతారని ఆయన అభిమానులు బాహాటంగా చెబుతున్నారు. కొంతమంది అయితే ఏకంగా ఈనెల 13 వ తేది న ఆయన టిడిపిలో చేరుతారని అంటున్నారు. సోషల్ మీడియాలో ఇది వైరల్ అవుతోంది. పార్టీ కార్యాలయం వద్ద జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీలు కూడా తీసివేశారు.

**కేవలం కోటంరెడ్డి సోదరులు ఉన్న ఫ్లెక్సీలు మాత్రమే కట్టారు**

శ్రీధరన్న నువ్వంటే మాకు ప్రాణం.... మాకు పార్టీలతో పనిలేదు.....నువ్వు ఎక్కడ వుంటే అక్కడ వుంటామని అభిమానులు ఫ్లెక్సీలు కడుతున్నారు. రాష్ట్రంలో మొట్టమొదట గడగడపకు తిరిగి ప్రతి ఒక్కర్ని పలకరించిన రోల్‌మోడల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, ఆయనను చూసే ప్రభుత్వం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ విషయంలో రాష్ట్రంలో ప్రజలందరికి తెలుసు. చరిష్మా ఉన్న నాయకుల జోలికి వెళితే జరిగే పరిణామాలు చాలా దారుణంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాలేజి రోజులనుండి కూడా శ్రీదర్‌రెడ్డి పోరాటాల తోనే తన జీవితాన్ని సాగించారు. మరలా పోరాటాం ప్రారంభం అయిందని తగ్గేదేలేదంటు ఆయన అభిమానులు అంటున్నారు. రూరల్‌లో ఆయనపైన ఎవ్వరైనా పోటి చేయాలన్నా అంతటి సాహసం ఎవ్వరికి లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్న ఆనియోజకర్గం ప్రజల గుండెలలో నిలిచిపోయిన నాయకుడు కోటంరెడ్డి. జిల్లాలో కోటంరెడ్డి తిరుబాటుజెండా ఎగుర వేయడంతో వైఎస్సార్సీలో గందరగోళ పరిస్థితులు ఏర్పాడ్డాయని స్పష్టంగా తెలుస్తోంది.

## జల్లికట్టుకు అనుమతించలేదని విధ్వంసం
### పోలీసులు, వాహనాలు, బస్సులపై రాళ్లదాడులు
### చెన్నై - బెంగళూరు హైవేలో ఉద్రిక్తత.. తమిళనాడు హోసూరు వద్ద సంఘటన

**కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** తమిళనాడులో పెద్ద ఎత్తున నిర్వహించే జల్లికట్టుకు అనుమతించలేదని ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఏకంగా చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలోకి వచ్చిన ఆందోళనకారులు పోలీసు వాహనాలతో పాటు ఆ మార్గంలో తిరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులపై రాళ్లు రువ్వి ఉద్రిక్త పరిస్థితి కల్పించారు. ఈ సంఘటనతో జాతీయ రహదారిలో కిలో మీటర్ల దూరం మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంకలిగింది. పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువును ప్రయోగించారు. ఈసంఘటన తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా హోసూరు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. హోసూరు పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు పలువురు జల్లికట్టు నిర్వహించేందుకు పోలీసుల అనుమతి కోరారు. అయితే పోలీసులు అనుమతించలేదు. దీంతో హోసూరు సమీపంలోని గోబసంద్ర ప్రాంతంలో ఒక్కసారిగా ఆందోళన కారులు, కొంతమంది యువకులు ఉన్నట్లుండి ఏకంగా పోలీసులు, పోలీసు వాహనాలపై రాళ్లదాడికి తెగబడ్డారు. దీంతో పలువురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అలాగే చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో వస్తున్న బస్సులు, వివిధ వాహనాల అద్దాలు సైతం ధ్వంసం చేసి ఆందోళనకారులు భయానక వాతావరణంసృష్టించారు. ఇది గుర్తించిన పోలీసులు హుటాహుటిన హోసూరు నుంచి అదనపు పోలీసు బలగాలను తెప్పించి ఆందోళన కారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువును సైతం ప్రయోగించారు. అయితే ఆందోళనకారులు మాత్రం ఏకధాటిగా రాళ్ల దాడి చేయడంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. కాగా ఈసంఘటనకు సంబంధించి సుమారు 200మందిని తమిళనాడు పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సిఎం జగన్ తాపత్రయం



మీడియా సమావేశంలో అమరావతి జెఎసి నేతలు

**సచివాలయం, ఫిబ్రవరి, ప్రభాతవార్త:** రాజధానిని తరలించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అమరావతి జెఎసి నేతలు మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో అమరావతి జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జెఎసి కీలక నేత పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ విశాఖ రాజధాని అవుతుందని గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులో సిఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోర్టు పరిధిలోని అంశంపై ప్రకటన చేయడం అభ్యంతరకరమని అన్నారు. సిఎం వ్యాఖ్యలతో ఆయనకు రాజ్యాంగ వ్యవస్థలపై ఉన్న గౌరవం ఏంటో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలా దృష్టి మరల్చే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. మీడియాలోని ఓ ఛానెల్ తప్పుడు ప్రసారాలు చేస్తుందని మండిపడ్డారు. రాజధాని విషయం సున్నితమైందని కోర్టు చెప్పని విషయాలను కూడా కోర్టు చెప్పినట్టు ప్రసారాలు చేయడం దారుణం అన్నారు. తప్పుడు ప్రసారాలు చేస్తే రైతులకు ఏమైనా అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**సిఎం వ్యాఖ్యలు సుప్రీంకోర్టును అవమానించేలా ఉన్నాయి: దామినేని శ్రీనివాసరావు**

సిఎం జగన్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టును అవమానించేలా ఉన్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన రాజధానిలో మీడియాతో మాట్లాడుతూ సుప్రీంలో కేసు పెండింగ్ ఉండగా సిఎం ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నించారు. దీనిని కోర్టు ధిక్కరణ కింద సుమోటాగా సుప్రీంకోర్టు తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తేవడంలో సీఎం విఫలమయ్యాడని మండిపడ్డారు. అట్టహాసంగా చేసిన దావోస్ పర్యటనలో ఒక్క పైసా.. పెట్టుబడి రాలేదని అన్నారు. వివేకా హత్య కేసులో సిఎం కుటుంబ సభ్యులు ప్రమేయమున్నట్లు వార్తల ద్వారా తెలుస్తోందని వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. అధోగతిపాలైన రాష్ట్రాన్ని మరింత వెనక్కి నెట్టడం బాధాకరమన్నారు.

## మైనార్టీలకు కొండంత అండగా
# జగన్ ప్రభుత్వం: సజ్జల



**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** మైనార్టీలకు తమ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏ ప్రభుత్వం సుదీర్ఘ రాష్ట్ర చరిత్రలో చేయనంత మంచిని వారికి సిఎం జగన్ చేసారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. తాడేపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేసిన మైనార్టీ సదస్సులో సజ్జల మాట్లాడుతూ డీబీటీ రూపంలో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హామీలకు పరిమితమైందన్నారు. సిఎం జగన్ మైనార్టీలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసారన్నారు. ముస్లిం యువతులకు షాదీ తోఫా అందిస్తున్నారన్నారు. మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య అవకాశాలు మెరుగు పర్చారన్నారు. మైనార్టీలకు విద్యా ప్రయోజనాలతో పాటు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. ఆయా పథకాల ద్వారా ముస్లిములకు అందిస్తున్న నగదు సహకారాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిములకు ఎన్నికల సమయంలో ఏవైతే వాగ్దానాలను సీఎం జగన్ చేసారో వాటిని అమలు చేసారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఆ రోజున దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి న్యాయం చేసారన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లోను మైనార్టీలకు ప్రాధాన్యతనిచ్చామన్నారు. మైనార్టీ విద్యార్థులు చదువుకునే పాఠశాలలను అభివృద్ధి చేసారని చెప్పారు. మైనార్టీలు లేకుండా తమ పార్టీ లేదన్నారు. ఏ దుష్టశక్తి ఎన్ని పన్నాగాలు పన్నిన తమ పార్టీకి ఏమీ కాదన్నారు. మంత్రి పదవులు రాక కొందరు తామెక్కిన చెట్టు కొమ్మను నర్కుంటున్నారన్నారు.

### గుంతకల్లు రైల్వే డివిజన్‌కు వేధిస్తున్న
## టిక్కెట్ చెకింగ్ సిబ్బంది కొరత

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో తిరిగే రైళ్ల సంఖ్యకు సరిపడా సిబ్బంది తగినంతగా లేకపోవడంతో ఎలానెట్టుకు రావాలిరాబాబు అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కోవిడ్-19 అనంతరం, డివిజన్ పరిధజలో క్రమేణా, రోజువారీగా తిరిగే రైళ్లు, నాన్ డైలీ ట్రైన్స్, పాసింజర్ రైళ్ల క్రమేణా పెరుగుతున్నాయి. రైళ్లలో రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించే, ప్రయాణికుల బాగోగులు చూసే టిక్కెట్ చెక్కింగ్ సిబ్బంది సంఖ్య మాత్రం ఏ నెలకు ఆ నెల తగ్గుతూనే ఉంది. దీంతో రైళ్లలో విధుల నిర్వహణలో ఉండాల్సిన టికెట్ చెకింగ్, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు బోగీల్లో కనిపించని పక్షంలో రైళ్లలో చోరీలకు పాల్పడే వారు ప్రయాణికులకు భయభ్రాంతులకు గురి చేసి తమపనిని సునాయసంగా చేసుకుంటున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ప్రతి రోజూ 319 ప్రయాణికుల రైళ్లు తిరుగుతున్నాయి. వీటిలో రోజువారీగా తిరిగే దినసరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు 83 కాగా, నాన్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 118, పాసింజర్ రైళ్లు 48 వెరసి డివిజన్ పరిధిలో మొత్తం 319 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిలో ప్రయాణికుల కోసం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో గుంతకల్లు, ధర్మవరం, రేణిగుట, తిరుపతిలలో స్లీపర్ డిపోలు ఏర్పాటు చేయగా, గుంతకల్లు, కడప, రేణిగుట, తిరుపతి, ధర్మవరం, రాయచూరు, ద్రోణాచలం (డోన్), రైల్వే స్టేషన్లలో టికెట్ లేకుండా ప్రయాణించే వారిని గుర్తించి వారి నుంచి అపరాధరుసుం వసూలుచేసేందుకు, ఆకస్మిక తనిఖీలు నిర్వహణకై ప్రత్యేక స్క్వాడ్ బృందాలకు సంబంధించిన స్క్వాడ్ డిపోలు పనిచేస్తున్నాయి. అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, ట్రైన్ ఎగ్జామినర్ (టిఇ)కు సంబంధించి మొత్తం 102 ఖాళీలు ఉండగా, సీనియర్ ట్రావెలింగ్ టిక్కెట్ ఎ గ్జామినర్ (సీనియర్ ఇటిఇ) కేటగిరి 109, టిటిఇ-23, సిటిఐ-03 చొప్పున మొత్తం టిక్కెట్ చెకింగ్ సిబ్బందికి సంబంధించి 237 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో స్లీపర్ డిపో ఇన్‌చార్జ్‌లు, సంబంధిత ఉన్నతాధికారులు ఎలాగోలా సిబ్బందికి, బ్రతిమలాడి, ప్రాధేయపడి నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే శాఖ, ప్రయాణికుల శ్రేయస్సును, రానున్న వేసవి సెలవు సీజన్‌లో దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ చెకింగ్; ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి ఖాళీలను తక్షణం భర్తీ చేసి ప్రయాణికులకు రక్షణ; భద్రత, కల్పించాల్సిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉంది.

వార్త


శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.

-చాణక్యుడు

# సమస్యల వలయంలో గిరిజనం!

గిరిజన సంక్షేమం అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని నేతలు ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపునిండ తిండిలేక పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారిన పడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా అర్థాకలితో అల్లాడుతూ పౌష్టికాహారం లోపంతోపాటు స్వచ్ఛమైన తాగునీరులేక వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులుండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన గిరిపుత్రులు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్ విటమిన్ 'ఎ' లోపంతో క్రమేపీ కనుచూపు కోల్పోతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి.అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి కూడా ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం,దారిద్ర్యం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో భారత్‌లో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ నడవడానికి సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సులు ఎక్కనివారే కాదు చూడని వారు కూడా ఎందరో ఉన్నారంటే అతిశయోక్తికాదు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై విస్తృత చర్చ జరుగుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. వైద్యం,విద్య విషయంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారనేచెప్పొచ్చు. ఆదివాసుల ఆరోగ్య పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ప్రముఖ గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అభయ్‌బంగ్ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ దేశంలోని గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి నాలుగేళ్లక్రితం ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్ఫైశాతంపైగా ఆదివాసుల ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నాయని, ప్రతి నలుగురిలో ఒక గిరిజనుడు అధికరక్తపోటుతో బాధపడుతున్నాడని ఆ నివేదిక స్పష్టం చేసింది. పొగాకు వినియోగం ఎక్కువగా ఉండడంతో అధికశాతం గిరిజనులు క్షయబారిన పడుతున్నారని, ఐదేళ్లలోపు గిరిపుత్రులలో నలభైశాతంపైగా సరైన పౌష్టికాహారం కొరవడి గిడసబారిపోతున్నారని, పదహారు శాతం పిల్లల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని యునిసెఫ్ గతంలోనే స్పష్టంచేసింది. అంతేకాదు వయసుకు తగ్గఎత్తు, బరువు లేరని నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. భూమి,వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయం,సంస్కృతి తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకొని ఉంటుంది. అధికశాతం ఇప్పటికీ నాటువైద్యం వైపే మొగ్గ చూపుతున్నారు. పసర్లు,వేర్లతో వైద్యం చేసుకొనిఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. అంతరిక్షంవైపు అత్యాధునిక ఉపగ్రహాలు విజయవంతంగా ప్రయోగించగలుగుతున్న ఈ తరుణంలో కలుషితనీరు, దోమకాటుతో విషజ్వరాలు ప్రబలితే వాటిని అడ్డుకోలేక చతికిలపడడం దురదృష్టకరం. అమాయక గిరిజనులు పెద్దఎత్తున ప్రాణాలుకోల్పోతున్నా నిలువరించ లేక పోవడం బాధాకరం. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా గిరిజన ప్రాంతాల్లో డెబ్బై శాతం గిరిజన గ్రామాలకు నేటికీ సురక్షిత తాగునీటి వసతిలేదు. ఆపద వస్తే దగ్గరలోని ఆస్పత్రికి చేర్చేందుకు సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేదనేచెప్పొచ్చు. భారత్‌లోని మొత్తం గిరిజనుల్లో ఎనభైమూడు శాతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో బీహార్, జమ్మూకాశ్మీర్, తమిళనాడులో 15.3శాతం గిరిజనులు నివసిస్తున్నారు. వారివారి అవసరాల మేరకు విద్యాసౌకర్యాలుకానీ, వైద్యవసతులుకానీ ప్రభుత్వపరంగా పూర్తిగా కల్పించలేదనే చెప్పొచ్చు. అటవీ ప్రాంతాల్లో గిరిజనుల మరణాలు సంభవిస్తే యుద్ధప్రాతిపదికపై చర్యలంటూ హడావుడి చేయడం పది,పదిహేను రోజులపాటు వైద్యక్యాంపులు నిర్వహించడం లాంటి తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత పరిష్కారాల వైపు అడుగులుపడడంలేదు. కనీసం వారికి కేటాయించిన నిధులు వారికే అందేలాచూడడంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. గిరిజన సంక్షేమం కోసమే ఏర్పాటుచేసిన ఐటిడిఏలు కూడాఆశించినఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నా కొన్నిప్రాంతాల్లో ఆరోగ్యకేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మిస్తున్నారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను నియమిస్తున్నారు. కానీ అక్కడికి వారిని పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు గిరిజన ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి మళ్లీగిరిజనులు నాటువైద్యంవైపేమొగ్గుచూపుతు న్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్య,విద్యవంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

తాను చెప్పిన మాటలపై రాజకీయ వేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

రాజు చేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్నిపాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుర్రం జాషువా

## ప్రజావాక్కు



### జోడోయాత్ర ముగిసింది

రాహుల్ గాంధీ రాజకీయంగా తమ పార్టీ ఎంత బలపడినా జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయం కాలేదు సరికదా ఆ దగ్గరకుకూడా రాలేదన్నది కఠినవాస్తవం. ఇప్పుడు చూడాల్సింది ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో తన బలం పెంచుకోవడంతోపాటు కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలను వెతుక్కోవడం. అవసరమైతే కొంచెం తగ్గి ప్రత్యామ్నాయం బలంగా తయారయ్యేలా సర్దుబాటు ధోరణితో ముందుకు వెళ్లడం. నాయకత్వం తనకే కావాలన్న ధోరణికాకుండా మంచి టీంప్లేయర్‌గా వ్యవహరించ గలిగేలా తమనుతాము మలుచుకోవడం. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు 12రాష్ట్రాలు,రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదు గాఐదు నెలలపాటు రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఒకమంచి కార్యక్రమం. ఈయాత్రతో కాంగ్రెస్‌పార్టీకి రాజకీయంగా ఉపయోగం ఎంతన్నది పక్కన పెడితే రాహుల్‌గాంధీ వ్యక్తిగత ప్రతిష్ట ఎంతోకొంత పెంచింది ఈ యాత్ర ఆయనకు మొదటి అడుగు అంతే. ఇంకా మరిన్ని అడుగులు పడాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధసంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలోఉన్న వివిధయూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి.ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి.నిరుద్యోగ పరిశోధక పట్టభద్రులు సేవలను తెలంగాణ రాష్ట్ర సమగ్రఅభివృద్ధికి సేవలను వినియోగించుకోవాలి. పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేయడం జరిగింది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతోఅభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీగురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు సభలు,సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ముఖ్యమంత్రి తీరు హాస్యాస్పదం!

ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్ రెడ్డి అమరావతి రాజధానిగా మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, అసెంబ్లీలో అమరావతి రాజధానిగా అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతు పలికారు. అలాగే ఎన్నికల సందర్భంలో అమరావతే రాజధానిగాఉంటుందని,తాము అధికారంలోకివస్తే అమరావతిని మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. తీరా అధికారంలోకి వచ్చాక, అసలు రాజ్యాంగంలో రాజధానే లేదన్నారు. మరల అందుకు విరుద్ధంగాఅభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల తీర్మానంతో బిల్లు పాస్‌చేశారు. న్యాయస్థానం వివరణ అడగడంతో న్యాయపరమైన చిక్కులు వస్తాయన్న భయంతో మూడు రాజధానుల తీర్మానానికి నీళ్లొదిలి ఒకే రాజధానిగా అమరావతే ఉంటుంది, మూడురాజధానుల తీర్మానాన్ని ఉపసంహరించుకున్నామని అఫిడవిట్ కోర్టుకు సమర్పించారు. అఫిడవిట్ దాఖలు చేశారంటే అధికారాన్ని అంగీకరించడమే కదా? ఒకసారి అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత అందుకు విరుద్ధమైన నిర్ణయం చేయడం కోర్టు ధిక్కరణ అవుతుంది కదా!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప,చారిత్రక కట్టడాలుశిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా,ఖిలా వరంగలులో రాతిస్తంభాలు, రామప్ప,వేయిస్తంభాల గుడి ఇలాఎన్నో అపురూప శిల్ప కళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపా తన ఎన్నికల వాగ్దానపత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలోసహకార పాలడైరీలకు పాలుపోస్తే ప్రతిలీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంత వరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతోఆశగా సబ్సిడీకోసం ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి. అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

# సామాన్యుల సంక్షేమంపై బడ్జెట్లు దృష్టి పెట్టాలి

**రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గ బడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగుల కోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యే విధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం.**



తండ సదానందం

ప్రతి సంవత్సరం జనవరి చివరి వారం వచ్చిందంటే కేంద్రప్రభుత్వం నుండి సామాన్యులకు ఏదైనా సహాయం అందుతుందా అని, ప్రభుత్వం తమ అభివృద్ధికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటుందా అని, దానితో తమ జీవితాలు చక్కబడతాయని ఆశతో ఎదురుచూడటం ఆనవాయితీ. ఫిబ్రవరి ఫస్ట్ ప్రతి సంవత్సరంలాగే కేంద్ర ఆర్థిక శాఖమంత్రి పార్లమెంట్‌లో తన వెంట తెచ్చుకున్న అటువంటి బడ్జెట్ కాపీలను ఆసాంతం అక్షరం పొల్లుపోకుండా చదివి వినిపించడం, స్వపక్షం వాళ్ల బల్లలు చర్చడం, విపక్షం వాళ్ల నినాదాలు చేయడంతో పుణ్యకాలం కాస్త ముగిసిపోయి పార్లమెంటు రేపటికి వాయిదా పడుతుంది. అంకెల గారడి బడ్జెట్ గత సంవత్సరాల లాగానే ఈ సంవత్సరం కూడా పేదల సంక్షేమానికి అంతగా ఉపయోగపడదని తెలిసి బాధపడుతూ తమతమ పనులలో మునిగిపోవడం పరిపాటి. ఆ క్రమంలోనే కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఉదయం 11గంటలకు పార్లమెంటులో తమ సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగాన్ని చదివి వినిపించారు. అందులో పెద్దగా కొత్తదనం ఏదీలేదు. సామాన్యులకు అంతగా ఉపయోగకరంగా, వారి అవసరాలను తీర్చేదిగా, వారి సమస్యలను పరిష్కరించేదిగా లేకుండా కొత్త సీసాలో పాత సారాయిలాగా, ఎప్పటిలాగే కేంద్ర బడ్జెట్ ఉసురు మనిపించింది. ఒక దేశం సమగ్ర అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే ఆ దేశ కేంద్రబడ్జెట్ అత్యంత కీలకం. ఆ బడ్జెట్‌ని అనుసరించి రాష్ట్రాల బడ్జెట్ కూడా తయారవుతుంది. రాష్ట్రాల బడ్జెట్‌కు కేంద్ర బడ్జెట్‌కు చుక్కాని లాగావ్యవహరిస్తుంది. ఆ విధంగా అత్యంత కీలకమైన కేంద్ర బడ్జెట్ పేదల మధ్యతరగతి వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చేదిగా లేకుండా వారి భారాన్ని తగ్గించేదిగా, వారి అభివృద్ధికి చేయూతనిచ్చేదిగా లేకపోవడం గమనార్హం. గత ఎనిమిది సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమంపై అరకొర కేటాయింపులు మాత్రమే కొనసాగుతున్నాయి. బడ్జెట్ కాగితాల్లో చెప్పే మొత్తాలకు వాస్తవవ్యయాలకు చాలా తేడాఉంటుంది. అమృతకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఏడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. సమీకృత అభివృద్ధి, అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందేలా చూడడం, మౌలిక సదుపాయాలు పెట్టుబడులు, వ్యక్తుల్లోని సామర్థ్యాన్ని వెలికి తీయడం,గ్రీన్‌ఎనర్జీ, యువశక్తి, ఆర్థికరంగాన్ని బలపరచడం వంటి అంశాలతో కేంద్రంముందుకు వెళుతుందన్నారు.ఈ యేడాది వృద్ధిరేటు ఏడుశాతం ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా అని పేర్కొన్నారు. తొమ్మిది ఏళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకంటే బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అభివృద్ధి చెందిందని 2024 వరకు ఉచిత ఆహారపంపిణీ పథకం కొనసాగిస్తామని ప్రకటించారు. మొత్తం బడ్జెట్ వ్యయం 45.03 లక్షల కోట్లు. ప్రణాళిక వ్యయం 19.44లక్షల కోట్లు. ప్రణాళికేతర వ్యయం 25.59 లక్షల కోట్లు. ఇందులో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు 15వేల కోట్లు, రైల్వేలకు 2.40లక్షల కోట్లు, రైతులకు కోట్ల వ్యవసాయ రుణాలు, సహకార సంఘాల డిజిటలైజేషన్ కోసం2516 లక్షల కోట్లు, గిరిజన మిషన్‌కోసం పదివేల కోట్లు, పిఎం ఆవాస్‌యోజన కోసం 79వేల కోట్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ అభివృద్ధి కోసం 5943 కోట్లు, 38,800 ఉపాధ్యాయుల పోస్టుల నియామకం, తెలుగు రాష్ట్రాల్లో గిరిజన యూనివర్సిటీలకు 37కోట్లు, 22 ఎయిమ్స్‌ల అభివృద్ధికి 6835కోట్లు, వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక నిధిఏర్పాటు, 157నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలకోసం 13.7 లక్షల కోట్లు, 100 మౌలిక వసతుల ప్రాజెక్టులకు 75వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తదితర కేటాయింపులతో 2047లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నట్టు బడ్జెట్లో పేర్కొన్నారు. కానీ ప్రజలు ఆశించినంతగా బడ్జెట్ కేటాయింపులు లేవు. దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాల ప్రజల ప్రయోజనాల



కోసం ఉపయోగపడే విద్య,వైద్యం, వ్యవసాయరంగంలో ఆశాజనకమైన కేటాయింపులు, నూతన పథకాల అమలు లాంటి ప్రస్తావనలేవు. కొవిడ్-19 మహమ్మారి కారణంగా పాఠశాలలు, కళాశాలలు మూసివేతకు గురైదేశవ్యాప్తంగా విద్యార్థులకు విద్యాభ్యాసం కష్టంగా ఉంది. ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడానికి కావలసిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్,ఇంటర్నెట్ సౌకర్యం లాంటివి లేక విద్యార్థులలో అనేక అంతరాలను పెంపొందించాయి. అలాంటి తరుణంలో ప్రభుత్వం గత రెండు ఆర్థికసంవత్సరాల్లో మొదట అనుకున్న దానికంటే తక్కువ ఖర్చుచేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికి బలహీనవర్గాల వారిని, మహిళలను ఉన్నత విద్యవైపు ఆకర్షించడానికి, కేంద్రం పెట్టే వ్యయం ఏమూలకు సరిపోదు. విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తగ్గిపోయిన పరిశోధన ఆవిష్కరణలు, నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిపై స్వల్ప,మధ్య ఆదాయ దేశాల్లో 1.5 శాతం ఖర్చు చేస్తే భారత్‌లో ఒకటి శాతంలోపే. ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయ పరిశ్రమలలో పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంటే భారతదేశంలో కోతలు విధిస్తున్నారు. ఆశ్చర్యకరంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు భారీగా తగ్గించబడ్డాయి. గ్రామీణ అభివృద్ధికి గతయేడాది 2,43,417 కోట్లు కేటాయించగా ఈ యేడాది రెండు లక్షల 38వేల 204 కోట్లు కేటాయించడం జరిగింది. గతంతో పోలిస్తే తగ్గింది.రాబోయే సంవత్సరానికి ఆరోగ్యంపై ప్రణాళికా వ్యయం 88,956 కోట్లకు పెరిగింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే గత యేడాది సవరించిన అంచనాలు 86,606 కోట్ల కంటే 77,350 కోట్లు తక్కువగా ఉన్నాయి. ఆహార సబ్సిడీలపై గత యేడాది రెండు లక్షల 87వేల 194 కోట్లు కాగా ఈ సంవత్సరం 1,97,350 కోట్లు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనానికి సంబంధించిన పిఎం పోషణ్‌పై గతఏడాది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ప్రణాళిక వ్యయం పెరిగిన వాస్తవానికి సవరించిన అంచనాల కంటే వెయ్యి కోట్లు తక్కువ. పిఎం కిసాన్ కోసం కేటాయింపులు గత యేడాది బడ్జెట్ అంచనాల కంటే తక్కువ. ఇలా తక్కువ ఆదాయ వర్గాల వారికి ప్రయోజనం చేకూరే రంగాలలో కేటాయింపులు తగ్గించి, అత్యధిక ఆదాయవర్గాల వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ తయారు చేయడం బాధాకరం.ఒక లక్ష 56కోట్ల రూపాయలను జిఎస్టీ కలెక్షన్స్ పేరిట వసూలు చేస్తూ, సామాన్యులు ఉపయోగించే పెట్రోల్, డీజిల్‌పై పన్నులు, గ్యాస్ ధరలు తగ్గించకపోవడం ఇబ్బందికరం. తొమ్మిదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపైదని,1,97,000గా నమోదయిందని పేర్కొన్నారు. కానీ సగటు భారతీయుని ఆదాయం నెలకు 16,416 రూపాయలు మాత్రమే. ఈ ఆదాయం అవసరాలకు సరిపోదు. అసమానతలను తగ్గించే దిశగా బడ్జెట్ కేటాయింపులు లేవు. అదేవిధంగా నాలుగు కోట్ల మంది నిరుద్యోగులున్నారు. వారికి ఉపాధి ఉద్యోగాన్ని కల్పించే అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఊసేలేదు. ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధికి కేటాయింపులు ఉన్నాయి.కానీ సామాన్య ప్రజలువాడే ప్రజారవాణాకు, అభివృద్ధికి ఎటువంటి కేటాయింపులు లేవు. ఎప్పటిలాగే వేతన జీవులను మరిచిన బడ్జెట్. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితి కోసం ఎదురుచూసిన బడ్జెట్ పద్మనాభములకు నిరాశే మిగిలింది. స్వల్పంగా పెంచి భారీఊరట పేరుతో ప్రచారం చేసుకోవడం, పాతకొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాతపన్ను విధానాన్ని ఎత్తివేయడానికిప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు బడ్జెట్ స్పష్టంచేసింది. కొత్త పన్ను విధానంలో పన్నురాయితీ ఐదులక్షల నుండి ఏడు లక్షలకు పెంచారు. కానీ ఎలాంటి మినహాయింపులు ఉండవు. అధికాదాయ వర్గాల వారికి మాత్రమే కొంతమేరకు ఉపయోగకరం అని నిపుణులు భావిస్తున్నారు.పాతపన్ను విధానంలో రెండున్నర లక్షల నుండి మూడు లక్షల వరకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం నామమాత్రపు చర్య. పొదుపు మొత్తాలపై రాయితీని ఒకటిన్నర లక్షలకు అలాగే కొనసాగించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని,రైతేరాజు అని వట్టి మాటలు చెబుతున్న ప్రభుత్వం రైతు అభివృద్ధికి, సంక్షేమానికి, రైతుల ఆత్మహత్యలను అరికట్టడానికి సరైన చర్యలుచేపట్టడం లేదు. రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు.కానీ అందుకు తగ్గబడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగులకోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యేవిధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం,వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. ●

# సాంకేతికత మేధోసోమరితనాన్ని పెంచుతుందా?

ఐ.పి.రావు

గత ఎనిమిది దశాబ్దాల నుంచి రిసెర్చ్ పేపర్స్, పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ఉన్న ఆవిష్కరణలతో పనులు నెరవేరుతున్నాయి అనే భావన చాలా మందిలో ఉద్భవించింది. దీంతో కొత్త ఆలోచనలకు,సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం తగ్గించి, మేధో సోమరితనాన్ని (ఇంటలెక్చువల్ లేజినెస్) పెంచి పోషిస్తున్నారు. ఉదాహరణకు వ్యవసాయరంగంలో నూతనసాధనాలు వాడకం వల్ల ఫిజికల్ శ్రమ లేకుండా పోయింది. నూతన ఆవిష్కరణల వలన, సాధనాల వాడకం వల్ల అధిక ఉత్పత్తి జరుగుతుంది. మంచిది. కానీ ఊబకాయం తోడై, సోమరితనం ఆవహిస్తుంది. దీనికితోడు ఇటీవల పట్టణాల నుంచి పల్లెటూరి వరకు 'జంక్ ఫుడ్ బేకరి ఐటమ్స్' తినడం ఎక్కువగా ఉండుటచే స్థూలకాయ పెరుగుతుంది. అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇక ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు సెల్‌ఫోన్లు, కంప్యూటర్, టాబ్, లాప్‌టాప్ వాడకం పెరిగింది. దీంతో ఆలోచనలు చేయడం మానేస్తున్నారు. ఉదాహరణకు 'రెండురెళ్లు' ఎంత అనే విషయంకూడా ఆలోచించకుండా క్యాలీక్యులేటర్ వాడుట ద్వారా తెలుపుట గమనార్హం. ఈవిధంగా టెక్నాలజీ పురోభివృద్ధి వలన మానవ మెదడుకు కనీసం ఆలోచన, విశ్లేషణ చేయ కుండా చేస్తున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చాలామంది సోషల్ మీడియాలో చిట్‌చాట్,అనవసర విషయాలు, ఫొటోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. వీడియోగేమ్స్, ఫోర్న్‌సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇరవై నాలుగు గంటలూ మూడు సంవత్సరాల వయస్సుగల వారి నుంచి పండు ముదుసలివరకూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. మరికొందరు మత్తులో జోగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నూతన ఆవిష్కరణలు ఎలా వస్తాయి. మరింత శారీర, మేధో సోమరితనం పెరుగుతుంది అని గ్రహించాలి. ఇకనైనా మారండి నూతన పరిశోధనలకు మార్గం సుగమం చేయండి. అలాగే ప్రతీ అవసరత తీర్చుకోవడానికి మోటార్ సైకిళ్ల వాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వల్ల స్థూలకాయం వల్లఅనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. గారాబంగా పిల్లలను పెంచడంవల్ల శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. టివీలలో క్రీడలు చూడటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా, కనీసం చాలామంది నడవడానికి,ఆటలు ఆడటానికి ప్రయత్నాలు చేయడం లేదు. చిరుతిళ్లు తింటూ భారీకాయం పెంచుతున్నారు. ఆ కాలంలో ముఖ్యంగా యవ్వనకాలంలోనే గుండెపోటుతో కన్నుమూస్తున్నారు. 'చెస్' వంటి ఆటలు కూడా కంప్యూటర్ ద్వారా ఆడుట జరుగుతుంది. తద్వారా అప్లికేషన్ చేస్తున్నారు తప్పా ఆలోచనలు చేయడం లేదు. ఇక ఇటీవల కాలంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖపాత్ర వహిస్తుంది. దీంతో చాలా మంది మేధో సోమరితనాన్ని పెంచుకొనుట ముదావహం. ఈ విధంగా రకరకాల రంగాల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కరించిన పనిముట్లు, సాధనాలు చివరికి మానవ మెదడులను ఆలోచింపని బుర్రలుగా మారుతున్నాయి. కనీస పరిజ్ఞానం ఏ రంగంలోనూ లేకుండాపోయింది. అత్యంత బాధాకరమైన విషయం. ఉన్నవాటితో సర్దుకుపోవడం, లేనివాటిని దిగుమతి చేసుకుంటూ జీవితాన్ని గడిపేయడం జరుగుతుంది. ఎంజాయ్ చేద్దాం అంటూ వీక్‌ఎండ్ దినాలను గడుపుతున్నారు. అందు చేతనే రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మూతపడుతున్నాయి. ప్రభుత్వాలు కూడా రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నిధులు కేటాయించడం లేదు. పరిశోధన పత్రాలు, పేటెంట్ రైట్స్ కోసం అతి తక్కువస్థాయిలో నమోదు అవుతున్నాయి. ఇకనైనా పౌరులు ముఖ్యంగా యువత నూతన ఆలోచనలు చేయడం, కొత్త ఆవిష్కరణలు చేయాలి. శారీరక మానసిక సోమరితనం వీడాలి. మరెన్నో కొత్త ప్రయోగాలు, ఆలోచనల ద్వారా మేధో మథనం చేసి సరికొత్త ఆవిష్కరణలు చేసి నోబెల్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించాలి. ●

# ఓటు హక్కుపై అవగాహన అవసరం!

డాక్టర్ ఆసయ్య, ఐఎఎస్

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్దది. ఇప్పటికి 16 సార్లు సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్రాల ఎన్నికలు కాలానుగుణంగా జరుపుకొని దేశాన్ని ప్రతిష్ఠమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టారు. ఓటరు చాలా శక్తిమంతుడు. తన ఇష్టాన్ని ఏ పార్టీకి ఓటు ద్వారా తెలియజేస్తాడో ఆ పార్టీ అధికారాన్ని చేపడుతుంది. భారత్‌లో నేడు 92.5కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని భారత ఎన్నికల కమిషన్ ప్రతి ఎన్నికల ముందు నమోదు చేయడం, ఆ ఓటరు లిస్టులను ఎన్నికల ముందు ప్రకటిస్తారు. ఇండియాలో రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్న సంస్థలలోఎన్నికల కమిషన్ ఒకటి. ఎన్నికల కమిషనర్ శేషన్ కాలంలో పకడ్బందీగా పని చేసింది. అనంతరం పేపరు బ్యాలట్ స్థానంలో "ఎలక్ట్రానిక్ ఓటు మిషన్"ను ప్రవేశపెట్టారు.అవి రెండుదశాబ్దాల కాలం బాగానే పనిచేశాయి. కానీ ఇటీవల కాలంలో ఇ.వి.ఎం.లను మేనేజ్ చేసి అధికార పార్టీలు తమ పబ్బం గడుపుకొంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. ప్రపంచ దేశాల అన్నింటిలోను ఓటును పేపరు బ్యాలట్ పద్ధతిలో నిర్వహిస్తూ ఉంటే కేవలం భారత్‌లోనేఇంకా "ఇ.వి.ఎం"లను ఎన్నికలలో వాడడం గమనార్హం. అధికార పార్టీలకు అనుగుణంగా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం ద్వారా మెజారిటీ సాధిస్తున్నారని ఆరోపణలు.గతంలో ఎన్నికలలో పేపరు బ్యాలట్ పద్ధతిలో జరిగినపుడు బూత్ కేప్చరింగ్, మూకుమ్మడి ఓటింగ్ జరిగేదని, ఇవిఎంలు వచ్చాక నిజాయితీగా ఓటరు ఇష్టాన్ని ప్రకటిస్తున్నాడని ప్రశంసలు వచ్చాయి. ఓటరుకు కేంద్రంలోను, రాష్ట్రంలోను వారిని ఎవరు పరిపాలించాలో 'స్వేచ్ఛ'గా నిర్ణయించుకొంటారని ప్రతీతి. కానీ ఓటర్లు అధికంగా నిరక్షరాస్యులు. చదువు లేకపోవటం వలన ఇవిఎంలను నొక్కుటలో ఓటరు ఓటు వేయడానికి సహాయపడే క్రమంలో అధికారులు ఏది బటన్ నొక్కమంటే అదే నొక్కడం జరుగుతుంది.ఉదా: ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికలలో ఓటరుకు ఇ.వి.ఎం.లను వత్తుటలో సహాయ పడడం పేరుతో అధికారి మద్దతునిస్తున్న పార్టీకి ఇ.వి.యం. ద్వారా ఓటు నొక్కడంతో నేడు అధికార పార్టీకి 151 ఎం.ఎల్.ఏ సీట్లు వచ్చాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుక ఓటరు తన స్వంతత్రతను కాపాడుకోవటానికి బ్యాలట్ పద్ధతిని ఉపయోగించాలంటున్నారు. అంతేగాక ఇ.వి.ఎం.లను అధికార పార్టీలు ఎన్నికల అనంతరం రీప్లేస్/మార్చడం ద్వారా అధికార పార్టీ మెజారిటీని సాధించుతుందని అంటున్నారు.పార్టీలు తమ ప్రచారంతో ఓటరును ఉపయోగించుకొంటూ వారికి ఆహారపు పొట్లాలు/బిర్యాని, సారాయి, దానితో పాటు కరెన్సీనోట్ల పంపిణీ చేసి వారిని ప్రభావితం చేస్తున్నారని నిపుణులు తమ అభిప్రాయం



వ్యక్తం చేస్తున్నారు. ఇందులో చాలావరకు వాస్తవం లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికలలోను, రాష్ట్రాల ఎన్నికలలోను జాతీయ, ప్రాంతీయ పార్టీలు ముమ్మరంగా తమ ఆశయాలను, అజెండాను ఓటరు ముందుంచి వారిని ప్రభావితం చేయడం కద్దు. కానీ ఓటరును కరెన్సీనోట్ల ద్వారా ఖరీదు చేసి ఎన్నికలలో విజయం సాధించిన ఎం.పి., ఎం.ఎల్.ఏలు అవుతున్నారు. ఇది అన్ని దేశాలలో సర్వసాధారణం. అంటే ఇండియా ఎన్నికలలో వ్యాపారవేత్తలు, ధనికులు పారిశ్రామికవేత్తలు అధికంగా ఖర్చుచేసి అధికారాన్ని కొనుక్కొంటున్నారు. అంటే రాజకీయమే ఒక వ్యాపారంగా మారి ఎన్నికలపై అభ్యర్థులు ఖర్చు చేస్తూ ఖరీదుచేస్తున్నారు. గతంలో పెట్టుబడిదార్లు, ధనికులు పరోక్షంగా తమఅభ్యర్థులను గెలిపించుకొనే వారు. పార్లమెంటుకు,అసెంబ్లీలకి తమ అభ్యర్థులను పంపి, చట్టాలను చేయటంలో ప్రభావితం చూపేవారు.కానీ నేడు భారత్ ఎన్నికలలో పెట్టుబడిదారులు, ధనికులు, ప్రత్యక్షంగా ధనాన్ని ఎన్నికకు పెట్టుబడి పెట్టివారే చట్టసభలకు ప్రాతినిధ్యం వహించుట జరుగుతుంది. అంటే ధనికులే తమ డబ్బుశక్తితో ఓటర్లను కొనుగోలుచేసి తమకు అధికారాన్ని సొంతం చేసుకొంటున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలలో 'ఓటరు' పేదవాళ్లు ఎక్కువుండుట వలన ఓటరు ప్రలోభాలకు లోనవడం సహజం.ఓటరు ఓటును అమ్ముకొనుటకు తయారైనప్పుడు ఖరీదు చేసుకొనుటలో తప్పులేదు. ఓటరు తనకు పార్టీలు డబ్బు ఇవ్వలేదని బహిరంగంగా టి.వి.ల ముందుకొచ్చి అడుగుతున్నారు. మా ఊరులో అందరికీ డబ్బుయిచ్చారు. నాకు ఆ డబ్బు ఎందుకు ఇవ్వలేదు?అని ప్రశ్నిస్తున్నాడు. అంటే ఓటరు తన ఓటును డబ్బుకు అమ్ముకొనే వస్తువుగా పరిగణిస్తున్నాడు. అంటే చదువులేనితనం, అవగాహనారాహిత్యంతో తన ఓటును ఐదుసంవత్సరాలకు అమ్ముకొనేందుకు తయారవుతున్నాడు. ఒకసారి డబ్బు తీసుకొని అభ్యర్థికి ఓటువేస్తే ఐదు సంవత్సరాల వరకు ఆ గెలిచిన అభ్యర్థిని తనకు, తన ఊరుకు పనులు చేయాలని డిమాండ్ చేయలేడు. అందుకే రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు ఖర్చుకోట్లకు చేరుకొంది. అంతేగాక ఓటరు తన ఓటును అమ్ముకొనుట ద్వారా అవినీతికి పాల్పడుతున్నానని తెలియక డబ్బు డిమాండ్ చేస్తున్నాడు. అంటే ఇండియాలో 'ఓటరే' అవినీతిగా మారాడు? కనుక అధికార యంత్రాంగంలో అదే అవినీతి విలయ తాండవం చేస్తుందనేది వాస్తవంకాదా?అందుకే 'ఓటరు' మనస్తత్వాన్ని పార్టీలు, అభ్యర్థులు డైల్యూట్ చేసేశారు. అందుకే ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు నైజం మారాలి. ఓటరు నిజాయితీగా ఓటు చేయాలి తద్వారా ఊరు, వాడ, రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. అందుకోసం ఎన్నికల కమీషన్ విస్తృతంగా ఓటుహక్కు వినియోగంపై ప్రచారం చేయాలి.కానీ అది జరుగుట లేదు. ఈ నేపథ్యంలో యథారాజా తథాప్రజా గాకుండా "యథాప్రజా తథా రాజాగా" ఓటింగ్‌వ్యవస్థ నడుస్తుంది. ఈనేపథ్యంలో ఓటరు మారాలి. ఓటు చేయు పద్ధతి మారాలి.అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది. ●

గుంటూరు వార్త







గురువారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# పల్నాడులో మళ్లీ తుపాకీ కాల్పులు

## రొంపిచర్ల మండల తెదేపా అధ్యక్షుడిపై దాడి: పరిస్థితి విషమం

రొంపిచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెన్నా బాలకోటిరెడ్డిపై ఆయన దగ్గరి బంధువు గతంలో ఒకసారి దాడి చేసిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం కలిగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా తుపాకీ మోతలు జిల్లాతో పాటు రాష్ట్రాన్ని ఉలికిపడేలా చేశాయి. అర్ధరాత్రి సమయంలో 77 సంవత్సరాల వయస్సు ఉన్న బాలకోటిరెడ్డి ఇంట్లో నిద్రిస్తుండగా ఆయనను పథకం ప్రకారం నిందితులు



ఇంట్లో నుండి బయటకు పిలిచారు. బయటకు వచ్చిన వెంటనే బాలకోటిరెడ్డిపై ఒక రౌండ్ తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో బాలకోటిరెడ్డి అక్కడికక్కడే కుప్పకూలారు. కాగా ఈ సంఘటనకు పమ్మి వెంకటేశ్వరరెడ్డితో పాటు పులి అంజిరెడ్డి, ఒంటిపులి వెంకటేశ్వర్లు, పూజాల రాముడు పాల్గొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కుటుంబసభ్యులు, పార్టీ



నాయకులు సమాచారం తెలుసుకొని ఆయనను హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయనను ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు.

**బాలకోటిరెడ్డి పరిస్థితి విషమం...**

కాల్పులకు గురైన బాలకోటిరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని వైద్యులు తెలియజేశారు. ఆయన శరీరంలో ఉన్న బులెట్‌ను బయటకు తీసేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆయన కొలుకునేందుకు సమయం పట్టవచ్చని తెలిపారు. కొద్ది నెలల క్రితమే ఆయనపై కత్తులతో దాడి జరగడం, ఇప్పుడు కాల్పులు జరగడం, ఆయనకు అనారోగ్య సమస్యలు ఉండటం కూడా ఇబ్బందిగా మారింది.

**అధికారపార్టీ నేతలు బాధ్యత వహించాలి : డాక్టర్ అరవింద్‌బాబు డిమాండ్**

బాలకోటిరెడ్డిపై హత్యాయత్నం జరగడానికి సంబంధించి పూర్తి బాధ్యతను అధికారపార్టీ నాయకులు వహించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని గతంలోనూ అధికారపార్టీ వారు కాపాడారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, ఎంపిపి కుటుంబసభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సంఘటనకు కారణమన్నారు. ఇప్పటికే తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వైద్యులతో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకత్వం మొత్తం బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. బాలకోటిరెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని నారా చంద్రబాబునాయుడు, మాజీమంత్రులు కోరారని డాక్టర్ అరవింద్‌బాబు తెలియ జేశారు. నిందితులకు కఠినశిక్ష విధించాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.



కాల్పులు జరిపిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి

**పల్నాడును వల్లకాడుగా మారుస్తున్నారు : జి.వి.ఆరోపణ**

పల్నాడును వల్లకాడుగా జగన్ ప్రభుత్వం చేస్తుందని, ఎంతమంది టిడిపి నాయకులు బలి కావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. వెన్నా బాలకోటిరెడ్డిపై అధికారపార్టీ నాయకుల ప్రోత్సాహంతోనే హత్యాయత్నం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లోనే ఈ కాల్పులు జరిగాయన్నారు. బాల కోటిరెడ్డిపై దాడి జరగడం ఇది రెండవ సారి అని, పోలీసులు సరైన భద్రతను ఆయనకు కల్పించలేదని ఆరోపించారు. పల్నాడును అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకు దక్కితే విధ్వాంసానికి పాల్పడిన చరిత్రను వైకాపా ప్రభుత్వం మూటకట్టుకుంటుందన్నారు.



"పల్నాడు జిల్లా తుపాకీ కాల్పులతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది...రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు బాలకోటిరెడ్డిపై వరుసకు అల్లుడైనటు వంటి పమ్మి వెంకటేశ్వరరెడ్డి మరో ముగ్గురితో కలిసి కాల్పులకు తెగబడ్డాడు... దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు చోటు చేసుకున్నాయి.టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుతో పాటు మాజీమంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు, స్పందించి వైకాపానేతలపై ఆరోపణలు గుప్పించారు. కాగా గంటల వ్యవధిలోనే నిందితులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు."

### రాజస్థాన్ నుండి తుపాకీ కొనుగోలు తెదేపా అంతర్గత పోరే కారణం : ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

రాజస్థాన్‌లో తుపాకీ కొనుగోలు చేసిన నిందితుడు, జైల్లో పరిచయమైన అంజిరెడ్డి, ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామానికి చెందిన ఒంటిపులి వెంకటేశ్వర్లు, అలవాల గ్రామానికి చెందిన పూజాల రాముడు ఈ




సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు ఎస్పీ వై.రవి శంకర్‌రెడ్డి తెలియజేశారు. సంఘటన జరిగిన గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. రొంపిచర్ల మండల టిడిపి అధ్యక్షునిగా ఉన్న బాలకోటిరెడ్డికి నిందితుడు వెంకటేశ్వరరెడ్డి వరుసకు అల్లుడు అని తెలిపారు. గ్రామంలో జరిగిన పార్టీ కార్యక్రమాలకు, తిరునాళ్ళకు వెంకటేశ్వరరెడ్డి చేత ఎక్కువ డబ్బులు ఖర్చు చేయించి తర్వాత బాలకోటిరెడ్డి పట్టించుకోవడం మానివేశారన్నారు. దీంతో వెంకటేశ్వరరెడ్డి ఆయనపై కక్ష పెంచుకొని గత ఏడాది జూలై 19వతేదీన హత్యాయత్నం చేశాడన్నారు. ఈ కేసులో పోలీసులు నిందితుడు వెంకటేశ్వరరెడ్డిని జైలుకు పంపడం జరిగిందన్నారు. జైల్లోనే పరిచయమైన అంజిరెడ్డితో కలిసి వెంకటేశ్వర్లు, రాముడును కలుపుకొని తుపాకీతో బాలకోటిరెడ్డిపై కాల్పులు జరిపారని ఎస్పీ వై.రవి శంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ సంఘటనకు, రాజకీ యాలకు ఎటువంటి సంబంధం లేదని ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆధారాలతో సహా విలేకర్లకు తెలియ జేశారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ బిందుమాధవ్, డిఎస్పీ విజయ భాస్కర రావు, రూరల్ సి.ఐ.భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ.లు రమేష్, బాలనాగిరెడ్డి, హజరత్తయ్య పాల్గొన్నారు.

vaartha.com



# ఆశ మాల్వియా దేశవ్యాప్త పర్యాటక ప్రదేశాల సైకిల్ యాత్ర

## - గుంటూరులో ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్



గుంటూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ పర్యాటక ప్రదేశాలను సందర్శించే మహిళలకు భారత దేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశవ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా ప్రపంచానికి నిరూపించే ప్రయత్నంచేస్తూ గురువారం గుంటూరుకు విచ్చేసిన ఆల్ ఇండియా సైకిల్ టూరిస్టు ఆశ మాల్వియా ను గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆశ మాల్వియా మాట్లాడారు.. ప్రపంచంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే ఒంటరి మహిళా టూరిస్టులకు మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశ వ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా పర్యాటక ప్రదేశాలను పర్యటించి నిరూపించే ప్రయత్నంలో గత ఏడాది నవంబర్ 1న మధ్యప్రదేశ్: రాష్ట్రంలోని భోపాల్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించినట్టు తెలిపారు. ఈ యాత్రను మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు సహకారంతో చేపట్టటం జరిగిందని తెలిపారు. రాజ్‌ఘర్‌కు చెందిన తాను తల్లిప్రోత్సాహంతో పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసుకుని నేషనల్ ప్లేయర్ మౌంటనీరింగ్‌గా ఉంటూ వరల్డ్ బుక్ ఆఫ్ కార్డును సాధించటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, 7 రాష్ట్రాల్లోని పర్యాటక ప్రదేశాల్లో సైకిల్ యాత్ర ద్వారా 9000 కిమీ ప్రయాణించి ఎపికి చేరటం జరిగిందన్నారు. 25,000 కి.మీ సైకిల్ యాత్ర చేయాలనే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు పేర్కొననఅనరు. 2023 ఆగస్టు 15కి న్యూఢిల్లీకి చేరుకోవటంతో సైకిల్‌యాత్ర పూర్తి అవుతుందని జిల్లా కలెక్టర్‌కు ఆమె వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆమె సంకల్పాన్ని ప్రత్యేకంగా మెచ్చుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్,పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, స్టెప్ సిఇఒ పల్లవి, సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు సైకిలిస్టు ఆశ మాల్వియాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# భవిష్యత్ గ్రీనర్ ఎనర్జీదే!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి2, ప్రభాతవార్త: పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ ఎనర్జీపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఇసి) లిమిటెడ్ సహకారంతో రూ.13కోట్లతో 2 మెగా వాట్ల రూఫ్‌టాప్ సోలార్



జనరేషన్ ప్లాంట్‌ను వీసి ఆచార్య రాజశేఖర్‌తో కలిసి కలెక్టర్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన స్విచ్‌ఆన్ చేసి ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీతో ముడిపడి ఉంటుందన్నారు. పర్యావరణానికి హాని జరుగుకుండా ఇటువంటి సోలార్ వ్యవస్థను ప్రోత్సహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. యూనివర్సిటీలో ఉన్న భవనాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యుత్ వాడకంతోపాటు విద్యుత్ వినియోగం, మిగిలిన విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు పంపడం హర్షిణీయంగా పేర్కొన్నారు. సోలార్ వల్ల 70శాతం విద్యుత్ ఆదాతో పాటు దాదాపు 30ఏళ్ళపాటు విద్యుత్ వినియోగం చేసుకోవచ్చునన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కూడా 80 కిలోవాట్స్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఆదా అయ్యిందని వివరించారు. ఇటువంటి నాన్ కన్వెన్షనల్ ఎనర్జీస్ ఏర్పాటు ఇతరులకు ఆదర్శంగా ఉంటుందన్నారు. అనంతరం యూనివర్సిటీ వీసి ఆచార్య రాజశేఖర్‌కు,యాజమాన్యంకు అభినందనలు తెలిపారు. వీసి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీకి ఇదోక ఆభరణం వంటిదన్నారు. ఇటువంటి ప్రాజెక్ట్‌ను మంజూరు చేసిన ఆర్ఇసికి ధన్యవాదాలు తెలిపారు. వర్సిటీ చరిత్రలో మైలురాయిగా నిలిచేలా ఈ ప్రాజెక్ట్ ఉందన్నారు. వర్సిటీలో గతంలో విద్యుత్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. ఇప్పుడు ఆపరిస్థితి ఉండబోదన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. ఆర్ఇసి ఛీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ జయంతికి, నెడ్‌క్యాప్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వి.కృష్ణారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఎలక్ట్రికల్ డిఇఇ ఎస్.వెంకటేశ్వరరావు సోలార్ ప్రాజెక్ట్ పనిచేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, ఆచార్య స్వరూపరాణి, ఆచార్య సిద్ధయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఓఎస్‌డి సునీత, ఇంజనీర్ కుమార్‌రాజా, సిడిసిడీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ నాగరాజు, ఐఎస్‌సి డైరెక్టర్ చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మూలికా వైద్యంతో మెరుగైన ఫలితాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి2, ప్రభాతవార్త: రోగాలను తగ్గించడానికి పూర్వికులు ఉపయోగించిన మూలికా వైద్యం నేడు సాంకేతికంగా నిర్ధారించబడుతుందని రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ అన్నారు. వర్సిటీలోని ఫార్మశీ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న అడ్వానెస్ ఇన్ ఫైటోమెడిసిన్ అండ్ ఫైటోనానోకంపోసిట్స్ అనే జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది. ముగింపు సభకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రమీళారాణి అధ్యక్షత వహించారు. రిజి స్ట్రార్ కరుణ మాట్లాడుతూ వైద్యులు మందులతో వైద్యం చేసే ఆ మందులను తయారు చేసేవారే ఫార్మాశిస్టులని అన్నారు. ప్రమీళారాణి మాట్లాడుదూ సాంప్రదాయ వైద్యం ప్రాముఖ్యత పెరిగిందన్నారు. బిఓఎస్ చైర్మన్, చిప్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ రోగాలను తగ్గించడానికి కొత్తకొత్త అల్లోపతిక్ మందులుఎన్ని వచ్చినా సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా ఉండి, శక్తివంతంగా పనిచేసే ఆయుర్వేదిక్ మందుల ఆవశ్యకత పెరిగిందన్నారు. రోగ నిరోధకతకు యాంటి బయోటిక్స్ ఉపయోగించడానికి బదులుగా సహజసిద్ధంగా లభించే యాంటీబయోటిక్ లక్షణం కల్గిన నూనేలను వాడటం మంచిదని అన్నారు. రెండవ రోజు జరిగిన ప్లీనరీ సెషన్స్‌లో అట్లాంటిస్ ఫైటోటిక్, ఛీఫ్



ఆపరేషన్స్ ఆఫీసర్ డా॥ కె.బాబూరావు, ఢిల్లీ ఫార్మాసూటికల్ సైన్స్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి డా॥ఎం.ఆర్యలక్ష్మీ, విజెస్ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ డా॥డి.నరేంద్రలు మాట్లాడారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ పి.రవి మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సుకు సహకరించిన వీసి ఆచార్య రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, ప్రిన్సిపాల్ ప్రమీళారాణిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు రవిశంకర్ రెడ్డి, అన్నపూర్ణ, రోహిణి, సుజన, గాయత్రిరమ్య, ప్రవల్లిక, సృజని, మస్తానమ్మ, సింగరాయకొండలోని మలినేని లక్ష్మయ్య ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ తేజోమూర్తి, సెయింట్ మేరీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ రాజా నందస్వామి పాల్గొన్నారు.

## శ్రీరామ పట్టాభిషేకం పూర్ణాహుతి



గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని శ్రీ సిద్ధేశ్వర పీఠ పాలిత ఓంకారక్షేత్రంలో శ్రీ సీతారామాంజనేయ నగర సంకీర్తనా సంఘం కార్యదర్శి నంబూరి శ్రీవేంకటనారాయణమూర్తి పర్యవేక్షణలో శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామివారి ఆశీస్సులతో నిర్వహిస్తున్న 89వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు-93వ సంఘ వార్షికోత్సవాలు గురువారం ఉదయం శ్రీరామ మహాసామ్రాజ్య పట్టాభిషేకం, శాంతిహోమం,పూర్ణాహుతి,నగరోత్సవంతో సుసంపన్నమైనాయి.తొలుత ఆలయ పాలకమండలి వారు శ్రీరామ పాదుకలను తలమీద ఉంచుకొని అర్చకులు బుజ్జి బృందం వేదమంత్రాలతో ఆలయ ప్రదక్షిణ చేసి శ్రీరామ మహా సామ్రాజ్య పట్టాభిషేకం అంగరంగవైభవంగా నిర్వహించారు.అనంతరం శాంతిహోమం,వసంతోత్సవాలు,విశేషంగా అలంకరించిన వాహనంలో పరివార దేవతలతో విద్యుద్దీపకాంతులతో సీతారాముల ఊరేగింపు శ్రీరామనామ స్మరణతో,మేళతాళాలతో ఆలయం నుండి తిరువీధుల్లో ఊరేగించారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## 7 నుంచి ఎఫ్‌ఏ-3 పరీక్షలు

గుంటూరు విద్య, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : ఈనెల 7వ తేది నుంచి అన్ని పాఠశాలల్లో ఫార్మెటివ్-3 పరీక్షల జరగనున్నాయి.ఈ మేరకు విద్యాశాఖ ఆదేశాలిచ్చింది.గత ఫార్మెటివ్ మాదిరిగానే ఓఎమ్మార్ షీటు ఇస్తారు.దీంతోపాటు రాత పరీక్షకు ప్రశ్నలు ఉంటాయి.రోజుకు రెండు పరీక్షలు చొప్పున ఈనెల 10వరకు నిర్వహించనున్నారు.1-8తరగతుల విద్యార్థులకు తరగతి గది ఆధారిత అంచనా (క్లాస్‌రూమ్ బెస్డ్ అసెస్‌మెంట్) గా 9,10తరగతులకు ఎఫ్‌ఎ-3గా పరిగణిస్తారు. 1-5తరగతుల వారి ప్రశ్నపత్రాలను తొలుత మండలకేంద్రం నుంచి పాఠశాల సముదాయ స్కూల్‌కు పంపిస్తారు.సముదాయ పాఠశాల హెచ్‌ఎం వాటిని ఏ రోజుకారోజు పరీక్షకు ఒక గంట ముందు పాఠశాలలకు పంపించాల్సి ఉంటుంది.ఓఎమ్మార్ షీట్లను మాత్రం 5న పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉంటుంది.



గురువారం రాత్రి ఓంకారక్షేత్ర నగరోత్సవం చిత్రాలు



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -'గడప-గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్

గుంటూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: 'గడప-గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా గురువారం 39వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ పాల్గొన్నారు. మారుతీనగర్ సచివాలయం 107 డివిజన్ పరిధిలో పర్యటించారు. ఈసందర్భంగా స్థానిక



ప్రజలతో ఎమ్మెల్యే మాట్లా డారు.అర్హులం దరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయా? లేదా? అని ఆరా తీశారు.. పథకాలన్నీ అందు తున్నాయని లబ్దిదా రులు ఎమ్మె ల్యేకు వివరించారు. ప్రభు త్వ సంక్షేమ పథకా లను అర్హులం దరూ సద్వినియోగం చేసుకోవా లని కోరారు. స్థానిక సమస్యలపై మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలుతీసుకోవాలని స్థానిక అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, 39వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జుమ్మాబి, వైకాపా జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు షేక్ మార్కెట్‌బాబు, డివిజన్‌లోని వైకాపా నేతలు, కార్యకర్తలు, ప్రజలు, వార్డు సచివాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త
●వేమూరు ●రేపల్లె ●బాపట్ల ●పర్చూరు ●అద్దంకి ●చీరాల

# సిఎంను కలిసిన ఉమ్మారెడ్డి కుటుంబ సభ్యులు

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని గురువారం శాసనమండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మారెడ్డి మనుమడి వివాహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి-భారతి దంపతులను ఆహ్వానించారు.



# నేడు పెదవడ్లపూడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం

**మంగళగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** దక్షిణ షిర్డీగా పేరుగాంచిన మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి లో వేంచేసియున్న భగవాన్ శ్రీ సత్యషిర్డీ సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవ మహోత్సవం ఏర్పాట్లను శరవేగంగా పూర్తిచేసినట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి,జెడ్పి మాజీ చైర్మన్,ఆలయ కమిటీ పాతూరి

**--భక్తుల రద్దీకి తగిన విధంగా ఏర్పాట్లు --లక్ష మందికి అన్నదాన ఏర్పాట్లు**
**--వేకువజాము నుండే ప్రత్యేక పూజలు --ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం**



నాగభూషణం తెలిపారు.గురువారం సాయంత్రం వారి క్షోత్సవ ఏర్పాట్లను ఆలయ చైర్మన్ పాతూరి నాగభూషణం పరిశీలించారు.ఈ మేరకు జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ చైర్మన్ పాతూరి నాగభూషణం వార్షికోత్సవానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.శుక్రవారం ఉదయం 5.30లకు కాగడ హారతి,6.00లకు పాలాభిషేకం,8.00లకు బాబా వారికి అన్నాభిషేకంతో పాటు ఉదయం 9.00గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇక ఉదయం 10గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించేలా ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని



తెలిపారు.ఇందులో భాగంగా సినీ సంగీత గాయని,గాయకులచే సంగీత విభావరి,జబర్దస్త్ కామెడీ షో కళాకారులచే హాస్యవల్లరితోపాటు డూప్ స్టార్స్,మిమిక్రి,మ్యాజిక్ షో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు.ఉదయం 8గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.కావున భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి వారి సేవలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని పాతూరి నాగభూషణం కోరారు.ఈ ఏడాది సుమారు లక్ష మందికి పైగా హాజరవుతారని అంచనా ఉందని ఈ మేరకు అన్నదాన ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఎక్కడికక్కడ పటిష్టమైన ఏర్పాట్లను చేసినట్లు వివరించారు.బాబా వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు రాష్ట్రమంత్రులు,ఐపిఎస్,ఐఎఎస్ అధికారులు హాజరుకానున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు,వాసా శ్రీనివాసరావు,అమ్మయ్యచౌదరి,ఆలయ కార్యనిర్వహణాధికారి జవ్వాది సుబ్బారావు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు మెలకువలతో వాహనాలను నడపాలి

**- అర్బన్ ఎస్సై షేక్ హసీం**

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:**

ఆర్టీసి డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ మెలకువలతో వాహనాలను సక్రమంగా నడిపి ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చాలని అర్బన్ ఎస్సై షేక్ హసీం సూచించారు. స్థానిక ఆర్టీసి డిపోలో గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ కీలక పాత్ర పోషిస్తారన్నారు. వాహనాలు నడిపేవారు సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ అజాగ్రత్తగా వాహనాలను నడపకూడదన్నారు. ఆర్టీసిలో పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే సంస్థ గుర్తింపు తెచ్చుకోవచ్చన్నారు. అతివేగం ప్రమాదకరమన్నారు. ప్రతి సంవత్సరం ప్రమాద రహిత డిపోగా పొన్నూరును తీర్చిదిద్దాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ఆర్టీసి డిపోలో పనిచేసే ఉద్యోగులు కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్నారన్నారు. అందుకే దూర ప్రాంతాలకు కూడా సర్వీసులను విజయవంతంగా నడుపుతున్నామన్నారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగులంతా ఐకమత్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విధుల్లో అంకితభావంతో పనిచేసిన పలువురికి నగదు పారితోషికాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎస్పీని కలిసిన అంజుమన్ కమిటి సభ్యులు

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:**


గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్‌ను గురువారం పొన్నూరు అంజుమన్-ఎ-ఇస్లామియా కమిటి(అంజుమన్ కమిటి) సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. అంజుమన్ కమిటి నూతనంగా ఏర్పాటైన తర్వాత ఎస్పీని కలవాలనే ఉద్దేశంతో మర్యాద పూర్వకంగా కలిసినట్లు చెప్పారు. అంజుమన్ కమిటి ఆధ్వర్యంలో పేద ముస్లీంల సంక్షేమానికి కృషి చేయాలని ఎస్పీ కమిటి సభ్యులకు సూచించినట్లు అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ మొహమ్మద్, షేక్ హుస్సేన్, ముస్లీం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు షేక్ మెమన్ బాష, సయ్యద్ జాఫర్ తదితరులున్నారు.



# చిన్నారులకు చదవడం-వ్రాయడం నేర్పాలి

**- మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్**

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థికి చదవడం-వ్రాయడం నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు.పట్టణంలోని 16వ వార్డు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు పట్టీ, విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులతో చదివించడం, వ్రాయించడం చేయించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. నాణ్యతతో పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.



# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈఈఈ డిపార్టుమెంట్‌కు చెందిన విద్యార్థి పి.పోతురాజుకు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వీసి కార్యాలయం గురువారం తెలియజేసింది. డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఎంబెడెడ్ చాపర్ విత్ బైడైరెక్షనల్ డ్యూయల్ పోర్ట్ డీసీ-ఏసీ కన్వర్టర్ ఫర్ వైడ్ వోల్టేజి రేంజ్ అప్లికేషన్స్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని వెల్లడించింది. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్టుమెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మోపిదేవి సుబ్బారావు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. ఈయన తన పరిశోధనలో భాగంగా మొత్తం ఎస్‌సీఐ-2, ఈఎస్‌సీఐ-1, స్కోపస్ జర్నల్స్-3, ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లు-2 ప్రచురించారని తెలిపింది. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.పోతురాజును విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



# తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**కొల్లిపర,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.గురువారం



మండల పరిధిలోని పిడపర్రులో రచ్చబండ కార్యక్రమం జరిగింది.తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలపాటి ప్రసంగిస్తూ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు చూస్తే ఏ వర్గానికి న్యాయం జరగలేదన్నారు.అనంతరం మండల పరిధిలోని జెముదుబాదు గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ఈ ప్రభుత్వ వైఫల్యాలకు సంభందించిన కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు..అక్రమాలు..దౌర్జన్యాలు..దోపిడీలపై నిప్పులు చెరిగారు.ఈ కార్యక్రమాలలో మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,జిల్లాపార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు,ఆళ్ళ వీరారెడ్డి,గుడిబండి గోవర్ధనరెడ్డి,కొల్లి కోటిరెడ్డి,బొల్లు యోగానందచటర్జీ,ఆరే శేఖర్,వేమూరు మోహన్‌బాబు,తుమాటి రాజశేఖర్,బెజ్జం ప్రవీణ్,పిడపర్తి నాగభూషణం,సిద్దుల రత్నబాబు,చింతల రాజశేఖర్,గళ్ళే గంగాధర్,సిద్దెల పోతయ్య,పసుపులేటి కృష్ణ,తాతా ఆంజనేయులు,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్‌బాల్ క్రీడల్లో ఎఎస్‌ఎన్ విద్యార్థుల ప్రతిభ

**తెనాలి, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ పురుషుల టీమ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఎఎస్‌ఎన్ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారని క్రీడాకారులను గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 23,24తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో క్యాంపస్‌లోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైసెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ పురుషుల విభాగం పోటీల్లో ఎఎస్‌ఎన్ క్రీడాకారులు కోన సాయి కిరణ్, కడగాల ప్రభుదేవ, డి.మనోజ్‌సాయి, జి.పవన్‌కుమార్, కె.శ్రీనివాసరావు, ఎ.చందు, కందుల చందు, సిహెచ్ యశ్వంత్‌వర్మ, బొంతాపెద్దిరాజు, ఈమని యువరాజ్, షేక్ రషీద్, తోటకూర ఠాగూర్, విష్ణుమొలకల అనిల్, తాడికొండ దినేష్‌కుమార్, ఎం.ప్రవీణ్‌కుమార్, భూపతి చిరంజీవిల బృందం అత్యుత్తమ ప్రతిభను కనబరచి ఓవరాల్ టీమ్ ఛాంపియన్ షిఫ్ వరుసగా 2వ సారి కైవసం చేసుకున్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ నల్లక శేషగిరిరావు తెలిపారు. అదే విధంగా తమ కళాశాల క్రీడాకారులు కోన సాయి కిరణ్, కడగాల ప్రభుదేవ, డి.మనోజ్‌సాయి, జి.పవన్‌కుమార్, కందుల చందు, ఎ.చందు, శ్రీనివాసరావులు ఈనెల 4వ తేది నుండి తమిళనాడులోని సేలంలో గల పెరియార్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్ విశ్వవిద్యాలయాల హ్యాండ్‌బాల్ పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. బంగారు పతకాలను ఓవరాల్ టీమ్ ఛాంపియన్ షిఫ్ సాధించిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కొలసాని రామ్‌చంద్ తదితరులున్నారు.



# 175వ రోజుకు చేరిన అన్నా క్యాంటిన్ అన్నార్తుల సేవలు

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :**

గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అన్నా క్యాంటిన్ సేవలను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిన నేపధ్యంలో తెనాలిలో అన్నా క్యాంటిన్ సేవలకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తగు ప్రాధాన్యతను కల్పిస్తూ అనేక ఆటుపోట్లను అధిగమిస్తూ కొనసాగిస్తున్న నేపధ్యంలో అన్నా క్యాంటిన్ అన్నార్తుల సేవలు గురువారంకు 175వ రోజుకు చేరుకున్నాయి. పార్టీలోని పలువురు వధాన్యాలు అందిస్తున్న సహకారంతో కొనసాగిస్తున్న అన్నా క్యాంటిన్ సేవలకు నన్నపనేని చిన సుబ్బారావు సంస్మరణను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన సేవలను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుమ్మడి సాంబశివరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, రావి సుష్మ, గుమ్మడి భాస్కరరావు, ఈదర శ్రీనివాసరావు, తవ్వా నాగ ప్రసాద్, మాదల కోటేశ్వరరావు, 27వ వార్డు కౌన్సిలర్ అరుణ, గోగినేని రమేష్, కుదరవల్లి శ్రీనివాసరావు, సుంకర హరికృష్ణ, బ్రహ్మం, కనక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో

# చిరువ్యాపారులకు 200తోపుడు బండ్లు

**--ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ అనిల్ చక్రవర్తి**

**మంగళగిరి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు శుక్రవారం నగరంలోని నిడమర్రు రోడ్డులోగల మహాలక్ష్మి గార్డెన్స్ ఆవరణలో జరిగే కార్యక్రమంలో తోపుడు బండ్లు అందజేయనున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ జనుసూరి అనిల్ చక్రవర్తి తెలిపారు.నగరంలోని ఐబిఎన్



భవన్,ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రోటరీ ఫోకస్ ఏరియా ఎకనామిక్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద వీధి వ్యాపారులకు కూరగాయలు,పండ్లు విక్రయం కొరకు చేయూత చక్రాలు పేరుతో సుమారు రూ.22.80లక్షల విలువైన 200తోపుడు బండ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి రోటరీ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు శేఖర్‌మెహతా తోపాటు రోటరీ ఇంటర్నేషనల్,రోటరీ నేషనల్,రోటరీ డిస్ట్రిక్ట్ ప్రతినిధులు పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు త్రిపురమల్లు సతీష్,మెంబర్లు ఎన్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బర్మా వెంకట్రావును కఠినంగా శిక్షించాలి

**- టిడిపి నాయకుల డిమాండ్**

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** గుంటూరులో జరిగిన మిర్చి వ్యాపారి పొత్తూరు శివ నరేంద్రకుమార్ కిడ్నాప్‌లో ప్రధాన సూత్రధారి బర్మా వెంకట్రావుపై పోలీసుల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కిడ్నాపర్ వెంకట్రావు పొన్నూరు



ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు ప్రధాన అనుచరుడు కావడం ఆందోళన కలిగించే అంశమన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా పొన్నూరు నియోజకవర్గం కబ్జాలకు, బియ్యం, మట్టి దోపిడి వంటి అనేక అక్రమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. అక్రమాలకు పాల్పడేవారికి, కిడ్నాపులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారికి స్థానికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆశ్రయం ఇస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఇటీవల బియ్యం వ్యాపారి బర్నబాస్ హత్య, ముస్లీం ఆస్తుల కబ్జా, మట్టి అక్రమ రవాణా వంటి సంఘటనలను నాయకులు ఉదహరించారు. బర్మా వెంకట్రావు లాంటి కొందరిని తమ ప్రధాన అనుచరులుగా పెట్టుకొని ఎమ్మెల్యే రోశయ్య ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మంచి పనులు చేసి ప్రజల్లో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, లేదంటే ప్రజలు బుద్ధి చెప్తారని హితవు పలికారు. సమావేశంలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగురైతు ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పఠాన్ అహమ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు మున్నంగి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

**- ఈఎండిపి జోనల్ మేనేజర్ సిహెచ్ బ్రహ్మం**

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** విద్యార్థులు సృజనాత్మకతా నైపుణ్యాలతోపాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంట్రప్రెన్యూరియల్ మైండ్ సెట్ డెవలప్‌మెంట్



ప్రోగ్రాం(ఈఎండిపి)జోనల్ మేనేజర్ సిహెచ్ బ్రహ్మం సూచించారు. పట్టణంలోని నేతాజీనగర్ మునిసిపల్ హైస్కూల్‌ను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచుకోవాలన్నారు. చదువుతో పాటు సామాజికాంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బివిఎల్ ఆరాధ్య శర్మ, ఫెసిలిటేటర్లు అయిన ఉపాధ్యాయినులు డి.చంద్రిక, ఏ.అనూరాధ, పాఠశాల ప్రిన్సిపాల్ టి.జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజనుల వ్యతిరేక బడ్జెట్

**- డాక్టర్ కత్తి పద్మారావు**

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ దళిత బహుజనుల వ్యతిరేక బడ్జెట్ అని దళిత మహాసభ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. స్థానిక లుంబినీవనంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2023 దళిత బహుజనుల జీవన వ్యవస్థను దెబ్బతీసే క్రమంలో రూపొందించినట్లుగా ఉందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చి దళిత బహుజన అభివృద్ధి వ్యతిరేకతను చాటుకుంటూ ఆధిపత్య కార్పొరేట్ విధానాని పటిష్టం చేస్తున్నట్లుగా ఉందన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మికుల ఊసేలేదన్నారు. దళితుల విద్యను, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యలను పూర్తిగా ధ్వంసం చేసే విధంగా కక్షపూరితంగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లుందన్నారు. విద్యలో హిందూ మతాన్ని విస్తరిస్తున్నారని చెప్పారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ విస్తృతిలేదు...యువకులకు ఉద్యోగావకాశాలు లేవు. స్త్రీ, శిశు సంక్షేమం లేదు...బడ్జెట్లో ఉన్నదల్లా ఆర్‌ఎస్‌ఎస్ మనుస్మృతి భావజాల విస్తృతి మాత్రమేనన్నారు. మరీ ముఖ్యమంగా పెడరల్ విధానాన్ని పూర్తిగా నాశనం చేసి కేంద్ర ఆధిపత్య విధానాన్ని బలపరిచే విధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ పెట్టుబడిదారి వ్యవస్థకు కొమ్ముకాసే విధంగానూ, కేవలం వారికోసమే అన్నట్లుగా కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు.



# 11న జాతీయ లోక్ అదాలత్

**- జడ్జి ఎం.సత్యకుమారి**

**పొన్నూరు, ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:**

ఈ నెల 11వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి సూచించారు. స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు చెక్‌బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులే కాకుండా ప్రీ లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. కక్షిదారులు వ్యయప్రయాసలకు లోనుకాకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ కార్యక్రమానికి ప్రత్యక్షముగా హాజరుకావచ్చునన్నారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ నెం:9492662537సంప్రదించాలని కోరారు.



# పేదలకు అండగా వైకాపా

**ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి**



**గురజాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పేదలకు అండగా వైసీపీ ప్రభుత్వ ఉంటుందని ఎమ్మెల్యే కాసు మహేశ్వరరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రెండో వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ ముందుకు సాగారు. నవరత్నాలను లబ్ధిదారులకు వివరించారు. రానున్న రోజుల్లోనూ వైసీపీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్ బడేజాని, కౌన్సిలర్ షేక్ సుభాని, పట్టణ కన్వీనర్ గాంధీ, అన్నారావు, నాగుల్ మేస్త్రీ, నాసర్సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ ధరలకే పురుగు మందుల విక్రయాలు

**వ్యవసాయ, రెవెన్యూ అధికారులు**



**మాచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే దుకాణాదారులు పురుగు మందులను విక్రయిస్తున్నారని ఏడీఏ జగదీశ్వరరెడ్డి, తహసీల్దార్ రమేష్‌కుమార్‌లు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీలకు వచ్చినట్లు చెప్పారు. రైతులకు సరిపడా ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరైనా అధిక ధరలకు పురుగుమందులు, ఎరువులు విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు.

# వైకాపాలో పలువురు చేరిక



**మాచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో పట్టణంలోని 10వ వార్డుకు చెందిన టీడీపీ నేతలు వైసీపీలోకి చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పీఆర్కే సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. వైసీపీపై ప్రజల్లో ఆదరణ రోజురోజుకు పెరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబానికి రూ 10 వేలు ఆర్థికసాయం



**మాచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పదో వార్డుకు చెందిన జంధ్యాల ఆంజనేయులు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి వార్డులోని ఆంజనేయులు గృహానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలను అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో సిద్ధయ్య, సిద్ధమ్మ, జ్యోతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# తెదేపా అంతర్గత విభేదాలే కాల్పులకు కారణం

**- నిందితుడు, క్షతగాత్రుడు ఇద్దరు టిడిపి వారే : ఎమ్మెల్యే గోపిరెడ్డి**



**నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**
తెలుగుదేశంపార్టీ అంతర్గత విభేదాలే అలవాల గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు వెన్నా బాలకోటిరెడ్డిపై కాల్పులకు కారణమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాల్పుల సంఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. కాల్పులు జరిపిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి, గాయపడిన బాలకోటిరెడ్డి ఇరువూరు బంధువులు అని, తెలుగుదేశంపార్టీలోనే వారు కొనసాగుతున్నారని తెలిపారు. పార్టీలో ఆధిపత్యం, ఆర్థిక లావాదేవీలు ఇరువురి మధ్య ఘర్షణ పెంచాయన్నారు. గత ఏడాది జూలై నెలలోనే వెంకటేశ్వరరెడ్డి దాడి చేశారని, అప్పుడైనా మేల్కొని టిడిపి నాయకులు ఇరువురి మధ్య రాజీ కుదరిస్తే ఈ సంఘటన జరిగేది కాదన్నారు. ప్రతి సంఘటనకు తనను, అధికారపార్టీని, పోలీస్ అధికారులను లక్ష్యంగా చేసుకొని పదేపదే ఆరోపణలు చేయడం, ఎటువంటి ఆధారం లేకుండా విమర్శ చేయడం టిడిపి నాయకులకు అలవాటుగా మారిందన్నారు. జరిగిన సంఘటనకు, తమ పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఏవైనా ఆధారాలు ఉంటే బయట పెట్టాలన్నారు. నిందితుల కాల్ డేటా చూస్తే స్పష్టంగా నిజాలు బయటకు వస్తాయని తెలిపారు. గత మూడున్నర ఏళ్ళ కాలంగా నరసరావుపేట ప్రశాంతంగా ఉందన్నారు. మాజీ స్పీకర్ కోడెల అధికారంలో నియోజకవర్గంలో ఏ విధంగా దాడులు, బాంబులు, హత్యలు జరిగాయో ఇక్కడి ప్రజలకు తెలుసని, ఇప్పటికైనా ఆరోపణలు మానుకోవాలని, నిజాలను తెలుగుదేశం ఒప్పుకోవాలన్నారు. కాల్పుల సంఘటనకు బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# కేంద్రబడ్జెట్ పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంది

**: బిజెపి నాయకుడు అన్నం శ్రీనివాసరావు**

**చిలకలూరిపేట, పిబ్రవరి2, ప్రభాతవార్త:**
కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 5వసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద,



మధ్యతరగతి కుటుంబాలకు చాలా ఉపయోగంగా ఉంటుందని, వ్యవసాయ రంగానికి, వైద్య రంగానికి, విద్యారంగాన్ని ప్రోత్సహించేవిధంగా ఉందన్నారు. అంతేకాకుండా మౌళిక వసతులు, రైల్వే, రోడ్లవసతులకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించడం, విమానయానాన్ని అభివృద్ధి చెందేదిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారని అన్నారు. టాక్స్ పరిమితిని 7లక్షలకు పెంచడం చాలా ఆనందదాయకమని తెలియచేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు అన్నపురెడ్డి లక్ష్మణ్, పొత్తూరి బ్రహ్మానందం, కుప్పం కళ్యాణదుర్గారావు, గుమ్మా బాలకృష్ణ, జె రాయుడు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకోటిరెడ్డిని పరామర్శించిన టిడిపి బృందం

**- వైకాపా వి హత్యా రాజకీయాలు అంటూ ఆరోపణ**

**నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో తుపాకీ కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెన్నా బాలకోటిరెడ్డిని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి బృందం పరామర్శించింది. వైద్యశాలలో ఆయనను పరామర్శించిన వారిలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, రాష్ట్ర నాయకులు ఎన్.రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, కూనా రవికుమార్, నల్లపాటి రాము తదితరులు ఉన్నారు. ఆయనను పరామర్శించిన అనంతరం వారు విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పల్నాడు ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఉందని, వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ హత్యా రాజకీయాలతో పల్నాడును వల్లకాడుగా మార్చిందన్నారు. చివరకు పార్టీ నాయకులను భౌతికంగా అంతమొందించేందుకు సైతం తెగపడుతున్నారన్నారు. వేగంగా రొంపిచర్ల మండల అధ్యక్షునిగా తుపాకీతో కాల్పులు జరపడం పల్నాడులో ఉన్న పరిస్థితిని స్పష్టం చేస్తుందన్నారు. గతంలో ఒకసారి ఆయనపై కాల్పులు జరిపినా ఆయనకు రక్షణ కల్పించడంలో పోలీస్‌శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. పోలీస్‌శాఖ నిర్లక్ష్యం వలనే ఈ సంఘటన జరిగిందన్నారు. పోలీసులు, ప్రభుత్వం స్పందించి కఠినచర్యలు తీసుకొని ఉన్నట్లయితే ఈ సంఘటన పునరావృతం అయ్యేది కాదన్నారు. ఖచ్చితంగా ఈ సంఘటన వెనుక అధికారపార్టీ నాయకుల హస్తం ఉందన్నారు. అధికారపార్టీ నాయకుల ప్రోత్సాహంతోనే ఈ ఘటన జరిగిందని వారు ఆరోపించారు. నరసరావుపేటలో అవినీతి, అక్రమాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయన్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తే ఇటువంటి భౌతికదాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కొద్ది నెలల క్రితమే తెలుగుదేశంపార్టీకి చెందిన ముస్లిం నాయకుడిని నడిబజార్‌లో హత్య



చేయడం జరిగిందన్నారు. ఆ సంఘటనకు స్థానిక ఎమ్మెల్యే అనుచరులే కారణమన్నారు. ఒక సంఘటన జరిగిన వెంటనే కఠినచర్యలు తీసుకుంటే మరొకరికి ఇటువంటి అవకాశం ఉండబోదన్నారు. నేరస్తులు అధికారపార్టీ అండ చూసుకొని పోలీస్ అధికారులు కుమ్మక్కై హత్యాయత్నం జరిగిందన్నారు. తెలుగుదేశంపార్టీ బలంగా ఉండటంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఓడిపోతుందనే భయంతోనే ఇటువంటి హత్యాయత్నాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితుల కాల్ డేటాను నిజాయితీగా పరిశీలిస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు. తెలుగుదేశంపార్టీని పల్నాడు ప్రాంతంలో లేకుండా చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు త్వరలోనే హత్యా రాజకీయాలు చేస్తున్న అధికారపార్టీకి తమ ఓటుతో సమాధి కడతారని హెచ్చరించారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ నాయకులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రామకృష్ణారెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కూనా రవికుమార్, జూలకంటి బ్రహ్మారెడ్డి, డాక్టర్ అరవింద్‌బాబు, నల్లపాటి రాము తదితరులు ఉన్నారు.

# అలవాలలో పోలీస్ పికెట్

**- కాల్పుల సంఘటనను ఖండించిన బిజెపి, సిపిఎం, ఇతర పార్టీల నాయకులు**

**రొంపిచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మండలంలోని అలవాల గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన కాల్పుల నేపథ్యంలో గురువారం గ్రామంలో పోలీస్ పికెట్ కొనసాగుతుంది. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు పటిష్ఠమైన బందోబస్తును అక్కడ ఏర్పాటు చేశారు. కాల్పుల సంఘటనపై రాజకీయ పక్షాలు స్పందించి ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలతో రాజకీయాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. నియోజకవర్గంలో గతంలో హత్య సంఘటనలు, దాడులు జరిగినప్పటికీ తుపాకీ కాల్పులు ఎప్పుడూ చోటు చేసుకోలేదు. గన్ కల్చర్ పల్నాడు ప్రాంతానికి, నరసరావుపేట నియోజకవర్గానికి పూర్తిగా కొత్త. నిందితులు టిడిపి మండల అధ్యక్షునిపై దాడి చేయడానికి, అంతమొందించేందుకు ఏకంగా తుపాకీని వినియోగించడం అన్నివర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో నిందితుడు పమ్మి వెంకటేశ్వరరెడ్డి రాజస్థాన్‌లో తుపాకీని రూ.60 వేలకు కొనుగోలు చేసినట్లు గుర్తించారు.



బాలకోటిరెడ్డిని అంతమొందించేందుకు గత ఏడాది జులైలో నిందితుడు ప్రయత్నం చేశాడు. ఈ సంఘటనలో అతనిని పోలీసులు జైలుకు పంపగా అక్కడ ఉన్న నేరస్తులతో వెంకటేశ్వరరెడ్డికి పరిచయాలు ఏర్పడ్డాయి. తనను చంపుతాడేమోననే భయంతోనే తుపాకీ కొనుగోలు చేసి కాల్పులు జరిపినట్లు నిందితుడు పోలీసులకు విచారణలో తెలిపాడు. కాల్పుల సంఘటనతో రాజకీయ నాయకుల ఆరోపణలతో గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తును నిర్వహిస్తున్నారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి : బిజెపి, సిపిఎం**

బాలకోటిరెడ్డిపై తుపాకీతో కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు



ఎ.సుధాకర్‌బాబు, రొంపిచర్ల మండల అధ్యక్షులు కె.అంజనారెడ్డి, సిపిఎం నాయకులు కామినేని రామారావు, అంజిరెడ్డి తదితరులు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ తుపాకీ సాంప్రదాయం లేదన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరు ఉన్నా కఠినంగా శిక్షించాలన్నారు. అలవాల గ్రామంలో ప్రశాంత వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**తనపై ఆరోపణలు దుర్మార్గం : ఎంపిపి**

అలవాల గ్రామంలో తెలుగుదేశంపార్టీకి చెందిన ఇరువురి మధ్య జరిగిన కాల్పుల సంఘటన తనకు అంటగట్టి ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఎంపిపి భర్త గడ్డం వెంకట్రావు అన్నారు. కుటుంబ విభేదాలు, ఆర్థిక వ్యవహారాలు, పార్టీలో ఆదిపత్యం కారణంగా పమ్మి వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి బాలకోటిరెడ్డిపై గతంలోనూ, ప్రస్తుతం దాడి చేయడం జరిగిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని, వాస్తవాలను ప్రజలకు చెప్పాలని గడ్డం వెంకట్రావు ఈ సందర్భంగా తెలిపారు.

# అందరివాడిగా మన్ననలు పొందిన వ్యక్తి సి.వి కృష్ణయ్య మాస్టారు

**మాజీ ఎమ్మెల్యే మక్కెన**



**వినుకొండ, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** విశాంత్ర తెలుగు పండిట్ సి.వి కృష్ణయ్య సంస్మరణ సభ పట్టణంలోని ఆయన స్వగృహం నందు ఘనంగా జరిగింది. ఆయన శిష్యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, బొల్లా గిరిబాబు, పలు సంఘాలు, సంస్థల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మక్కెన మాట్లాడుతూ కృష్ణయ్య మాస్టారు అందరివాడిగా మన్ననలు అందుకున్న గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అని కొనియాడారు. బొల్లా గిరిబాబు మాట్లాడుతూ మంచితనానికి కృష్ణయ్య మాస్టారు నెలువెత్తు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో గుమ్మడి, బాలకృష్ణమాస్టరు, గంగినేని రాఘవ, కాటూరి ఫౌండేషన్ శ్రీనివాసరావు, గోగినేని సాంబశివరావు, ఆనంద్‌కుమార్ నాయుడు, నలబోతుల రామకోటేశ్వరరావు, కవులు శ్రీమన్నారాయణ, దుబ్బుల దాసు, జాన్ సందరరావు, ఉపాధ్యాయ నాయకులు చంద్రజిత్‌యాదవ్, రవికుమార్, మాస్టర్ కేజే రమేష్, కవి కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# చాగంటివారిపాలెంలో మొబైల్ అన్న క్యాంటీన్



**సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో మొబైల్ అన్న క్యాంటీన్‌ను గురువారం నిర్వహించారు. పార్టీ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలు ఎక్కడ ఉంటే అక్కడ కోడెల మొబైల్ అన్న క్యాంటీన్ అక్కడ ఉంటుందన్నారు. మొబైల్ క్యాంటీన్ గురువారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు ఈ సందర్భంగా కోడెల శివరామ్ కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యాపార వర్గాలపై దాడులు పెరిగాయి




**సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యాపార వర్గాలపై దాడులు పెరిగాయని టిడిపి నాయకులు గురువారం ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. నరసరావుపేటలోని అమరా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు బలవన్మరణానికి అధికారపార్టీ నాయకులే కారణమన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని బ్యాంక్ వేలంలో తక్కువ ధరకు కళాశాలను కొనుగోలు చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులపై అధికారపార్టీ చేస్తున్న దాడులు ఇప్పటికైనా ఆపాలని లేకుంటే తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు చౌటా శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, పోతుగంటి నరసింహారావు, రామ్మోహనరావు, రమణ, యక్కల సుబ్బారావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థినులకు పరామర్శ



**సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను గురువారం జిల్లా లీగల్ అథారిటీ ఛైర్మన్ కలపాల రత్నకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర న్యాయశాఖ ఆదేశాలతో ఆసుపత్రిలో విచారణ జరిపామన్నారు. ఫుడ్‌పాయిజన్ ఘటనపై విద్యార్థినుల నుండి వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఆసుపత్రి వైద్యసేవలపై, హాస్టల్ సమస్యలపై సమాచారం తెలపాలని మొబైల్ నెంబర్‌ను న్యాయమూర్తి రత్నకుమార్ విద్యార్థినులకు అందించారు.

# ఛైర్‌పర్సన్ ఎన్నిక సజావుగా జరిగేవిధంగా అందరూ సహకరించాలి



**దాచేపల్లి, పిబ్రవరి 2, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ ఎన్నిక శుక్రవారం జరగనున్నందున ఎన్నికలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ బిలాలుద్దీన్, కమీషనర అనిశెట్టి శ్రీవిద్య దాచేపల్లి నగర పంచాయితీ వద్ద పరిసరాలను గురువారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛైర్ పర్సన్ ఎన్నిక జరగనున్నందున నగరంచాయితీ పరిసరాలను పరిశీలించామని, ఎటు వైపు నుండైనా 100 మీటర్ల దాకా ఫెన్సింగ్ వేసి కట్టుదిట్టమైన పోలీసు బృందాలను ఏర్పాటు చేస్తామని, ఇతరులకు ప్రవేశం లేదని, ఈ ఎన్నికలలో కౌన్సిలర్లు పాత్రికేయులకు ఐడిలు ఇవ్వడం జరుగుతుందని, ఇతరులకు ఎటువంటి అనుమతులు లేవని అందరూ ఎన్నికల సజావుగా జరిగేలా సహకరించాలని వారు తెలిపారు.

# కలెక్టర్‌కు ఎమ్మెల్యే గోపిరెడ్డి, అమరా వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులు వినతి



**నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు గురువారం రెండు రోజుల క్రితం బలవన్మరణానికి పాల్పడిన అమరా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులు, శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరరావు కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి చొరవ తీసుకొని ఆర్థికంగా ఆ కుటుంబం నష్టపోకుండా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. బ్యాంక్‌కు చెల్లించాల్సిన రుణం మినహాయించి వారి కుటుంబానికి కొంత వెసులుబాటును కల్పించాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వెంకటేశ్వరరావు మృతి తర్వాత ఆయన సంతానం, కుటుంబం పూర్తిగా ఇబ్బందుల్లో ఉన్నారని, మానవతా దృక్పదంతో వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వపరంగా చేతనైనంత సహాయం అందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, పొడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి డిపో మేనేజర్ వీరాస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.శ్రీనివాసరావు, డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు, ఆర్టీవో పరందామిరెడ్డి, డిప్యూటీ సిఎంఇ నర్రా శ్రీనివాసరావు పాల్గొని డ్రైవర్లను సత్కరించి వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. వారికి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ప్రమాదాలను నివారించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్లను సత్కరించడం సంతోషమని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయిలో క్రీడా స్ఫూర్తిని చాటిన కొగంటి శివయ్య స్కూల్ విద్యార్థులు

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** స్థానిక చెంచుపేటలోని కొగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కొనసాగిన పోటీల్లో కొగంటి శివయ్య స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించిన జట్టులో కొగంటి శివయ్య స్కూల్ విద్యార్థినులు



వై.చంద్రిక, కె.ప్రత్యూష అసాధారణ ప్రతిభ కనబరచి జట్టు విజయానికి దోహదపడ్డారు. అదే విధంగా వై.చంద్రిక జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వెలిబుచ్చారు. చంద్రికను అభినందించిన వారిలో ఎ.రమేష్, స్కూల్ హెచ్‌ఎం కె.రాజారెడ్డి, వెలగా సుభాష్ చంద్రబోస్, ఇ.అంబరీషుడు, బి.శ్రీనివాసరావు, షరీఫ్ తదితరులున్నారు.

## చిన్నారులకు అందించే బాలామృతం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** మూడు సంవత్సరాల పిల్లలకు ప్రతి నెలా అందించే పౌష్టికాహారంగా బాలామృతం పట్ల తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని ఎసిడిపిఓ యు.విజయశ్రీ అన్నారు. గురువారం సెక్టారు నందు బాలామృతంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ డి.గీతాజలి, ఎసిడిపిఓ యు.విజయశ్రీ, సూపర్‌వైజర్ సుచిత్రలు పాల్గొని తల్లులకు అవగాహన కల్పించారు.



ప్రతి నెల ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు 2.5కేజీల బాలామృతం ఇవ్వడం జరుగుతుందన్నారు. 100గ్రాముల బాలామృతంలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. అత్యంత పోషక విలువలు ఉన్న బాలామృతం పిల్లలకు అందించడంలో ప్రభుత్వం తగు శ్రద్ధ చూపుతుందని తల్లిదండ్రులు కూడా అవగాహనతో ఉండాలని కోరారు. పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం వల్ల వయస్సు తగ్గ ఎత్తు, బరువు పెరిగి ఆరోగ్య వంతంగా పిల్లలు ఉంటారని సూచించారు.

## మాస్టారు మాస్టారు వీడియో సాంగ్ షూటింగ్ ప్రారంభం

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** స్థానిక చినరావూరులోని శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ఉదయం మాస్టారు మాస్టారు అనే వీడియో సాంగ్ షూటింగ్ ప్రారంభం అయ్యింది. దర్శకుడు కనపర్తి రత్నాకర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని నటీ, నటులపై క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు.



డిస్ట్రింగ్ డ్రీమర్స్ బ్యానర్‌పై నిర్మాత ప్రవల్లిక కొండ్రు ఈ సాంగ్‌ను రూపొందిస్తున్నారు. కొరియోగ్రాఫర్ కిరణ్ కొండ్రు దర్శకత్వం వహిస్తున్నారు. హీరో, హీరోయిన్‌లుగా బబులు, చైత్ర, కావ్యాలు నటిస్తున్నారు. డిఒపిలుగా హృతిక్, అల్తాఫ్‌లు వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## ఏపికి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** 2023 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అన్యాయం జరుగుతుందని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం



ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో బడ్జెట్‌లోని లోటుపాట్లను సాంబశివుడు ప్రస్తావించారు. పెట్రోల్, డీజిల్ ధరలతో ప్రజలపై భారం మోపి వేల కోట్లు అప్పుతెచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రజలకు ఇన్‌కమ్ ట్యాక్సు రూ.3లక్షలకు మించితే 5శాతం, రూ.7లక్షలకు మించకూడదని షరతులు పెట్టారని, దీని వల్ల ప్రజలకు ఉపయోగం లేదన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ పాపారావు శేఖర్, పి.శివకుమార్, ప్రభాకర్, షేక్ మాబు, స్టీవెన్‌బాబు, శివన్నారాయణ, కృష్ణ, సుబ్బారావు, శ్రీను, వెంకటేష్, మల్లిఖార్జునరావు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో రక్తదాన శిబిరం

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం సతీమణి వసుంధర 63వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యశాల ప్రతినిధులు డాక్టర్ కె.శిరీష, బాబయ్య, ప్రశాంతి తదితర సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదాతల నుండి రక్తం సేకరించారు.



సంస్థలోని 80మంది కార్మికులు రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాలతో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు. 5వ తేది ఆదివారం శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.సిహెచ్ వాసుదేవుడు, కొత్త శ్రీనివాసరావు, కృష్ణకుమార్, హరికుమార్, శేషుకుమార్‌లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## వైభవంగా కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** స్థానిక షరాఫ్ బజారులోని శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం, శ్రీ తిరుచ్చి వాహన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు రెంపిచెర్ల శేషుకుమార్ నేతృత్వంలో యాగ్నికులు రఘురాం, వేదాంతం నాగ మారుతీలు నిర్వహించారు. తొలుత విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నిత్యహోమం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిపారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్‌బి శివ దంపతులు, నిఖిల్, శాండిల్య, దంపతులు, దాతలు గుడివాడ బాలకృష్ణ దంపతులు బస్సు లీలా ప్రసాదరావు, దంపతులు పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో అవుతూ శ్రీనివాసరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. శ్రీసీతారాముల కళ్యాణం నందు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం సభ్యులు ఆలపించిన భక్తి కీర్తనలు అందరిని అలరింప చేశాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేక అలంకారాలతో శోభామానంగా తీర్చిదిద్దారు.

## తారకరత్న కోలుకోవాలని కోరుతూ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

**చిలకలూరిపేట,పిబ్రవరి2,ప్రభాతవార్త:** టిడిపి నాయకుడు నందమూరి తారకరత్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పట్టణంలోని 12వ వార్డు పరిధిలో ఉన్న తూర్పు దళితవాడలో గల లూథరన్ చర్చిలో నియోజకవర్గ ఎస్‌సి సెల్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాస్టర్ పుల్లగూర అనిల్‌కుమార్ ఈ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి సెల్ నాయకులు మాట్లాడుతూ తారకరత్న త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో మనముందుకు రావాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ హోదాలలో ఉన్న ఎస్‌సి సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ రైతాంగ ద్రోహిగా ఎప్పుడు మిగిలిపోతారు

### సంక్షోభాన్ని నివారించే విధంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవు

**తెనాలి, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త :** వ్యవసాయంలో సంక్షోభాన్ని నివారించే విధంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు లేవని ములకా శివసాంబిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై గురువారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం ప్రతినిధులతో కలసి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల రుణమాఫీకి రూ.11లక్షల కోట్లను మంజూరు చేయగలిగింది, కానీ రైతుల సంక్షేమం కోసం నాలుగు లక్షల కోట్లను కేటాయించలేకపోవడం దుర్మార్గమన్నారు. బడ్జెట్ కేటాయింపులను పరిశీలిస్తే ఈ ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులు 28వేల కోట్లు, ఎరువుల సబ్సిడీలో రూ.50వేల కోట్లకు కోతలు విధించారన్నారు. అలాగే పంటల భీమా పథకానికి 12శాతం, ప్రదాన మంత్రి కిసాన్ యోజన పథకానికి 13శాతం కేటాయింపుల్లో తగ్గించారన్నారు. విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర క్రాప్, ఇన్సూరెన్స్‌కు కేటాయింపులు లేవన్నారు. కేవలం ఇది కార్పొరేట్ల బడ్జెట్ అని పేద, మధ్య తరగతికి ఏ మాత్రం ప్రయోజనం లేదని విమర్శించారు. కనీసం మద్దతు ధర గ్యారెంటీ కోసం రైతులు ఉద్యమిస్తున్న తరుణంలో బడ్జెట్లో ఆ ప్రస్తావన లేదని వాపోయారు. ప్రధాని మోదీ రైతాంగ ద్రోహిగా ఎపుడు మిగిలిపోతారన్నారు. ఈ సమావేశంలో ముద్దన సాంబశివరావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్‌వలి పాల్గొన్నారు.

## మౌలానా పఠాన్ అబ్దుల్ రెహమాన్ భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట,పిబ్రవరి2,ప్రభాతవార్త:** మదరసా జీనతుల్ ఖురాన్ అరబిక్ కాలేజి వ్యవస్థాపకులు మౌలానా పఠాన్ అబ్దుల్ రెహమాన్ భౌతికకాయానికి మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, షేక్ జమాల్‌భాష, షేక్



జరీనాసుల్తానా, పఠాన్ సమద్‌ఖాన్, కాటన్ రెహమాన్, టిడిపి ముస్లిం మైనారిటి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వైసిపి దుండగుల కాల్పులలో గాయపడి చికిత్సపొందుతున్న బాలకోటిరెడ్డిని పరామర్శ

**చిలకలూరిపేట,పిబ్రవరి2,ప్రభాతవార్త:** అధికార వైసిపికి చెందిన దుండగుల కాల్పులలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపిపి వెన్నా బాలకోటిరెడ్డిని గురువారం టిడిపి రాష్ట్ర ప్రతినిధి బృందం పరామర్శించారు. ఈ బృందంలో మాజీమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డిశ్రీనివాసరెడ్డి, మాజీ ఎంఎల్ఎ, మాజీవిప్ కూన రవికుమార్, నరసరావుపేట టిడిపి



ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, నల్లపాటి రాము, మన్నవ మోహనకృష్ణలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ40 సంవత్సరాలనుంచి టిడిపి కార్యకర్తగా ఉన్న వెన్నా బాలకోటిరెడ్డిపై 5వసారి హత్యాప్రయత్నం జరిగిందన్నారు. ఇన్నిసార్లు జరిగినా ప్రజలను రక్షించవలసిన పోలీసులు అధికారపార్టి తొత్తులుగా మారారని విమర్శించారు. ఇప్పటికైనా పోలీసులు పద్దతి మార్చుకొని నిందితులను అరెస్ట్‌చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమండ్‌చేశారు.

## గొరిజవోలులో గడపగడపకు మనప్రభుత్వం

### - మంత్రి విడదల రజిని

**నాదెండ్ల,పిబ్రవరి2,ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి గొరిజవోలు గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకలు, మహిళలు, యువకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా



గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ ఆ కార్యక్రమాలు తెలియచేసే బుక్‌లెట్స్‌ను మంత్రి విడదల రజిని అందచేశారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఈ కాలంలో ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్దిని తెలియచేసే పత్రాలను కూడా ఆ ఇంటి యజయానులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాలకు అండదండగా ఉంటున్న ముఖ్యమంత్రి జగనన్నకు రానున్న కాలంలో అండదండలుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, నాదెండ్ల మండల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్, ఎంపిపి తలతోటి రాణి, మండల వైసిపి నాయకులు, అధికారులు, మండల పరిధిలోని గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నష్టపోయిన మిర్చిపంట రైతుకు 50వేలు నష్టపరిహారం అందించాలి

### : ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టిడిపి రాష్ట్ర రైతు ప్రతినిధి బృందం

**చిలకలూరిపేట,పిబ్రవరి2,ప్రభాతవార్త:** అధికవర్షాలకు నష్టపోయన మిర్చిపంటను బొప్పూడి గ్రామపరిధిలోని పొలాలలో టిడిపి రాష్ట్ర ప్రతినిధి బృందం అయిన రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు



మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ వ్యవసాయశాఖమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మలరామానాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమల్లి రామకృష్ణరెడ్డి, మాజీ ఎంఎల్ఎ కూన రవికుమార్ తెలుగురైతు పల్నాడుజిల్లా అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్చిపంట కళ్లాలను, నల్లిపురుగువలన పాడైపోయిన మిర్చి పంటను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన మిర్చిరైతుకు ఎకరాకు 50వేలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమండ్‌చేశారు. వీరితో పాటు రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, తెలుగురైతు నాయకులు బొంతు శివసాంబిరెడ్డి, గొట్టిపాటి జనార్దనబాబు, కళ్లం రాజశేఖరరెడ్డి, బెల్లం గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు దెబ్బతిన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు

### ..ప్రభుత్వం వెంటనే అదుకోవాలి ..ఎకరాకు 50వేల నష్టపరిహారం అందించాలి

**యడ్లపాడు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మిరి, ప్రత్తి, మొక్క జోన్న పంటలు సాగుచేసిన రైతులు పూర్తిగా నష్టాలను చవిచూడటం జరిగిందని, మిర్చి వేసిన రైతుల పరిస్తితి మరింత దీనవస్తగా ఉందని, పెట్టుబడులు అధికంగావటం కారణంగా దిగుబడులు లేక అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని ప్రభుత్వం వెంటనే రైతులను అదుకోవాలని టీడీపీ స్టీరింగ్ కమి సభ్యులు డిమాండ్ చేస్తున్నామని కమిటీ సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలో దెబ్బతిన్న మిర్చి పంటను, కళ్ళాలలో అరబోసి మిరపకాలయను స్టీరింగ్ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు వివరిస్తూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాలను సారంగా దెబ్బతిన్న రైతాంగాన్ని భరోసా కల్పించటాని కి పర్యటించుతున్నామని, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెలుగు దేశం ప్రభుత్వమని, నేడు రైతులు పూర్తిగా నష్టాలను



చవిచూస్తున్నారని, గతంలో మా అధ్యక్షులు పొలాలను పరిశీలించుటకు వస్తున్నారని తెలుసుకొని వెంటనే ముందురోజే అఘమేఘాల మీద స్దానిక మంత్రి, జిల్లా కలెక్టర్ పర్యటించి రైతులకు భరోసా కల్పిస్దామని తెలిపి నేటి ఒక్కరికి నష్టపరిహారం అందజేయలేదని, కనీసం పంట నష్టపరిహారంకు సంబ ంధించి లెక్కలు కూడా వేయలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో మిర్చి 4.38లక్షలు వేసారని తెలుపుతున్నారని, మిర్చి పంట రైతుకు ఎంత అదాయం వస్తుందో అదేవిధంగా ప్రభుత్వానికి వస్తుందని, ఇది వాణిజ్యపంట కాబట్టి దీనిపై ప్రత్యేక దృష్టి చూపించవల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు ఎప్పటి కప్పుడు మంచి వంగడాలను అందజేయవల్సిన అవసరం ఉందని, రైతులు నష్టపోకుండా శాస్త్రవేత్తల ద్వారా వంగడాలను గుర్తించి అందజేయాలని, రైతులను నమ్మించి వారి ఓట్లు వేయించుకున్న మీరు వారిని పట్టించుకోవటం లేదని, ఇక్కడ సమీపంలోని కారుచోల గ్రామంలో మిర్చి రైతు గత నాలుగు రోజుల క్రితం అత్మహత్య చేసుకుంటే నేటికి ఎటువంటి నష్టపరిహారం అందజేయలేదని గుర్తుచేస్తున్నామన్నారు. దెబ్బతిన్న మిర్చి పంటలను, మిర్చి అరబోసిన కళ్లాలను పరిశీలించారు. కళ్లాలలో ఉన్న దెబ్బతిన్న మిర్చి కాయలను టీడీపీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్దాయి, నియోజక వర్గస్దాయి, మండల స్దాయి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అన్నంబొట్లవారిపాలెం హైస్కూల్‌లో అల్లూరి జయహే 93వ కార్యక్రమం

**చిలకలూరిపేట,పిబ్రవరి2,ప్రభాతవార్త:** పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అల్లూరి జయహే 93వ కార్యక్రమాన్ని గురువారం సిఆర్ కళాశాల విశ్రాంత



**అన్నంబొట్లవారిపాలెం హైస్కూల్‌లో అల్లూరి జయహే కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టి వెంకటనారాయణ**

ప్రిన్సిపల్, చిలకలూరిపేట రోటరిక ్లబ్ మాజీ అధ్యక్షుడు తోటకూర వేంకటనారాయణ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన విద్యార్దిని, విద్యార్దులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితచరిత్రను వారికి వివరించారు. ఆయనను ప్రతిఒక్క విద్యార్ది ఆదర ్శంగా తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ డైరక్టర్ దండా లక్ష్మినారాయణ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాల కారణంగా వ్యవసాయం అధోగతి పాలవుతుంది

### ..రైతుల పట్లప్రభుత్వం నిర్లక్ష్యం..రైతు భక్షక కేంద్రాలు అర్‌బీకేలు

**యడ్లపాడు(పల్నాడు జిల్లా) ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని, రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా మారాయని, నల్ల తామర, నల్లి, వైరస్ పురుగు కారణంగా రైతులు వేల కోట్లు మిర్చి రైతులు నష్టపోతున్నారని, దానిని గుర్తించి పరీక్షించవల్సిన వ్యవసాయ యూనివర్సిటీలు ఏమిచేస్తున్నాయని, నేడు వ్యవసాయ మంత్రులు ఇప్పటి వరకు రైతులను పరామర్శించలేదని చెపుతున్నారు. వీరు ఏమిచేస్తున్నారని, రాష్ట్రంలో 4.38లక్షలు మిర్చి వేసారని ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయని, ఎకరాకు రెండున్నర లక్షలు పెట్టుబడి పెడితే వారికి సుమారు రెండు లక్షలు మిగలాస్సిందిపోయి దాదాపు 4వేల కోట్లు పెట్టుబడి పోయిందని, దేశంలో రైతు అప్పు సగటు 74వేల 500 ఉంటే రాష్ట్రంలో 2.45లక్షల అప్పు ఎందుకు వచ్చిందని, రైతుల అత్మహత్యలు దేశంలో మూడవ స్దానంలో ఉంటే కర్ణాటక, మహారాష్ట్ర లాంటి పెద్ద పాపులేషన్ దానిని చూస్తే మనం అత్యహత్యలు పెరిగే దానిలో గ్రోత్‌లో రెండవ స్దానంలో ఉన్నామని, రైతులు బాదలు చెపుతుంటే వారికి ఎకరాకు 35క్వింటాలు దిగుబడి రావల్సి ఉంటే నేడు 7,10దిగుబడి వస్తుందని, గిట్టు బాటు ధరలేక ఇబ్బందులు పడుతున్నాడని, స్దానిక రైతు పోపూరి శివప్రసాదు తెలుపుతూ రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడని, వారి కుటుంబాలు ఏవిధంగా ముందుకు సాగాలని, వరి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, అక్వాకల్చర్ క్రాప్‌హాలిడే ప్రకటించారని, మిరప లాంటి తోటలు నేడు ఈ విధమైన పరిస్తితి ఉందని, నేడు ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యవసాయ శాఖ మూతపడిపోయిందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని, అందుకునే పార్టీ గత మూడు సంవత్సరాలు వ్యవసాయ రంగానికి ఎంతఖర్చు పెట్టావు అన్నదానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరటమైనదని, ఇప్పటి వరకు ఎవరూ చెప్పటం లేదని, రైతుల ఇబ్బందులు పరామర్శించటం లేదని, కోవిడ్ కారణంగా దేవుడి దయ వల్ల వర్షాలు పుష్కలంగా పడ్డాయని, దీని కారణంగా చెరువులు, రిజర్వాయిలు, నిండుగా ఉన్నాయని, అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు రైతుల పరిస్తితి తయారు అయ్యి ందని, రైతాంగం కుప్పకూలి పోయిందని, పురుగుల మందు అర్‌బీకెలలో దొరకనివి బయట కొనాల్సివస్తే వాటి ధరలు అధికంగా అమ్ముతున్నాయని, రైతులు పదిమందికి అన్నం పెట్టె రైతులు వారి కుటుంబాలకు అన్నం పెట్టలేని స్తితిలో ఉన్నాయని, మిర్చి రైతులకు కనీస నష్టపరిహారం 50వేలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షల ఎకరాలు ఇవ్వాలని డిమాండ్ చేసు ్దన్నామని తెలుగు దేశం పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు మాజీ మ ంత్రి సోమి రెడ్డి చంద్రమోహన రెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలంలో గురువారం టీడీపీ స్టీరింగ్ కమిటీ సభ్యులు మిర్చి పంటలను పరిశీలించి అనంతరం మీడియాతో ప్రసంగించారు. ఈసందర్భంగా సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నల్లమిల్లి రామకృష్టారెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, కూన రవికుమార్, తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన గత మూడున్నర సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగం అధోగతిపాలైందని, రైతులు పూర్తిగా నష్టాలు పాలయ్యారని, ఇటువంటి పరిస్తితులలో ఇటు సీఎమ్‌గాని మంత్రులు గాని రైతుల ఇబ్బందులపై సమీక్ష నిర్వహించి వారికి కనీస భరోసా ఇవ్వలేకపోతున్నారని, నేడు మిరప పంట నష్టపోయిందని, గులాబి పురుగుతో ప్రత్తిపంట, కత్తెర పురుగుతో మొక్కజోన్న పూర్తిగా తుడిచిపెట్టుకు పోయిందని, అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా



వారి స్వంత పనులపై బిజిబిజీగా ఉంటున్నారని, మొన్న జరిగిన సంక్రాంతి పండుగకు మాత్రం కోడిపందాలు, జూదాలపై రివ్యూ చేసారని, నిన్నటికి నిన్న అవినాష్ రెడ్డిపై సీబీఐ విచారణకు రావటంతో అఘమేఘాలపై ఢిల్లీ వెళ్లారని, కొల్లగొట్టె వాటిపై నిత్యం శ్రద్ధగా సమీక్షలు నిర్వహించే వారు వ్యవసాయం పై ఎందుకు సమీక్షనిర్వహించరని, నేడు రంగు రంగుల ప్రకటనలు అర్‌బీకెలు ఇస్తున్నారేగాని అక్కడ ఎటువంటి ఎరువులు లేవని, ఇకనైనా సీఎమ్ నిద్రలేచి రైతులకు కావల్సిన ఎరువులు, పురుగు మందులు సబ్సిడిపై ఇవ్వకపోతే రైతుల చేతులలో పరాభవం తప్పదని అన్నారు. రాష్ట్రానికి వస్తున్న అదాయం ఎంత ఖర్చు చేస్తున్నది ఎంత అనేది మీలెక్కల్లోనే చెపుతున్నారని, దీనిని ఏమిచేస్తున్నారని, గతంలో రుణమాఫీ చేసిన గత ప్రభుత్వం చేసిందని, అన్ని రకాల పరికరాలకు, ఎరువులకు సబ్సిడి రైతులకు అందజేసామని, నేడు అపరిస్తితి ఏదని, వ్యసాయాదారిత రాష్ట్రం మనదని, వ్యవసాయం పైనే జీడిపి గ్రోత్ రేటు పెరగాలని, వారి స్వప్రయోజనాలకోసం ఢిల్లీ పోతారేగాని రాష్ట్ర పరిస్తితి పట్టించుకోరని, సీబీఐ కేసులు రాగానే మూడు రాజధానులు అంటారని, ప్రజలను తప్పుదోవ పట్టించుతున్నారని, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశాలను సారంగా దెబ్బతిన్న రైతాంగాన్ని భరోసా కల్పించటానికి పర్యటించుతున్నామని, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెలుగు దేశం ప్రభుత్వమని, నేడు రైతులు పూర్తిగా నష్టాలను చవిచూస్తున్నారని, గతంలో మా అధ్యక్షులు పొలాలను పరిశీలించుటకు వస్తున్నారని తెలుసుకొని వెంటనే ముందురోజే అఘమేఘాల మీద స్దానిక మంత్రి, జిల్లా కలెక్టర్ పర్యటించి రైతులకు భరోసా కల్పిస్దామని తెలిపి నేటి ఒక్కరికి నష్టపరిహారం అందజేయలేదని, కనీసం పంట నష్టపరిహారంకు సంబ ంధించి లెక్కలు కూడా వేయలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం రాష్ట్రంలో మిర్చి 4.38లక్షలు వేసారని తెలుపుతున్నారని, మిర్చి పంట రైతుకు ఎంత అదాయం వస్తుందో అదేవిధంగా ప్రభుత్వానికి వస్తుందని, ఇది వాణిజ్యపంట కాబట్టి దీనిపై ప్రత్యేక దృష్టి చూపించవల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు ఎప్పటి కప్పుడు మంచి వంగడాలను అందజేయవల్సిన అవసరం ఉందని, రైతులు నష్టపోకుండా శాస్త్రవేత్తల ద్వారా వంగడాలను గుర్తించి అందజేయాలని, రైతులను నమ్మించి వారి ఓట్లు వేయించుకున్న మీరు వారిని పట్టించుకోవటం లేదని, ఇక్కడ సమీపంలోని కారుచోల గ్రామంలో మిర్చి రైతు గత నాలుగు రోజుల క్రితం అత్మహత్య చేసుకుంటే నేటికి ఎటువంటి నష్టపరిహారం అందజేయలేదని గుర్తుచేస్తున్నామన్నారు. దెబ్బతిన్న మిర్చి పంటలను, మిర్చి అరబోసిన కళ్లాలను పరిశీలించారు. కళ్లాలలో ఉన్న దెబ్బతిన్న మిర్చి కాయలను టీడీపీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్దాయి, నియోజక వర్గస్దాయి, మండల స్దాయి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# రోడ్డుపైవెళుతున్న కారుపై బోల్తాపడిన కాంక్రీట్ వాహనం కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే మృతి

**బెంగళూరు, ఫిబ్రవరి 2:** కాంక్రీట్‌మిక్సర్ లారీ ఒకటి అదుపు తప్పి అటుగా వెళుతున్న కారుపై బోల్తాపడటంతో కారులో ప్రయాణిస్తున్న తల్లీకూతుళ్లు



ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. బెంగళూరులోని బన్నేరుఘట్టవద్ద జరిగిన ఈప్రమాదంలో కూతురును స్కూల్‌వద్ద దింపేందుకు తల్లికారులో వెళుతుండగా ఈఘటన సంభవించింది. ట్రక్కు యజమానిని గుర్తించి నోలీసులు ఆతడిని పట్టుకునేందుకు తీవ్రంగా వెతుకుతున్నారు. బళ్లారికి చెందిన సునీల్‌కుమార్,గాయత్రికుటుంబం బెంగళూరులో నివసిస్తున్నది. వీరి కుమార్తె కుమారుడు స్థానిక పాఠశాలలో చదువుతున్నారు. తండ్రే వీరిని నిత్యం స్కూలువద్ద దింపేవాడు. అయితే ఆఫీస్‌లో మీడింగ్ ఉండటంతో ఆపనిని భార్య గాయత్రికి అప్పగించాడు. కుమారుడు తన తల్లి ఇంటికి వెళ్లడంతో కూతురు సమతతోగాయత్రికారులో బయలుదేరింది. పాఠశాలకు చేరుతుండగా ఎదురుగా వస్తున్న సిమెంట్ మిక్సర్ లారీ అకస్మాత్తుగా వీరికారుపై బోల్తాపడింది. కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే విగత జీవులుగా మారారు.

వీరి మృతదేహాలు కారులో ఇరుక్కుపోవడంతో నాలుగు మొబైల్‌క్రేన్లసాయంతో వారిని బయటకు తీసారు. పోస్టుమార్టం నిమితం వారి మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకని అక్కడకు వచ్చిన మృతురాలిభర్త సునీల్‌కుమార్ భార్య కుమార్తె మృతదేహాలనుచూసి బోరున విలపించారు. తమ పదినెలల కొడుకును అత్త ఇంట్లో వదిలేయడం వల్ల బతికిపోయాడని సునీల్ చెప్పడం అక్కడున్నవారిని కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న లారీ యజమానికోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

# పార్లమెంటుకు అదానీ పంచాయితీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ వ్యాపారాల్లో అవకతవకలు ఉన్నాయంటూ వచ్చిన నివేదికను అస్త్రంగా మలుచుకునే పనిలో విపక్షాలు ఉన్నాయి. దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్చ జరపాల్సిందేనని పట్టుబడుతున్నాయి. అసలు వ్యవహారం ఇంత హాట్‌గా మారినప్పటికీ కేంద్రం నిమ్మకు నీరు పెట్టినట్లు ఉండడం వివాదానికి కారణంగా మారుతోంది. అదానీ విషయంలో విపక్షాలు స్పీడు పెంచాయి. హిండెన్ బెర్గ్ నివేదిక వ్యవహారంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, డిఎంకె, శివసేన, జెడియూ, ఎన్సీపీ, వామపక్షాలు సహా 13 పార్టీలు గురువారం సమావేశమయ్యాయి. పార్లమెంటులో ఈ వ్యవహారంపై ఎట్టి పరిస్థితుల్లో చర్చకు పట్టుపట్టాల్సిందేనని వారు నిర్ణయించారు. దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్ల డబ్బు అదానీ గ్రూప్ కంపెనీల పతనం వల్ల నష్టపోతున్నట్లు వారు భావిస్తున్నారు. పార్లమెంట్ సమావేశం ప్రారంభం కాగానే విపక్షాలన్నీ ఒకే గొంతుకతో అదానీ అంశంపై చర్చకు డిమాండ్ చేశాయి. దీంతో లోక్‌సభ కార్యకలాపాలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయడం జరిగింది. దీనికి ముందు కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖడ్గే నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎస్పీ నేత రామ్ గోపాల్ యాదవ్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది సహా పలువురు ఎంపీలు పాల్గొన్నారు. చర్చకు అనుమతించకుండా, సభను వాయిదా వేయడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దీంతో ఈ పోరాటాన్ని పార్లమెంట్ నుంచి వీధుల్లోకి తీసుకెళ్లాలని విపక్షాల కూటమి నిర్ణయించింది. ఈ క్రమంలో వారు విజయ్ చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. ఇది దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణమని, దీనిపై విచారణ జరగాల్సిందేనని కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖడ్గే అన్నారు. కష్టపడి సంపాదించిన ప్రజల డబ్బు మునిగిపోయే ప్రమాదం ఏర్పడిందని విపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన అంశమని, దీనిపై వెంటనే చర్చించాల్సిన అవసరం ఉందని వారు పట్టుబడుతున్నారు. అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి వల్ల సామాన్యులు పెద్దఎత్తున మునిగిపోయే ప్రమాదముందని తెలిపారు. ముఖ్యంగా అదానీ కంపెనీల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసి పెట్టుబడులు మునిగిపోయే ప్రమాదం ఉందని, అదే జరిగితే చిన్న ఇన్వెస్టర్లకు పెద్ద షాక్ తగులుతుందని వారు అంటున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 128, మృతి ఒకరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,023

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 128 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,023కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,519 మంది కోలుకోగా 1763 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,741కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,158కి చేరగా,79,88,666 మంది వరకు కోలుకున్నారు. 1,48,421 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,753కి చేరింది. అందులో 67,56,975మంది కోలుకున్నారు. 71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,942 చేరింది. అందులో 40,32,500 మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,663కి చేరింది. అందులో 35,56,580 మంది కోలుకున్నారు.

# అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహం కోసం నేపాల్ నుంచి శిలలు

**లక్నో, ఫిబ్రవరి 2:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరాముడి ఆలయం సిద్ధమవుతోంది. గుడి నిర్మాణానికి కావాల్సిన శిలల్ని ఎన్నో యేళ్ల కిందటే తెచ్చిపెట్టారు. వాటితో ఆలయ నిర్మాణం నిరాటంకంగా కొనసాగుతోంది. తాజాగా రాముడి విగ్రహాన్ని తయారు చేయడం కోసం నేపాల్ నుంచి



అరుదైన శాలిగ్రామ్ శిలాఖండాలను తెప్పించారు. కాళీ గండకీ నది నుంచి సేకరించిన 30 టన్నుల బరువున్న శిలల్ని ట్రక్కుల్లో నేపాల్‌లోని జనక్ పూర్ నుంచి అయోధ్యకు గురువారం తీసుకొచ్చారు. వాటికి పూజారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. శిలల్ని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలుచేశారు. రెండు భారీ శిలల్లో ఒకరు 18 టన్నులు, మరొకటి 12 టన్నుల బరువు ఉన్నాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. విగ్రహాల తయారీ విషయంలో వాటికి సాంకేతికంగా, శాస్త్రీయంగా అనుమతి వచ్చినట్లు తెలిపారు. శాలిగ్రామ్ శిలలను తరలించే విషయంలో నేపాల్ మాజీ ఉప ప్రధాని బిమలేంద్ర సహకారం అందించారు. సీతమ్మ వారి జన్మస్థలంగా భావించే జనక్ పూర్‌లోనే బిమలేంద్ర పుట్టారు. నేపాల్‌లో కాళీ గండకీ అనే జలపాతం ఉంది. ఇది దామోదర్ కుండ్ నుంచి ఉద్భవించి, నదిగా మారుతుంది. గణేశ్వర్ ధామ్ గండ్కీకి ఉత్తరాన 85 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రెండు శిలల్ని అక్కడి నుంచి తీసుకువచ్చారు. ఈ ప్రదేశం సముద్రమట్టానికి 6వేల అడుగుల ఎత్తులో ఉంది. రెండు బండరాళ్ల దాదాపు 30 టన్నులకుపైగా బరువు ఉంటాయి" అని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. కేవలం కాళీ గండకీ నదీ తీరంలో దొరికే ఈ పవిత్రమైన శిలల్ని రాముడి విగ్రహాల తయారీలో వాడుతారని తెలుస్తోంది. వచ్చే యేడాది సంక్రాంతి నాటికి అయోధ్యలో రాముడి విగ్రహం తయారీ పూర్తి కావచ్చని చెబుతున్నారు. ఈ శాలిగ్రామ్ శిలలతోనే సీతమ్మ వారి విగ్రహం కూడా తయారు చేయనున్నట్లు అయోధ్య వర్గాలు వెల్లడించాయి.

# భర్తకు ముస్లిం మహిళ విడాకులు మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు

**చెన్నై, ఫిబ్రవరి 2:** ముస్లిం మహిళల విడాకుల వ్యవహారంలో మద్రాస్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. షరియత్ కౌన్సిల్ వంటి ప్రైవేట్ సంస్థలకు బదులుగా కుటుంబ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ద్వారా ముస్లిం మహిళల ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకునే హక్కును ఉపయోగించుకోవచ్చని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. ఖులా అనేది ఇస్లాంలో ఓ మహిళ తన భర్తకు విడాకులు ఇచ్చే ఓ ప్రక్రియ. వివాహం సమయంలో భర్త నుంచి పొందిన కట్నం లేదంటే మరిదేన్నయినా కానీ తిరిగి ఇవ్వడం ద్వారా, లేదంటే ఇవ్వకుండా కూడా ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకోవచ్చు. అయితే ఇందుకు జీవిత భాగస్వామి కానీ, ఖాదీ కాని అంగీకరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారికి ఖులా ధృవీకరణ పత్రాన్ని అందిస్తారు. ఇంకా సింపుల్‌గా చెప్పాలంటే ఇది తలాక్‌కు మరో రూపం. తలాక్‌లో భర్త భార్యకు చెబితే ఖులాలో భార్య భర్తకు చెబుతుందన్నమాట. అయితే ఈ ఖులా కోసం ప్రైవేట్ సంస్థలను ఆశ్రయించకుండా నేరుగా కోర్టును ఆశ్రయించడం ద్వారా కూడా ముస్లిం మహిళ భర్త నుంచి విడాకులు పొందవచ్చని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రైవేటు సంస్థలు కోర్టులు కావని, వివాదాలను పరిష్కరించే మధ్యవర్తులను కానీ కావని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానాలు గతంలో ఇలాంటి వాటిపై విరుచుకుపడిన విషయాన్ని ఈ సందర్భంగా కోర్టు గుర్తు చేసింది. కాబట్టి కుటుంబ న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా చట్టబద్ధంగా విడాకులు పొందవచ్చని పేర్కొంది. ప్రైవేటు సంస్థలు అందించే ఖులా సర్టిఫికెట్లకు ఇకపై విలువ ఉండదని జస్టిస్ సి.శరవణన్ స్పష్టం చేశారు. ఖులా సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ ఓ వ్యక్తి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన కోర్టు ఈ మేరకు తీర్పు చెప్పింది. అందులో భాగంగా 2017లో తమిళనాడులోని తౌహీద్ జామత్ జారీ చేసిన ఖులా సర్టిఫికెట్‌ను కోర్టు రద్దు చేసింది. ఇక, తాజా కేసు విషయానికి వస్తే ఈ జంటకు 2013లో వివాహమైంది. 2015లో వీరికి మగబిడ్డ జన్మించాడు. ఆ తర్వాత మనస్పర్ధల కారణంగా 2016లో భార్య పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. అనంతరం 2017లో ఖులా సర్టిఫికెట్ తీసుకుంది. దీనిపై అతడు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అతడికి అనుకూలంగా తీర్పు చెప్పింది.

# డ్రాప్‌బాక్స్ విధానంలోనే వీసా రెన్యువల్ దరఖాస్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అమెరికా వీసాలను రెన్యువల్‌కోసందరఖాస్తుచేసుకునే అభ్యర్థులు తమతమ పూర్తి వివరాలనుడ్రాప్‌బాక్స్‌ద్వారానే దాఖలుచేయాలనిమెరికా కాన్సులేట్ కార్యాలయం ప్రకటించింది. వీసా రెన్యువల్ విజ్ఞప్తులను ఇకపై ఇమెయిల్ వంటి వాటిపై అనుమతించడంలేదని స్పష్టంచేసింది. ముంబయిలోని అమెరికాకాన్సులర్ చీఫ్ జాన్ బాల్లార్డ్ మాట్లాడుతూ భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు అన్నింట్లోను 2023 సంవత్సరానికిగాను విద్యార్థులనుంచి రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అమెరికా దౌత్యకార్యాలయాలకు కేవలం 1.25 లక్షల విద్యార్థి వీసాలు ఆమోదించగలమని స్పష్టంచేసారు. 2022లో అందరికీ అందాయన్నారు. ఇక 2023 సంవత్సరానికిసైతం మరింతగా విద్యార్థులు దరఖాస్తులుచేసుకునే అవకాశం ఉందని అందువల్ల మరింతగా వెసులుబాటు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే రెన్యువల్ వీసాలకోసం వచ్చే అభ్యర్థులు మాత్రం డ్రాప్‌బాక్స్ విధానాన్ని అనుసరించాలని ఇమెయిల్స్ ఇతర వ్యవస్థలను అనుమతించడంలేదని జాన్ బల్లార్డ్ స్పష్టంచేసారు.


# నాతండ్రి తర్వాత అంతటివారు కెసిఆర్ నాకు అన్నింటా ఆయనే మార్గదర్శి: మాజీ సిఎం కుమారస్వామి



**బెంగళూరు, ఫిబ్రవరి 2:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి హాజరుకాకపోవడం అందరిలో అనేక అనుమానాలను రేకెత్తించింది. ఇద్దరిమధ్య గ్యాప్ వచ్చిందన్న ప్రచారంజరిగింది. ఈవార్తలపై తాజాగా మాజీసిఎం కుమారస్వామి స్పందించారు. తన తండ్రి దేవెగౌడ తర్వాత తనకు అంతటి మార్గదర్శి కేసిఆరేనని చెప్పారు. కర్ణాటక రాయచూర్‌లోజరిగిన పంచరత్న యాత్రలో నారాయణపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డితో కలిసి కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంతో తెలంగాణలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు లభిస్తోందని చెప్పారు. కర్ణాటకలో తాము అధికారంలోకి వస్తే కెసిఆర్‌స్ఫూర్తితోపథకాలను అమలుచేస్తామని తెలిపారు. మరోవైపు ఈనెల 17న తెలంగాణ రాష్ట్రసచివాలయం ప్రారంభంరోజున బిఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహిస్తోంది. ఈసభకు తమిళనాడు, జార్ఖండ్ రాష్ట్రాల సిఎంలు స్టాలిన్, హేమంత్‌సోరెన్‌లతోపాటు మరికొందరు హాజరుకానున్నారు. ఈ సభకు కుమారస్వామి, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్, జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్, బిఆర్ అంబేద్కర్‌మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ తదితరులు హాజరవుతారని చెపుతున్నారు.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్!

**తెహ్రాన్, ఫిబ్రవరి 2:** ఇరాన్‌లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగారం భవనంపై ఓ భారీ పేలుడు చోటు చేసుకుంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్షహర్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి? ఎవరు చేశారు? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిదంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఎ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్‌పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయిద్ ఇర్వానీ పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకునే హక్కు తమకు ఉందని ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్‌హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపడం, వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది. ఈ



క్రమంలో ఇస్ఫహాన్‌లోని క్షిపణి కేంద్రాన్ని ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఇస్ఫహాన్‌లోని ఆయుధ కేంద్రంపై దాడికి మూడు డ్రోన్లు రాగా వీటిల్లో రెండింటిని కూల్చివేశామని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. క్వాడ్ కాప్టర్లకు బాంబులెట్స్‌ను అమర్చి దాడి చేసినట్లు పేర్కొన్నారు. వీటిని రిమోట్ సాయంతో స్వల్పదూరం నుంచి మాత్రమే ఆపరేట్ చేయవచ్చు. కొన్ని వాణిజ్య శ్రేణి క్వాడ్‌కాప్టర్ శకలాలను కూడా ఇరాన్ టీవీలో ప్రసారం చేసింది. 2021లో ఇరాన్ సెంట్రిఫ్యూజ్ తయారీ కేంద్రంపై, 2022లో మిలిటరీ డ్రోన్ తయారీ కేంద్రంపై ఇటువంటి డ్రోన్లే దాడి చేసినట్లు టైమ్స్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. కానీ ఆ ఆయుధ స్థావరంపై మూడు నుంచి నాలుగు పేలుళ్ల చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారని లండన్‌లోని ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అంటే భారీ నష్టమే జరిగే అవకాశం ఉంది. ఈ దాడి వెనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధకోణం కూడా ఉందని పశ్చిమ దేశాల పత్రికలు కథనాలు వెలువరించాయి. ఇరాన్ నుంచి అందిన చౌకబారు షహీన్ డ్రోన్లతో మాస్కో దళాలు ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్నాయి. తాజాగా ఇరాన్ నుంచి చౌకబారు క్షిపణులు కూడా కొనుగోలు చేయాలని రష్యా యత్నిస్తున్నట్లు అమెరికా ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సాయంతో క్షిపణి కేంద్రంపై అమెరికానే దాడి చేయించిందనే ప్రచారం ఉంది. ఈ దాడి సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉండటం గమనార్హం. అంతేకాదు ఇరాన్ అణు ఒప్పందంపై ఆశలు కూడా మెల్లగా ఆవిరైపోతున్నాయి. ఈ సమయంలో జరిగే ఈ దాడులకు ఇరాన్ స్పందించి, పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చడమో లేదా అమెరికా, ఐరోపా దేశాలతో అణుఒప్పందం చర్చలను కొనసాగించడమో తేల్చుకోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ మాజీ అధికారి గ్రీన్ బెర్గ్ రేడియో ఫ్రీ యూరప్ రేడియో లిబర్టీ పత్రికకు చెప్పారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం తమిళనాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు, స్కూళ్లు, కాలేజీలు క్లోజ్

**చెన్నై, ఫిబ్రవరి 2:** శీతాకాలం ముగిసి వేసవికాలం ప్రారంభమయ్యే సమయం ఇది. కానీ తమిళనాడులోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షం జనజీవనాన్ని యస్తవ్యస్థంగా మార్చింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులోని నాగపట్నం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నాగపట్నం, తిరువరూర్ జిల్లాల్లో అధికారులు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. కాగా నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంకలోని బట్టికలోవాకు 60 కిలోమీటర్ల దూరంలో, తమిళనాడులోని కరైకల్‌కు 400 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం కేంద్రీకృతమైన ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది గురువారం తీరందాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే చెన్నై సహా తీర ప్రాంతాల్లోని 10 జిల్లాలకు అలెర్ట్ ప్రకటించారు అధికారులు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రామేశ్వరం పాంబన్ వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. ఇప్పటికే నాగపట్నంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈశాన్య ఆనుకుని ఉన్న తూర్పు భారతదేశం మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాయువ్య భారతదేశంలో చలిగాలులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచంలో 67.54కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు 67.65 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. చిన్నదేశాల్లో వేరియంట్లు, ఉపవేరియంట్ల మాటున హటాత్తుగా ప్రజలకు సోకుతున్న మహమ్మారి వైరస్‌కు ఇప్పటికీ ప్రపంచం ఆందోళన చెందుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 67.54కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.65 లక్షలమంది చనిపోయారు. మరో 42వేలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.05 లక్షలమందిచనిపోయారు. మరో 6544 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.34 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.98 లక్షలమంది చనిపోయారు. మరో 8591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.29 లక్షలమంది చనిపోయారు. మరో 15,937 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 67.72 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,242 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,06,156 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయితే వారిలో 2,58,520 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,580 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి 25,233 మందిమృత్యువాతపడ్డారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,355 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

## 5 డాలర్ల కరెన్సీ నోటుపై క్వీన్ ఎలిజబెత్ ఫోటో తొలగిస్తాం: ఆస్ట్రేలియా

**వైన్నా, ఫిబ్రవరి 2:** క్విన్ ఎలిజబెత్ 2 ఫోటోని తమ కరెన్సీ నోటు నుంచి తొలగించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 5 డాలర్ల నోటు నుంచి క్వీన్ ఫోటోను తీసివేసి, స్వదేశీ సంస్కృతి, చరిత్రలు ప్రతిబింబించేలా, గౌరవించేలా కొత్త డిజైన్‌ను రూపొందించనున్నట్లు ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు



గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 5 డాలర్ల నోటకు ఒకవైపు క్వీన్ ఎలిజబెత్ 2 ఫోటో, మరోవైపు ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనం ఉంటాయి. తాజా మార్పుల్లో భాగంగా ఎలిజబెత్ ఫోటోను మాత్రమే తొలగించి, పార్లమెంట్ భవనాన్ని కొనసాగిస్తామని ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. బ్రిటన్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా ఇతర 12 కామన్వెల్త్ దేశాలకు అధిపతిగా క్వీన్ ఎలిజబెత్ ఉండేవారు. ఈ అంశంపై ఆస్ట్రేలియాలో 1999లో రెఫరెండం నిర్వహించగా, ప్రజలు రాజ్యాంగ అధినేతగా క్వీన్ ఉండాలని తీర్పునిచ్చారు. గతేడాది సెప్టెంబర్‌లో క్వీన్ ఎలిజబెత్ చనిపోయారు. దీంతో ఆస్ట్రేలియాలో రాజ్యాధినేత భవిష్యత్తు గురించి చర్చకు దారితీసింది. ప్రస్తుతం రాజ్యాంగ అధినేతగా క్వీన్ కుమారుడు చార్లెస్ 3 ఉన్నారు. కొత్త కరెన్సీ నోటు రూపకల్పన విషయంలో స్వదేశీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతామన్నారు.

# కేరళ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్‌కు విముక్తి 28 నెలల తర్వాత జైలు నుంచి బయటకు

**తిరువనంతపురం, ఫిబ్రవరి 2:** కేరళకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్ ఎట్టకేలకు యుపి జైలు నుంచి విడుదలయ్యారు. యుపిలోని హత్రాస్‌లో రేప్, హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని కలిసేందుకు వెళ్తున్న సమయంలో యోగి సర్కార్ అరెస్టు చేసిన ఆయన ఇన్నాళ్లూ జైల్లోనే ఉన్నారు. ఆయనపై అభియోగాల్ని కోర్టులు పలుమార్లు తప్పుబట్టాయి. ఎట్టకేలకు ఆయనకు బెయిల్ లభించినా వెంటనే విడుదల చేయలేదు. ఎట్టకేలకు ఆయనకు విముక్కి లభించింది. 2020 అక్టోబర్‌లో యుపిలోని హత్రాస్‌లో ఓ దళిత యువతిని రేప్ చేసిన కొందరు, ఆ తర్వాత ఆమెను కుటుంబసభ్యులు అడ్డుపడుతున్నా పట్టించుకోకుండా తగులబెట్టారు. దీన్ని కప్పిపుచ్చేందుకు యుపి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉంటున్న కేరళ జర్నలిస్టు యూనియన్ నేత సిద్ధిక్ కప్పన్ వెంటనే హత్రాస్‌కు బయలుదేరారు.



దీంతో విషయం తెలిసిన యుపి పోలీసులు ఆయన్ను అడ్డుకుని అరెస్టు చేశారు. అంతేకాకుండా ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద పలు కేసులు నమోదు చేశారు. ఆయనకు తీవ్రవాదుల నుంచి నిధులు అందుతున్నట్లు ఆరోపించారు. చివరికి ఈ ఆరోపణలేవీ కోర్టుల్లో నిలబడలేదు. తాజాగా సిద్ధిక్ కప్పన్‌కు బెయిల్ లభించడంతో 28 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన యుపిలోని లక్నో జైలు నుంచి విడుదలయ్యారు.

## మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం - మమతా బెనర్జీపై విశ్వభారతి యూనివర్సిటీ విమర్శలు

**కోల్‌కతా, ఫిబ్రవరి 2:** పశ్చిమబెంగాల్‌లో విశ్వభారతి యూనివర్సిటీ భూ వివాదం ముదురుతోంది. వర్సిటీ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుపత్రాలను నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్‌కు పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అందించడం విమర్శలకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే మమతపై విశ్వభారతి యూనివర్సిటీ తీవ్ర విమర్శలు చేసింది. విశ్వభారతి ఓ సెంట్రల్ యూనివర్సిటీ. మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం. ఎందుకంటే మేం ప్రధాన మంత్రి మార్గదర్శకంలో ఉన్నాం అని ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రకటనపై విశ్వభారతి అధికారి ప్రతినిధి మహువా బెనర్జీ సంతకం ఉంది. చెవులతో చూడటం ఆపేసి మెదడును ఉపయోగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ అభిమాన శిష్యుడు ప్రస్తుతం జైలులో మగ్గుతున్నాడు అని పేర్కొంది.

# వైద్య రంగానికి ప్రాణం పోసిన ముఖ్యమంత్రి

- తాడేపల్లి గూడెంలో త్వరలో చిల్డ్రన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగానికి వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రాణం పోసారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం 26వ వార్డులో నూతనంగా నిర్మించిన వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన సభలో మంత్రి కొట్టు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో వైద్య రంగం నిర్వీర్యం అయిపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి ప్రాణం పోసారని చెప్పారు. విద్య,వైద్య రంగాల్లో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. నాడు-నేడు లో ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మది నుంచి వచ్చిన ఆరోగ్యశ్రీ ఆలోచన ప్రపంచంలోనే గుర్తింపు తీసు కువచ్చిందన్నారు. పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే మహత్తరమైన ఆలోచనను ఆనాడు రాజశేఖర్ రెడ్డి చేశారన్నారు. దానిని నేడు ముఖ్యమంత్రి జగన్ మరింత సమర్ధవంతంగా అమలు చేస్తూ పేదవాడికి ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని మంత్రి కొట్టు చెప్పారు. కరోనా వచ్చే నాటికి రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం 2800 ఆక్సిజన్ బెడ్లు మాత్రమే ఉండేవని, వాటిని నేడు సిఎం జగన్ 33 వేలకు పెంచారని చెప్పారు. ప్రతీ ఆసుపత్రి లోనూ ఆక్సిజన్ జనరేటర్లు, సెంట్రల్ ఆక్సిజన్ సప్లయి సిస్టమ్ వంటివి ప్రవేశపెట్టారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు వంటివి మాత్రమే కాకుండా ప్రతీ గ్రామంలోనూ వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటయిందని, పాలకొల్లు వద్ద మరొక ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాబోతుందన్నారు. వైద్య రంగంలో పెద్ద ఎత్తున వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టడం జరిగిందన్నారు.

తాడేపల్లిగూడెంలో గతంలో 30 పడకలు ఉండే ఆసుపత్రిని నేడు 130 పడకలకు పెంచుకోవడంతో పాటు సీమాంక్, ఎ.ఆర్.టి. సెంటర్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలో తాడేపల్లిగూడెంలో సూపర్ స్పెషాలిటీ చిల్డ్రన్స్ హాస్పటల్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి కొట్టు వెల్లడించారు. రాయలసీమకు తిరుపతిలో, ఉత్తరాంధ్రలో, సెంట్రల్ ఆంధ్రకు తాడేపల్లిగూడెంలో మళ్లీ స్పెషాలిటీ చిల్డ్రన్స్ హాస్పటల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ అంగీకరించారని, త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందన్నారు. ప్రతీ ఇంటికీ ప్రభుత్వ వైద్య సేవలు అందేలా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కూడా ముఖ్యమంత్రి తీసుకువచ్చారన్నారు. తొలుత అర్బన్ హెల్త్ సెంటర్ ను మంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ సభలో డియంహెచ్ఓ డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఇమ్యునైజేషన్ ఆఫీసర్, మునిసిపల్ కమిషన్ బి.బాలస్వామి, హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ఆశాలత, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి, మాజీ జడ్పీటీసీ ముప్పిడి సంపత్‌కుమార్, మునిసిపల్ ఇంజినీర్ మురళి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సున్నా!

- నిధుల సాధనలో వైఫల్యం చెందిన జగన్ సర్కార్

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు





**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 2 ప్రభాతవార్త:** బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు జరపకుండా నిధుల విషయంలో సున్నా చుట్టేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మండిపడ్డారు.గురువారం స్థానిక యశోదనగర్‌లోని ఎంబి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ కేంద్రం నుండి నిధులు ఇవ్వలేదని,పోలవరం,అమరావతిల నిర్మాణానికి నిధుల సాధనలో జగన్ సర్కాల్ పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.విభజన చట్టాలు ఆమోదించి పదేళ్లవుతున్నా కేంద్ర బడ్జెట్‌లో హామీల ప్రస్తావన కానీ,నిధుల కేటాయింపులు కానీ జరగలేదు. 22 మంది వైసిపి ఎంపిలు ఉండి ఏం లాభమని ప్రశ్నించారు.అక్కడేమో ఎంపిలు నిరాశా బడ్జెట్ అంటారు.ఇక్కడేమో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బ్రహ్మాండం అంటారు.ఇదెక్కడి చోద్యమో అర్థం కావడం లేదన్నారు.పోలవరం నిర్వాసితులకు 35 వేల కోట్ల రూ॥లు ఇవ్వాల్సి ఉన్నా,కేంద్రం తన బాధ్యత కాదని చేతులెత్తేయడం దారుణమన్నారు.తమకు హక్కుగా రావాల్సిన వాటిని సైతం గట్టిగా అడగలేకపోతున్నారు.కేంద్రాన్ని చూస్తే మీకెందుకు ఇంత భయమని వైసిపి, టిడిపి,జనసేన పార్టీలను ప్రశ్నించారు.రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ప్రకటించిన బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమగ్రంగా ఉందని చంద్రబాబునాయుడు కితాబివ్వడం పట్ల రాష్ట్ర ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు.సరిహద్దు రాష్ట్రమైన కర్ణాటకకు బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు జరిగి,పక్కనున్న ఏపికి సున్నా చుట్టడం వివక్ష కాదా అని ప్రశ్నించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు అన్ని పార్టీలు కలిసి కేంద్రంపై కలిసి పోరాడాలని,అందుకోసం వామపక్షలు సైతం సమాయత్తమవుతున్నాయని తెలిపారు.పెరిగిన ధరలకు వ్యతిరేంగా సిపిఎం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఈనెల 22 నుండి 28 వరకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు.విశాఖ ఉక్కుపై కేంద్ర బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన జరగలేదన్నారు.సోలార్ పవర్ ప్రాజెక్టు పేరుతో ఆదానీకి 75 వేల ఎకరాలను రైతుల నుండి ప్రభుత్వమే దగ్గరుండి ఇప్పిస్తోందన్నారు.ఎకరాకు 30 వేలు చెల్లించి లక్షల కోట్లు లాభాలు గడించేందుకు అదానీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంలో గోల్‌మాల్ జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,కావున అదానీకి ఇచ్చిన లీజును తక్షణం రద్దు చేయాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మూలం రమేష్,జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,కార్యదర్శి వర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య పాల్గొన్నారు.

# కర్ణాటక ఆర్టీసితో ఏపిఎస్ఆర్టీసీ ఇంటర్ స్టేట్ ఒప్పందం

- బస్సు సర్వీసులు పెంచాలని నిర్ణయం
- ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

సచివాలయం. ఫిబ్రవరి 2. ప్రభాతవార్త. కెఎస్ఆర్టీసీతో ఏపిఎస్ఆర్టీసీ ఇంటర్ స్టేట్ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రయాణికుల అవసరాలు, ఆలోచనలకు అనుగుణంగా ఏపీ నుండి పొరుగు రాష్ట్రమైన కర్ణాటకకు బస్సు సర్వీసులు పెంచాలని నిర్ణయించినట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. గురువారం విజయవాడలోని ఆర్టీసీ హౌస్ ప్రధాన కన్వరెన్స్ హాల్‌లో ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, కెఎస్ఆర్టీసీ ఎండి వి.అంబు కుమార్‌లతో పాటు ఉన్నతాధికారుల మధ్య జరిగిన సమావేశంలో అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కొన్ని కొత్త రూట్ల ప్రతిపాదనలతో చర్చించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఈ ప్రతిపాదనలు తొలిసారిగా ఏపిఎస్ఆర్టీసీ తీసుకొచ్చింది. ఏపీ ద్వారా 69,284 కిలోమీటర్లతో 327 బస్సులు పెంచాలని, అదే విధంగా కర్ణాటక ద్వారా 69,372 కిలోమీటర్లతో 496 బస్సులను కొత్త రూట్లలలో పెంచడానికి ఇరు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎంఒయూ అమలులోకి రావడంతో కర్ణాటకలో ఏపిఎస్ఆర్టిసీకి చెందిన 1322 బస్సులు 2,34,762 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో కెఎస్ఆర్టిసీకి చెందిన 1489 బస్సులు 2,26,044 కిలోమీటర్లు నడుస్తాయన్నారు. ఈ రెండు రాష్ట్రాల ఎస్‌టీయూల సిఫార్సులు సంబంధిత ప్రభుత్వాల పరిశీలనకు సమర్పించబడతాయన్నారు. రానున్న మూడు నెలల వ్యవధిలో కార్యాచరణ అమలులోకి రావచ్చునని ఏపిఎస్ఆర్టిసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, కెఎస్ఆర్టీసీ ఎండి వి.అంబు కుమార్‌లతో పాటు కెఎస్ఆర్టిసీ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, సిటియం అపరేషన్స్ అంథోని జార్జ్, సిటియం కమర్షియల్ ఎస్.రాజేష్, ఏపిఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కే.ఎస్.బ్రహ్మానందరెడ్డి (అపరేషన్స్), ఏ.కోటేశ్వరరావు (అడ్మిన్), పి.కృష్ణమోహన్ (ఇంజనీరింగ్), ఎఫ్.ఏ మరియు సిఏఓ రాఘవరెడ్డి, ఏపీ ఆర్టీసీ ఉన్నతాధికారులు మరియు కెఎస్ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రలో ప్రచార వాహనాల సీజ్‌కు పోలీసుల యత్నం

- పాదయాత్రలో ఉద్రిక్త వాతావరణం



డిఎస్పీతో మాట్లాడుతున్న నారా లోకేష్

**పలమనేరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో ప్రచార వాహనాల సీజ్‌తో ఉద్రిక్త వాతవరణం చేటుచేసుకుంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీకి గురువారం చేరుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న నారా లోకేష్ పాదయాత్ర వేలాది మంది ప్రజల మధ్య రోడ్డు కిక్కిరిసింది.భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి నారా లోకేష్ ప్రచార వాహనంపై నుండి మాట్లాడే ప్రయత్నం చేయగా పోలీసులు అనుమతులు లేవని ప్రచార వాహనాలను సీజ్‌కు యత్నించారు. దీంతో పోలీసులు,టిడిపి నాయకుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పోలీసుల వ్యవహారశైలిపై నారా లోకేష్,మాజీ మంత్రి అమరనాథరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులకు నారా లోకేష్ మధ్య జరిగిన వాగ్వాదం అనంతరం పోలీసు శాఖ వారు నారా లోకేష్‌కు నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ తన కోసం వచ్చిన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి కొంత సమయం మాట్లాడడానికి ప్రయత్నిస్తే అనుమతులు లేవనడం సరికాదని, పోలీసుల చట్టప్రకారం నడుచుకోవాలని అధికార పార్టీ పెద్దల మాటలకు కట్టుబడి పని చేయడం సరికాదన్నారు.యువగళం పాదయాత్రను అడ్డుకోవడం కోసం అనుమతులు లేవనడం,కేసులు పెట్టినంతమాత్రం బయపడేది లేదని రాష్ట్ర ప్రభుత్వ వైకరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.మాజీ మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అనైతిక రాజకీయాలు చేస్తుందని టిడిపికి పెరిగిన జనాధరణను చూసి వైకాపాలో భయం మొదలైందని తెలిపారు.

# కల్తీ కల్లుతో మరణించిన గిరిజన కుటుంబాలకు పరిహారం అందించాలి

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



లోదొడ్డి కల్తీకల్లుతో మరణించినవారు కుటుంబాలతో గిరిజన సంఘు నేతలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో కల్తీ కల్లు త్రాగి మరణించిన ఏడాది పూర్తయిన ఐదు గిరిజన కుటుంబాలకు నేటికీ ప్రభుత్వ పరిహారం అందించలేదని లోదొడ్డి సర్పంచ్, సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు రాష్ట్ర గిరిజన సంఘ అద్యక్షులు లోతా రామారావు అన్నారు. గ్రామానికి చెందిన కల్లు త్రాగి మరణించిన చదల సుగ్రీవుడు (70)సం., వేమా లోవరాజు బూసరి సన్యాసి రావు(65)సం., పొత్తూరి గంగరాజు (36)సం., కుడే ఏసుబాబు (22)సం.లు చెందిన కుటుం బీలకు ప్రభుత్వం ఇప్పటికైనా పరిహాం అందించాలని రామారావు డిమాండ్ చేసారు. పరిహారం అందించకపోతే ఆందోళన చేపడతా మన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బుటారి రాజబాబు, సిపియం మండల నాయకులు పొత్తూరు సత్యనారాయణ, జర్తా రాబాబు, కె. నాగరాజు, రాజుబాబు, మురళి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా ఏపీ ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ పెయిర్స్) గాది శ్రీధర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గాది శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వ సలహా దారుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ నాయకత్వంలో సొంతింటి కల సాకారం

## రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షలమందికి పట్టాలు పంపిణీ

## అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ నాయకత్వంలో పేదవాడి సొంతింటి కల సాకారం అవుతోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం రుద్రం పేట పంచాయితీలో సాయంత్రం 34వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సంక్షేమ పథకాల పండగ కొనసాగుతోందని చెప్పారు. ప్రతి పథకాన్ని పేదవాడికి లబ్ధి చేకూర్చేలా అమలు చేస్తున్నామన్నారు. ఎక్కడా కులం, మతం, వర్గం చూడటం లేదని, భవిష్యత్తులో తమ పార్టీకి ఓటు వేస్తారా..? లేదా అని కూడా ఆలోచించయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రం పేట సర్పంచు పద్మావతి, ఉప సర్పంచు నరేంద్రరెడ్డి, 34వ డివిజన్ కార్పోరేటర్ రమాదేవి, నిహార్‌రెడ్డి, జడ్పిటిసి చంద్ర, వైస్ ఎంపిపి బాలాజీ, ఎంపిటిసి మహబూబ్‌బీ, ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణమ్మ, సచివాలయాల కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు సాకే చంద్రశేఖర్, నరసింహులు, వైసీపీ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, కుళ్లాయప్ప, గోవిందరెడ్డి, తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# ఆశ మాల్వియా దేశవ్యాప్త పర్యాటక ప్రదేశాల సైకిల్ యాత్ర

## ఘనంగా సత్కరించిన కలెక్టర్



**గుంటూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యాటక ప్రదేశాలను సందర్శించే మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశవ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా ప్రపంచానికి నిరూపించే ప్రయత్నంచేస్తూ గురువారం గుంటూరుకు విచ్చేసిన ఆల్ ఇండియా సైకిల్ టూరిస్టు ఆశ మాల్వియా ను గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆశ మాల్వియా మాట్లాడారు.. ప్రపంచంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే ఒంటరి మహిళా టూరిస్టులకు మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశ వ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా పర్యాటక ప్రదేశాలను పర్యటించి నిరూపించే ప్రయత్నంలో గత ఏడాది నవంబర్ 1న మధ్యప్రదేశ్: రాష్ట్రంలోని భోపాల్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించినట్టు తెలిపారు. ఈ యాత్రను మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు సహకారంతో చేపట్టటం జరిగిందని తెలిపారు. రాజ్‌ఘర్‌కు చెందిన తాను తల్లిప్రోత్సాహంతో పోస్ట్ గ్రాడ్యూయేట్ పూర్తిచేసుకుని నేషనల్ ప్లేయర్ మౌంటనీరింగ్‌గా ఉంటూ వరల్డ్ బుక్ ఆఫ్ కార్డును సాధించటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళ నాడు, 7 రాష్ట్రాల్లోని పర్యాటక ప్రదేశాల్లో సైకిల్ యాత్ర ద్వారా 9000 కిమీ ప్రయాణించానన్నారు.

# పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలో కాల్పులు

## బాలకోటిరెడ్డి పరిస్థితి విషమం - రాజస్థాన్ నుండి తుపాకీ కొనుగోలు : ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

రొంపిచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :“పల్నాడు జిల్లా తుపాకీ కాల్పులతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది...రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు బాలకోటిరెడ్డిపై వరుసకు అల్లుడైనటువంటి పమ్మి వెంకటేశ్వరరెడ్డి మరో ముగ్గురితో కలిసి కాల్పులకు తెగపడ్డాడు...దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు చోటు చేసుకున్నాయి. మాజీమంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుతో సహా స్పందించి వైకాపా పార్టీపై ఆరోపణలు గుప్పించారు. గంటల వ్యవధిలోనే నిందితులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు.” పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెన్నా బాలకోటిరెడ్డిపై ఆయన దగ్గరి బంధువు గతంలో ఒకసారి దాడి చేసిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం కలిగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా తుపాకీ మోతలు జిల్లాతో పాటు రాష్ట్రాన్ని ఉలికిపడేలా చేశాయి. అర్ధరాత్రి సమయంలో 77 సంవత్సరాల వయస్సు ఉన్న బాలకోటిరెడ్డి ఇంట్లో నిద్రిస్తుండగా ఆయనను పథకం ప్రకారం నిందితులు ఇంట్లో నుండి బయటకు పిలిచారు. బయటకు వచ్చిన వెంటనే బాలకోటిరెడ్డిపై ఒక రౌండ్ తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో బాలకోటిరెడ్డి అక్కడికక్కడే కుప్పకూలారు. కాగా ఈ సంఘటనకు పమ్మి వెంకటేశ్వరరెడ్డితో పాటు పులి అంజిరెడ్డి, ఒంటిపులి వెంకటేశ్వర్లు, పూజాల రాముడు పాల్గొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు సమాచారం తెలుసుకొని ఆయనను హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయనను ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాల్పులకు గురైన బాలకోటిరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని వైద్యులు తెలియజేశారు. ఆయన శరీరంలో ఉన్న బులెట్‌ను బయటకు తీసేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆయన కోలు కునేందుకు సమయం పట్టవచ్చని తెలిపారు. కొద్ది నెలల క్రితమే ఆయనపై కత్తులతో దాడి జరగడం, ఇప్పుడు కాల్పులు జరగడం, ఆయనకు అనారోగ్య సమస్యలు ఉండటం కూడా ఇబ్బందిగా మారింది. అధికారపార్టీ నాయకులే బాధ్యత వహించాలి : డాక్టర్ అరవింద్‌బాబు బాలకోటిరెడ్డిపై హత్యాయత్నం జరగడానికి సంబంధించి పూర్తి బాధ్యతను అధికారపార్టీ నాయకులు వహించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని గతంలోనూ అధికారపార్టీ వారు కాపాడారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, ఎంపిపి కుటుంబసభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సంఘటనకు కారణమన్నారు. ఇప్పటికే తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వైద్యులతో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకత్వం మొత్తం బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. బాలకోటిరెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని నారా చంద్రబాబునాయుడు, మాజీమంత్రులు కోరారని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.



పోలీసుల అదుపులో కాల్పులు జరిపిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి

నిందితులకు కఠినశిక్ష విధించాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. పల్నాడును వల్లకాడుగా జగన్ ప్రభుత్వం చేస్తుందని, ఎంతమంది టిడిపి నాయకులు బలి కావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. వెన్నా బాలకోటిరెడ్డిపై అధికారపార్టీ నాయకుల ప్రోత్సాహంతోనే హత్యాయత్నం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లోనే ఈ కాల్పులు జరిగాయన్నారు. బాలకోటిరెడ్డిపై దాడి జరగడం ఇది రెండవసారి అని, పోలీసులు సరైన భద్రతను ఆయనకు కల్పించలేదని ఆరోపించారు.

# 855 గ్రామాల్లో ముగిసిన 'కంటి వెలుగు'

## 21.12 లక్షల మందికి పరీక్షలు పూర్తి

## 4.59 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 855 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 980 గ్రామాల్లో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 21,12,136 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 9,83,452 మంది పురుషులు ఉండగా.. మహిళలు 11,23,335 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 4,59,335 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 3,14,688 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు కంటిపరీక్షలు నిర్వహించిన వారిలో 13,37,945 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసేలా కేంద్ర బడ్జెట్

## ఐఎన్‌టియుసి నేత జనక్ ప్రసాద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్పోరేట్‌లకు లాభం చేసేలా ఉందని ఐఎన్‌టియుసి నేత జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. కేంద్రం పార్లమెంటులో తీసుకుని వచ్చిన ఎంఎండిఆర్ చట్టానికి టిఆర్ఎస్ ఎంపిలు మద్దతు తెలిపారన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరిగితే తెలంగాణలో సైతం సింగరేణి కనుమరుగు అవుతుందన్నారు. 22 సంవత్సరాలుగా సింగరేణి కంపెనీ లాభాల్లో ఉందన్నారు. మోడి, కెసిఆర్‌లు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. బొగ్గును ఆదాని కంపెనీలో కొనమని కేంద్రం ఆదేశాలు ఇచ్చిందన్నారు. దాని వల్ల రానున్న రోజుల్లో విద్యుత్ ధర మరింత పెరిగి చిన్నపరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్న దాన్ని పరోక్షంగా అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి కోతపెట్టగా, కార్పోరేట్ కంపెనీలకు లాభం చేసేలా ఉందన్నారు. నరేగా పథకానికి భారీగా కోతలు పెట్టారన్నారు. ఈ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, బడ్జెట్ ప్రసంగంలో43 శాతం నిరుద్యోగుల ప్రస్తావనే లేదన్నారు.

# రూ.28,907 కోట్ల నష్టాల్లో విమానయాన పరిశ్రమ

## లోకసభలో ఎంపి రేవంత్‌రెడ్డి ప్రశ్నకు

## కేంద్రమంత్రి వికె సింగ్ సమాధానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విమానయాన పరిశ్రమకు గత మూడు సంవత్సరాలలో రూ.28,907 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ డా.వికె సింగ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం లోకసభలో మల్కాజిరిగి ఎంపి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. విమానయాన పరిశ్రమకు 2021-22లో రూ.11658 కోట్లు, 2020-21లో రూ.12,479 కోట్లు, 2019-20లో రూ.4770కోట్లు నష్టం వచ్చిందన్నారు. నష్టాల్లో నుంచి గట్టెక్కించేందుకు విమానాల్లో వినియోగించే ఏవి యేషన్ టర్బైన్ ఫ్యూయల్ వ్యాట్‌ను తగ్గించడం, ఎయిర్‌పోర్టు నిర్వహణ సంబంధిత అంశాలపై జిఎస్‌టిని 18 నుంచి 5శాతానికి తగ్గించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా నూతన టర్మినల్స్ నిర్మాణం, విస్తరణకు సంబందించి వచ్చే ఐదు సంవత్సరాలలో రూ.98వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించిందన్నారు. విమానయాన సంస్థలకు సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీను కూడా ప్రభుత్వం ఆమోదించినట్లు వికె సింగ్ తెలిపారు.

# తహసీల్దార్ అన్యాయం చేశారంటూ ఒకరి ఆత్మహత్యాయత్నం

**కొండపాక(కుకునూర్‌పల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కుకునూర్‌పల్లి తహశీల్దార్ అశాజ్యోతి మామూళ్లు తీసుకొని అక్రమాలకు పాల్పడుతుందని అరోపిస్తూ అదే గ్రామంలో భూమి కోల్పోయమని బాధితులు ధర్నా రాస్తారోకో నిర్వహించి అత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన 533 సర్వే నంబర్‌లోని భూమి కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన భూ లావాదేవీలు ఇటీవల తెర మీదికి వచ్చాయి. గతంలో అమ్మినప్పటికీ మళ్లీ తనదేనంటూ సదరు భూమి వ్యక్తులు రావడంతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఈగ శంకరయ్య కొనుగోలు చేసి కబ్జాలో ఉన్న 7 గుంటల భూమిని గతంలో అమ్మిన కొండయ్య భార్య కమల పేరున పౌతి చేశారంటూ శంకరయ్య కుటుంబీకులు అరోపిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు ధర్నాకు దిగారు. అదే సమయంలో ఈగ శంకరయ్య కుమారుడు తిరుపతి ఒంటిపై పెట్రోల్ పోసుకొని అత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్నవారు పోలీసులు అడ్డుకున్నారు. తహశీల్దార్ మా మూళ్లకు అశపడి పౌతి చేశారని తమకు న్యాయం చేయాలంటూ ధర్నా చేశారు. రోడ్డుపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ను నిలదీశారు. లంచాలు తీసుకొని పని చేసిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ న్యాయం చేయాలని నినాదాలు చేశారు. లంచాలు తీసుకొని పని చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇదే సర్వే నంబరులో గతంలో తాము కొనుగోలు చేసినప్పటికీ కాగితాలు సృష్టించి పౌతి చేసిందన సర్పంచ్ భర్త పొల్కంపల్లి నరేందర్ సైతం అందోళనకు దిగాడు. తాము కొన్న రిజిస్ట్రేషన్ కాగితాలు చూపించినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుందన్నారు. లంచాలు తీసుకొని వారి పేరున కాగితాలు మార్చిందని అరోపించారు. కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాదాస్పదం చేస్తుందని వారు అరోపించారు. తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు పై అధికారులను కోరారు.

**మా భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు**

కుకునూర్‌పల్లి సర్పంచ్ జయంతి నరేందర్, శంకరయ్య మా భూమిని కబ్జా చేయడానికి విశ్వప్రయత్నాలు చేశారు కానీ తహశీల్దార్ దానికి సహకరించకపోవడంతో తహసీల్దార్‌పై అస త్య అరోపణలు చేసి అధికారులపై బురద జల్లి తప్పును కప్పిపుచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తు న్నారని తెలిపారు. న్యాయం మాకు రావాల్సినటువంటి భూమిని గత రెండు నెలలుగా సర్వేచేసి విచారణ చేసి మాకు రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మా భూమిని లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్న జయంతినరేందర్, శంకరయ్యపై చట్టపరంగా చర్యలు తీసుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎరుకలి కులస్తులమైన ఆము బతుకుదెరువుకు హైదారాబాద్ వెళ్లి బతుకుతుండగా తమ భూమిపై కన్నేసి భూమిని కబ్జా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

# పాతాళంలో సీఎం కెసిఆర్ పాలన

- అత్యధికంగా ద్రవ్యోల్బణం ఈ రాష్ట్రంలోనే
- ప్రధాని మోడీ ఏ ఒక్క యేడాది అనవసర హామీలు ఇవ్వలేదు.. మభ్యపెట్టలేదు
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలో అత్యధికంగా ద్రవ్యోల్బనం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. పాలనలో అధపాతంలోనూ మోసానికి, ద్రోహానికి మారుపేరు సిఎం కెసిఆర్ అంటూ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, నెహ్రూ నాయక్, మేడి రమణలతో కలిసి మాట్లాడారు చాలా రాష్ట్రాలు ఎలక్షన్ సంవత్సరంలో ఓట్లు ఎలా సంపాదించాలని అనే కోణంలోనే బడ్జెట్ పెడుతున్నారన్నారు.

ప్రధాని మోడి ఏ ఒక్క సంవత్సరం కూడా అనవసరం హామీలు ఇవ్వలేదన్నారు. మభ్యపెట్టలేదు, మాయ చేయలేదన్నారు. స్వార్థం లేకుండానే ప్రాక్టికల్ బడ్జెట్ అన్నారు. నాలుగు శాతం ఉన్న ద్రవ్యోల్బణం కరోనా సమయంలో 9.5శాతం కాగా ప్రస్తుతం 6.2శాతానికి తీసుకుని వచ్చారని, మళ్లీ నాలుగు శాతానికి తెచ్చేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారన్నారు.

రైల్వేతో కలిపి 13లక్షల కోట్లు కేపిటల్ ఎక్స్పెండేచర్‌కు కేటాయించారన్నారు. ఇది యువతకి ఉపాధి, దేశానికి పురోగతి, రైల్వేకి పెద్దపీట వేశారన్నారు.

వంద లక్షల కోట్లు అప్పు చేశారని, పదేపదే విమర్శిస్తున్నారన్నారు. మా టలు ఎన్ని అయినా చెప్పొచ్చునని, కానీ లెక్కలు చెప్పాలి కదా అన్నారు. కాళ్లకింద భూమి కదులుతుందని, కేంద్రం మీద అబద్దాలు చెప్తున్నారన్నారు. అప్పుల పద్దతి ప్రకారంచేస్తారన్నారు. దమ్ముంటే నేను చెప్పే దాని మీద చర్చకు రావాలన్నారు.

కెసిఆర్ సీనియర్ లీడర్ అయినప్పటికీ ఢిల్లీకి పోయి అక్కడ ఉన్నవి చూసి ఇక్కడ అమలు చేస్తానని అంటున్నారు. కొత్త నాయకుడు కేజ్రీవాల్ దగ్గర నేర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. మంత్రులు మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని, మీ శాఖమీద సిఎం ఎంత సమయం సమీక్ష చేసారో చెప్పాలన్నారు. 300 ఎకరాల సిఎం కూడా 30లక్షల రైతు బంధు తీసుకోవడం సిగ్గులేని తనం అని, బెంజ్ కారులో వచ్చిన వారికి రైతు బంధు ఇవ్వడం దుర్వినియోగం కాదా అన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో వృద్ధాప్య పెన్షన్‌లు ఇవ్వలేదన్నారు.

సిఎం సడ్డకుడు మానేరులో ఇసుకను తరలించుకుని పోతున్నారని, పోలీసులు అండగా ఉంటుందన్నారని అన్నారు. 2014లో మీ ఆస్తులు ఎన్ని, 2023లో మీ ఆస్తులు ఎన్ని, మావి ఎన్ని అన్నదానిపై చర్చకు రావాలని దీనికి సిద్ధమా అన్నారు. ఒక బిసి గవర్నర్ వస్తే మాట్లాడవు, నరసింహన్‌కు అయితే సాష్టాంగ సమాధానాలు చేస్తావు అన్నారు. నువ్వు ఎలా సమాజాన్ని చూస్తున్నావో అర్థమవుతుందన్నారు.ఎన్‌టిఆర్‌ను మోసంచేశానని అని నేను అంటానా? కానీ మీరు నన్ను ఎందుకు అంటున్నారన్నారు. అనువనువనా, అడుగడుగునా మోసానికి, ద్రోహానికి మారుపేరు కెసిఆర్ అన్నారు. మంత్రి దయాకర్‌రావును అడుగున్న నీకు దమ్ముంటు నాలుగున్నర సంవత్సరాలుగా బాకీ ఉన్న రూ.4200కోట్లు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ యువత ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ముందు వారిని పట్టించుకోవాలన్నారు. మీ చిల్లర పనుల్లో మేము ఇరుక్కోమన్నారు. మా ఎమ్మెల్యేలకు అవమానం జరిగితే శిలాఫలకాలు పగులుడు ఖాయం అన్నారు.

# ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ్ కళాశాలకు మూడోసారి ఏఏఏ రేటింగ్



**గుంటూరు విద్య, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఎన్‌పిటిఈఎల్,ఐఐటి మద్రాసు నిర్వహించిన ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సుల్లో తమ కళాశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు మూడవసారి జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్ సాధించడం కళాశాలకెంతో గర్వకారణమని ఆర్‌విఆర్ అండ్ జేసి ఇంజనీరింగ కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు.జాతీయస్థాయిలో 9వ ర్యాంక్ సాధించి,మూడవసారి ఏఏఏ రేటింగ్ పొందింది.దీనికి సంబంధించిన సర్టిఫికేట్‌లను ఇటీవల ఐఐటి మద్రాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు అందుకున్నారు.ఈ సందర్భంగా సెక్రటరీ,కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఉన్న 5000చాప్టర్ స్ల్లో తమ కళాశాల లోకల్ చాప్టర్ 9వ స్థానం పొంది జాతీయస్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలవడం ఆనందదాయకమన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోరు స్ల పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాలకు చెందిన కోరు స్లకు 2928మంది రిజిస్టర్ కాగా అందులో 82మంది విద్యార్థులు గోల్డ్ సర్టిఫికేట్‌ను,843మంది విద్యార్థులు ఎలైట్ సర్టిఫికేట్‌ను, 603మంది సిల్వర్ సర్టిఫికేట్‌ను,91మంది టాపర్ సర్టిఫికేట్‌ను పొందారన్నారు.కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,ఎన్‌టిపిఈఎల్ లోకల్ చాప్టర్ సమన్వయకర్త అండ్ కళాశాల సిఎస్‌బిఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎమ్.వి.పి.చంద్రశేఖర్ తదితరులున్నారు.

# సమగ్రశిక్ష ఏపిసి విజయలక్ష్మీని మర్యాదపూర్వకంగా కలిసిన వజ్రబాబు



**గుంటూరు విద్య, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.విజయలక్ష్మీని గురువారం ఆమె చాంబర్లో ఉమ్మడి గుంటూరు జిల్లాల ప్రభుత్వ పాఠ్యపుస్తకాల మేనేజర్ వనమా వజ్రబాబు మర్యాద పూర్వంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి అభినందించారు.ఈ సందర్భంగా జి.విజయలక్ష్మీ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరానికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సకాలంలో సరఫరా జరిపే విషయంలో సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌గా నా పూర్తి సహకారం ఉంటుందన్నారు.

# అంబేద్కర్ భవన్ పూర్తిస్థాయి నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయాలి



**గుంటూరు విద్య, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త :** స్థానిక ఆంధ్రక్రైస్తవ కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం చాలావరకు నిర్మాణం పూర్తయిందని మరికొన్ని నిధులు కేటాయించాల్సి ఉందని ఆ నిధులను కేటాయించి పూర్తిస్థాయి నిర్మాణం కొరకు ప్రభుత్వం చొరవ చూపాలని గురువారం వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు దళిత బహుజన ప్రజా సంఘాలు,భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా అంబేద్కర్ భవనం నిరుపయోగంగా ఉన్న కారణంగా దళిత బహుజన ప్రజా సంఘాలు ఏర్పాటు చేసుకోవాల్సిన సభలకు సమావేశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు నగరంలో అంబేద్కర్ భవనం ఎంతో ప్రసిద్ధి కలిగిందన్నారు.పాతభవనంలో స్టడీ సర్కిల్ అలాగే చాలా సేవా కార్యక్రమాలు జరుగుతుండేవని అలాంటి భవనాన్ని పూర్తిచేసే విధంగా కృషిచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపూడి శ్రీనివాసరావు,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరాస్వామి,దళితహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా ప్రభుదాస్,విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జె.విద్యాసాగర్,భీమ్ సేన సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ ప్రసాద్,యరగుట్ల సుజాతరావు,మహిళా నాయకులు రావినూతల కమలకుమారి,ఎస్.కె.బాజీ,రెల్లి సంఘం నాయకులు కమల్‌కుమార్,స్థానిక కార్పొరేటర్ దూపాటి వంశీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య సంధ్యాకోల్‌కు అంతర్జాతీయ పురస్కారం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** వర్సిటీలోని భౌతికశాస్త్ర విభాగాధిపతి ఆచార్య సంధ్యాకోల్‌కు ఇంటర్నేషనల్ శాస్త్రవేత్తల పురస్కారాల విభాగంలో "ఉమెన్ రీసెర్చ్ పురస్కారం" లభించింది. అమెరికాకు చెందిన అంతర్జాతీయ సైన్స్ జర్నల్‌లో ఎడిటోరియల్ మెంబర్‌గా సంధ్యాకోల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వీసి ఆచార్య పి.రాజశేఖర్ సంధ్యాకోల్‌ను అభినందించి సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని పురస్కారాలు, రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఇటువంటి అవార్డులతో వర్సిటీ ఖ్యాతి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్, ఆచార్య జి.నాగరాజు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ చిన్న రాష్ట్రమైనా గుణాత్మక అభివృద్ధి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణ అత్యంత చిన్న రాష్ట్రమైనప్పటికీ, వివిధ రంగాల్లో గుణాత్మక అభివృద్ధి పొందిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందం బిఆర్‌కెఆర్ భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం అయ్యారు. ప్రతినిధి బృందానికి సిఎస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం చేపడుతున్న పలు కార్యక్ర మాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో సైతం పరిశ్రమలకు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో వ్యవసా యంలో అద్వితీయమైన పురోగతిని సాధించి దన్నారు. ఫలితం గా వ్యవసాయ ఉత్పత్తితో గణణీయ మైన వృద్ధి సాధించామన్నారు. రాష్ట్రంలో 20114లో 5.05లక్షల కోట్ల రూపాయలున్న జిఎస్‌డిపి 2022-23 నాటికి 13.27లక్షల కోట్లకు చేరుకుందన్నారు. అదేవిధంగా రూ.1.24 లక్షలు ఉనన తలసరి ఆదాయం రూ.3.17లక్షలకు చేరుకుందన్నారు. ప్రజలకు పాలనకు మరింత చేరువ చేసేందుకు అనేక విధానాలు ప్రారంభించామన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని, దీని ఫలితంగా రాష్ట్రంలో అనేక గ్రోత్ సెంటర్లు అభివృద్ధి చెందాయని వివరించారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కొత్త మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ పథకం తాగునీటి సమస్యను తగ్గించడమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను తగ్గించమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరిం చడంలోనూ దోహదపడిందని తెలిపారు. ఆరోగ్య రంగంలో వివిధ అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో తెలంగాణా ఒకటిని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన హరితహారం కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రూ.270 కోట్ల మొక్కలు నాటడం ద్వారా 7.7 శాతం గ్రీన్ కవర్‌ను పెంచడానికి సహాయ పడిందన్నారు. దృఢమైన, దార్శనికత కలిగిన నాయకత్వం వల్లనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని జాతీయ రక్షణ కళాశాల ప్రతనిధి బృందం సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పథకాల ద్వారా అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజలకు సాధికారత కల్పించడంతో పాటు టి హబ్, ఇతర కార్యక్రమాల ద్వారా సాంకేతికతను వినియోగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పిఆర్ అర్‌డి ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కిస్టినా జోంగ్తూ, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. ఫ్యాకల్టీ ఇన్‌చార్జి ప్రియాంకభారతి నేతృత్వంలోని ఎన్‌డిసి ప్రతినిధి బృందం భారతదేశ అధ్యయన పర్యటనలో భాగంగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తుంది.

# కొత్త రైతులకు 'రైతుబంధు' నో

## అన్నీఉన్నా మంజూరు కాని ఆర్థిక సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు బంధు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు నిరాశే మిగులుతోంది. భూ సమస్యలు పరిష్కారం అయి, సక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నా, పట్టా పాస్ పుస్తలకు పొందినా, అర్హత పత్రాలు ఉన్నా రైతులకు రైతు బంధు, రైతు బీమా పథకాలు అమలు కావడం లేదు. రాష్ట్రంలోని సిద్దిపేట్, నల్లగొండ, మెదక్, ఆదిలాబాద్, సూర్యాపేట్, ఖమ్మం జగిత్యాల, సిరిసిల్ల తదితర జిల్లాల్లో కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకున్నా రైతు బంధు మాత్రం మాజూరు కావడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చెప్పినట్లుగా డిసెంబరు 20 నుండి కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే నెలలు గడుస్తున్నా వారికి రైతు బంధు పథకాన్ని వర్తింప చేయకుండా పక్కనపెట్టినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సిద్దిపేట్ జిల్లాలో పలువురు రైతులకు రైతు బంధు సొమ్ములు బ్యాంకులో జమ కావడం లేదు. వారసత్వంగా వచ్చిన భూములకు పట్టా మార్పిడి జరిగినా, కొనుగోలు భూములకు సంబంధించిన రైతులు కొత్తగా పాస్ పుస్తకాలు పొందినా రైతు బంధు పథకానికి అర్హత పొంద లేదు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు అధికారులకు సమర్పించినా ఎందుకు నిధులు విడుతల చేయడం లేదనేది ప్రశ్నార్థకంగా తయారైంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల నుండి 10 వేల మంది వరకూ రైతులు కొత్త పాస్ పుస్తకాలు పొందినవారు ఉన్నారు. వారికి రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు అందడం లేదని అంటున్నారు. ఈ విధంగానే రాష్ట్రంలోని పలువురు రైతులకు రైతు బంధు పథకం అమలు కావడం లేదని వాపోతున్నారు.

# ఎపిలో రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం సాధ్యం

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్తులో గిడుగు రుద్రరాజు నేతృత్వంలో పార్టీ బలోపేతమై తిరిగి పూర్వవైభవం వస్తుందని ఆశిస్తున్నానని, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ వచ్చిన రుద్రరాజుకు అభినందనలు తెలిపారు. రుద్రరాజు అంచలంచలుగా ఎదిగి పిసిసి అధ్యక్ష పదవి చేపట్టారన్నారు. విద్యార్థి రాజకీయాల్లో గడించిన అనుభవం రాజకీయాల్లో రాణించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఏపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు తనమీద విశ్వాసం ఉంచి ఒక సామాన్య కార్యకర్తకు పిసిసి అధ్యక్షపదవిని ఇచ్చారన్నారు. కష్టపడి పనిచేసిన వారికి ఎవరికైనా పార్టీలో గౌరవ ప్రదమైన స్థానం దక్కుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతం ఎగురవేసేందుకు తెలంగాణ పిసిసితో కలిసి పనిచేస్తామన్నారు.

# రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

## సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గను వెలికితీయాలని సింగరేణి సిఎండి శ్రీధర్ సూచించారు. దీంతోపాటు, ఓవర్ బర్డెన్ వెలికితీత కూడా 17 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇదే స్థాయిలో బొగ్గ ఉత్పత్తి, రవాణాను వర్షాకాలం ప్రారంభం వరకూ కొనసాగించాలని స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించుకున్న 750 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సింగరేణి వ్యాపితంగా సగటున రోజుకు 2.21 లక్షల టన్నుల బొగ్గ ఉత్తిని సాధిస్తున్నారు. అన్ని ఏరియాల్లో కలిసి రోజుకు అదనంగా మరో 9 వేల టన్నుల ఉత్పత్తిని సమ కూర్చగలిగతే రోజు వారీ, వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమని తెలిపారు.

# విద్యుత్ సమస్యను సర్కారు తక్షణమే పరిష్కరించాలి

## తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం వెంటనే కరెంటు సమస్యను పరిష్కరించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. 24గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం వారం రోజుల నుంచి కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కనిపించడం లేదన్నారు. 12గంటలు కూడా పంట పొలాలకు కరెంటు రాని పరిస్థితి తెలంగాణలో ఉన్నారు. కరెంటు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవంతో మోటార్లు కాలిపోతున్నాయన్నారు. రైతులకు విద్యుత్ అధికారులు సమాధానం చెప్పడంలేదని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. రైతులకు రెంటు ఇచ్చే విషయంలో ఇలానే నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని, రైతాంగం పక్షాన పంట పొలాలను కాపాడుకోవడానికి ప్రభుత్వం మీద పోరాటం చేస్తామన్నారు. తక్షణమే విద్యుత్ సమస్య పరిష్కరించకుంటే అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.

# తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఘనస్వాగతం

**హైదరాబాద్:** ఐసిసి మహిళల అండర్19 విభాగం టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టులో సభ్యురాలయిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. టోర్నీ ముగిసిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన త్రిషకు తెలంగాణ క్రీడాశాఖమంత్రి వి.శ్రీనివాసగౌడ్ శంసాబాద్ ఎయిర్‌పోర్టులోఘనస్వాగతం పలికారు. ఈ టోర్నీలో త్రిషతోపాటు ఓమ్యాచ్‌లో భారత జట్టుకు ఆడిన హైదరాబాద్‌క్రీడాకారిణి యశశ్రీ, జట్టుకు ఫిట్‌నెస్‌ట్రెయినర్‌గా వ్యవహరించిన శాలినీలకు కూడా మంత్రి క్రీడాశాఖ అధికారులు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన అండర్19 ప్రపంచకప్‌లో భారత్‌ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచినసంగతి తెలిసిందే. ఫైనల్‌లోత్రిష 24 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచి విజయంలో కీలకపాత్రపోసించింది. క్రికెటర్లు వారి తల్లితండ్రులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సత్కరించారు. త్రిషకు స్వాగతం పలికేందుకు అధికారులు క్రీఢాభిమానులు పెద్దసంఖ్యలో వచ్చారు.



# గవాస్కర్‌ట్రోఫీ చివరి మ్యాచ్ ప్రేక్షకులుగా భారత్, ఆస్ట్రేలియా ప్రధానులు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలోభాగంగా భారత్ అస్ట్రేలియా జట్లమధ్య జరిగే నాలుగు టెస్ట్‌సిరీస్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనెల 9నుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలిటెస్ట్‌తో ఈసిరీస్‌ప్రారంభం అవుతుంది. ఇప్పటికే ఈ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా జట్టు భారత్‌కు చేరుకుని బెంగలూరు వేదికగా సన్నాహకాలుచేస్తోంది. ఆలూరు వేదికగా ఏర్పాటుచేసిన శిక్షణాశిబిరంలో టర్నింగ్‌ట్రాక్స్ పై ఆసీస్‌జట్టు కసరత్తులుచేస్తోంది. ఈసిరీస్ చివరిమ్యాచ్ అహ్మదాబాద్ మోతేరా స్టేడియంలో జరగనున్నందున ఆ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్రమోడీ హాజరుకానున్నారు.

భారత ప్రధానితోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌కూడా హాజరవుతారని బోర్డువర్గాలు తెలిపాయి. మార్చి 9నుంచి 13వరకూ జరిగే ఈమ్యాచ్‌ను ఇద్దరుప్రధానులు ప్రత్యక్షంగా వీక్షిస్తారని పేర్కొన్నాయి.



ఆస్ట్రేలియా వేదికగాజరిగిన రెండు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలను టీమిండియా సాధించింది ఈ ఓటమికిప్రతీకారంగా ఆసీస్ పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకుండా టర్న్‌వికెట్‌పై ప్రాక్టీస్‌చేస్తోంది. నాగ్‌పూర్‌లో తొలిటెస్టు ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల వేదికగా మూడో టెస్టు,మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్ వేకదిగా చివరిటెస్టు జరుగుతుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా ఈ సిరీస్ గెలవడం ఎంతోకీలకం. 2:0తో లేదా 3:1తో ఆసీస్‌ను ఓడిస్తేనే టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ చేరుతుంది. అంతేకాకుండా టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో కూడా అగ్రస్థానానికి చేరే వీలుంటుంది. అందువల్లనే టీమిండియా ఈ సిరీస్‌నుప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



# వెన్నునొప్పినుంచి బుమ్రా రికవరీ

**ముంబయి:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ గాడిలోపడినట్లే. వెన్నునొప్పితో జట్టుకు దూరం అయిన బుమ్రా చాలాకాలం ఆటకు దూరం అయ్యాడు. ఆసియా కప్ ప్రారంబానికిముందే ఆతనికి వెన్నునొప్పి తీవ్రం అయింది. దీనితో ఆతడు జట్టుకు దూరం అయ్యాడు. ఆటోర్నీలో కూడా ఆడలేదు. టి20 ప్రపంచకప్‌ణు దృష్టిలో ఉంచుకుని ఆతడిని ఒత్తిడిచేసిన బిసిసిఐ ఆస్ట్రేలియాతో టి20 మ్యాచ్‌లకు తీసుకుంది. వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ దూరం అయ్యాడు. తర్వాత బంగ్లాదేశ్‌తో టెస్టులకు ఆతడిని ఎంపికచేస్తారని అంతా భావించారు. కానీ ఫిట్‌నెస్ టెస్టును క్లియర్‌చేయలేకపోయాడు. దీనితో ఆస్ట్రేలియాతో జరిగే తొలి రెండు టెస్టులకు ఎంపికచేయలేదు. ప్రస్తుతం ఆతడు నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్‌చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బుమ్రా బౌలింగ్‌కూడా చేస్తున్నాడు. అన్నీ అనుకున్నట్లు జరిగితే బుమ్రా చివరి రెండుటెస్టులకు రావచ్చని అంచనా. లేదంటే బిసిసిఐ కొత్తరూల్స్ ప్రకారం ఆతడినిదేశవాళీ టోర్నీల్లో ఆడించిన తర్వాతనే జట్టుకు తీసుకుంటారేమోచూడాలి. ఏది ఎలా ఉన్నా బుమ్రా మళ్లీ బౌలింగ్‌చేయడం భారత క్రికెట్‌కు శుభవార్తే అని అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడితే జట్టుకు బుమ్రా కీలకం అవుతాడని అంచనా.

# కోహ్లి కింగ్ అయితే గిల్ ఓ ప్రిన్స్!





**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు కోహ్లి వారసుడు దొరికేసాడు. కివీస్‌తో జరిగిన మూడో టి20లో సత్తాచూపించిన శుభ్‌మన్‌గిల్‌ను ఇపుడు విరాట్‌కోహ్లి వారసుడుగా ఫ్యాన్స్‌ప్రశంసలు కురిపిస్తున్నాడు. అభిమానులైతే కోహ్లికింగ్ అయితే గిల్‌ప్రిన్స్ అంటున్నారు. టి20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన బ్యాటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై కోహ్లిచేసిన 122 పరుగులే ఇప్పటివరకూ భారత్ తరపున టి20ల్లో అత్యధిక స్కోరు అయితే ఇపుడు ఆస్కోరును గిల్ అధిగమించాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ బాదిన ఐదో భారత క్రికెటర్ రికా3ర్డుకూడా సాధించాడు. ఇప్పటివరకూ సురేశ్‌రైనా, రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లి మాత్రమే మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలుచేసాడు. టి20ల్లో సెంచరీచేసిన పిన్నవయస్కుడయిన భారత క్రికెటర్ వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన పిన్నవయస్కుడైన క్రికెటర్ గిల్‌కావడం విశేషం. ఆతడి వయసు ఇపుడు 23 ఏళ్ల 146 రోజులు. విరాట్‌కోహ్లి టి20ల్లో సెంచరీ చేయడానికి వందకుపైగా మ్యాచ్‌లు తీసుకోగా గిల్‌కేవలం ఆరోమ్యాచ్‌లోనే శతకం బాదేసాడు. ప్రస్తుతం గిల్‌ఫామ్‌ను బట్టి చూస్తే ఈయువక్రికెటర్ కోహ్లికంటే మిన్నగా రాణిస్తున్నాడని చెప్పడంలో అతిశయోక్తిలేదు. గిల్ ను ఫ్యూచర్ అని రోహిత్ ఎప్పుడో చెప్పేసాడు. తాజాగా కోహ్లికూడా సితార స్టార్ భవిష్యత్తు ఇక్కడుందంటూ యువక్రికెటర్‌పై ప్రశంసలు గుప్పించాడు.

# ధోనీలాగే అవసరమైతే తగ్గాలి.. కలిసి నడవాలి!

## సిరీస్ విజేతగా కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**అహ్మదాబాద్:** తొలిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌పై మూడు టి20ల సిరీస్‌ను భారత్ సొంతంచేసుకుని చరిత్ర సృష్టించింది. శుభ్‌మన్‌గిల్‌కు ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్, హార్దిక్ పాండ్యకు ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా అవార్డులు దక్కాయి. అవార్డు కోసం ఆలోచించలేదని, పెద్ద స్టేడియంలో అనుకున్న విధంగ ఆరాణించడం సంతోషంగా ఉందని, ఈ అవార్డుతోపాటుట్రోఫీని సొంతంచేసుకోవడంలో సహాయక సిబ్బంది పాత్రకూడా ఉంది. మైదానం వెలుపల వారి సహకారం ఎనలేనిదన్నారు. ఇలాంటి మ్యాచ్ ఆడటం నాకెంతో ఇష్టమని అన్నారు. విజయానికి ఏమి అవసరమో వాటిని అర్థంచేసుకోడానికే ప్రయత్నిస్తానని కెప్టెన్‌గా నా ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తానన్నారు. దూకుడుగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటా ఒకవేళ నేను కాస్త తగ్గితే నాటర్న్లుకూడా మారిపోతాయన్నారు. సవాళ్లను స్వీకరించడంగురించి ఎప్పుడూ మాట్లాడుకుంటామన్నారు. సిరీస్‌ను గెలిచిన తర్వాత ట్రోఫీని కెప్టెన్ హార్ధిక్‌గిల్‌చేతిలోపెట్టాడు. దోనీలాగే అవసరమైతే తగ్గాల్సి ఉంటుందని, ఆటముఖ్యమని పాండ్యా చెప్పాడు. ఇక్కడే ఐపిఎల్ ఫైనల్‌కూడా ఆడామని, అప్పుడు రెండో ఇన్నింగ్స్ కఠిన సవాల్ ఎదురైందని, కానీ ఈమ్యాచ్‌ను మాత్రం ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చాలా సింపుల్‌గా ఆడాలనిభావించామన్నారు. ఎందుకంటే ఇది సిరీస్‌విజేతను నిర్ణయిస్తుందని, అందుకే తొలుత బ్యాటింగ్‌చేసామని, మావాళ్లంతా అద్భుతంగా ఆడారని భవిష్యత్తులో ఇదే ప్రదర్శన చూపిస్తామని చెప్పాడు.

# గవాస్కర్‌ట్రోఫీకి జడేజా రెడీ



**చెన్నై:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతో బరిలోకి దిగుతున్నాడు. ఇటీవలే సౌరాష్ట్ర తరపున తమిళనాడుతో రంజీలో ఆడిన జడ్డూ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ వారంతంలో ఆతడు భారత జట్టుతోకలుస్తాడు. ఈమధ్య దొరికిన బ్రేక్‌లో హైదరాబాద్‌క్రికెటర్ తిలక్‌వర్మను జడేజా బెంగలూరులో కలిసాడు. హైదరాబాద్ ఆల్‌రౌండర్‌పై జడేజా ప్రశంసలు కురిపించాడు. భారత క్రికెట్‌భవిష్యత్‌తో సరదాగా గడుపుతున్నానంటూ తిలక్‌వర్మతో దిగిన ఫోటోను ఇన్‌స్టాలో షేర్‌చేసాడు.గత ఏడాద ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరపున తిలక్‌వర్మ సత్తాచాటాడు. 2020:21మధ్య సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌లు ఆడిన వర్మ 147.26 స్ట్రైకిరేట్‌తో 215 పరుగులుచేసాడు. 2021:22 విజయ్‌హజారే ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో 180 పరుగులుచేసిన తిలక్ నాలుగు వికెట్లు తీసాడు. దీనితోఐపిఎల్ వేలంలో ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఆతడిని 1.7 కోట్లకు కొనుగోలుచేసింది. ఇక జడేజా పరంగాచూస్తే గత సెప్టెంబరులో మోకాలి గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయిన జడేజా ఇటీవలే కోలుకున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోపీలోభాగంగా ఆస్ట్రేలియాతో తొలిరెండు టెస్టులకు బిసిసిఐ ఎంపికచేసింది. కానీ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలనిసూచించింది. దీనితో తమిళనాడులో రంజీ మ్యాచ్ ఆడిన జడేజా రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆసీస్‌తో తొలిరెండు టెస్టులకు భారత జట్టును బిసిసిఐప్రకటించింది. రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్, రవిచంద్రన్ అశ్విన్,అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, సూర్యకకుమార్‌యాదవ్‌లుంటారు.

# సిటీ గ్రూప్ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ గ్రూప్ వ్యాపారాలపై అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదికలను బ్యాంకులు పరిశీలించడం వేగ వంతం చేశాయి. బుధవారం ప్రఖ్యాత క్రెడిట్ సూయిస్ నిర్ణ యం తీసుకోగా, గురువారం సిటీ గ్రూప్ ఇంక్ అదేదారిని ఎంచుకుంది. వెల్త్ ఆర్మ్ మార్జిన్ లోన్‌ల కోసం గౌతమ్ అదానీ గ్రూప్ ఆఫ్ ఫర్మ్‌ల సెక్యూరిటీలను తాకట్టుగా అంగీకరించడం ఆపివేసింది. అయితే దీనిపై అధికారికంగా బ్యాంకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదానీ గ్రూప్ రోజు రోజుకూ చిక్కుల్లోకి జారుకుంటున్న తరుణంలో అంతర్జాతీయ బ్యాంకులు ముందుగా అప్రమత్తం అవుతున్నాయి. క్రెడిట్ సూయిస్ ముందుగా అప్రమత్తం కావడంతో ఈ పరిణామాలు ప్రారంభమైనట్లు బ్లూమ్ బెర్గ్ ప్రకటించింది. అదానీ కంపెనీల ఆర్థిక ఆరోగ్య పరిస్థితిపై ప్రశ్నలు వెల్లువెత్తిన తరుణంలో గ్రూప్ బాండ్ ధరలు కూడా క్షీణించాయి. బహిరంగంగా అంతర్జాతీయ బ్యాంకులు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్గత మెమోల్లో స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. 'అదానీ జారీ చేసిన అన్ని సెక్యూరిటీలకు' రుణ విలువను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు బ్యాంకు మెమోలో పేర్కొంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ దాదాపు 92 బిలియన్ డాలర్ల మేర క్రాష్ అయింది.



### బ్యాంకులకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు

హిండెన్‌బర్గ్ నివేదిక స్టాక్ మార్కెట్లో కలకలం రేపిన విషయం విదితమే. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందన్న హిండెన్ బర్గ్ రిపోర్ట్‌తో ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. దీంతోపాటు ప్రపంచ కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. హిండెన్ బర్గ్ నివేదిక సెగ పార్లమెంటుకు కూడా తాకింది. అదానీ గ్రూప్ కంపెనీ అవకతవకలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి. ఈ తరుణంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థానిక బ్యాంకులకు కీలక ఆదేశాలిచ్చింది. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు ఎంత మేర రుణాలు తీసుకున్నాయి. వాటి వివరాలను ఇవ్వాలని ఆర్‌బిఐ ప్రభుత్వం, ప్రభుత్వేతర బ్యాంకులకు సూచించినట్లు తెలిసింది.

# 20 వేల కోట్ల ఎఫ్‌పిఒ వద్దనుకున్న అదానీ

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎట్టకేలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, అదానీగ్రూప్ సంస్థల అధినేత, అపర కుబేరుడు గౌతమ్ అదానీ తాజా పరిణామాల నేపథ్యంలో నోరు విప్పారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 20వేల కోట్ల మలి విడత పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకోవడంపై అదానీ గ్రూప్ కంపెనీల చైర్మన్ గౌతమ్ అదానీ స్వయంగా క్లారిటీ ఇచ్చారు. స్టాక్ మార్కెట్లో చోటు చేసుకున్న ఒడుదుడుకులే తాము ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ప్రధానమైన కారణమని ఆయన వివరించారు. ప్రతిపాదిత ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకున్న షాకింగ్ నిర్ణయం తర్వాత, అదానీ గ్రూప్ సంస్థల యొక్క ప్రస్తుత కార్యకలాపాలు లేదా భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగానూ ప్రభావితం కావని అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చారు. అదానీ సంస్థల బ్యాలెన్స్ షీట్ బలంగానే ఉందని, సంస్థ రుణ బాధ్యతలను నెరవేర్చడంలో అదానీ గ్రూప్ సంస్థకు ఉన్న ట్రాక్ రికార్డు కూడా బాగుందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మార్కెట్లో అస్థిరతను పరిగణనలోకి తీసుకొని ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిర్వహించడం సరైనది కాదని బోర్డు గట్టిగా భావించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గౌతమ్ అదానీ వెల్లడించారు. సకాలంలో ప్రాజెక్టులను అమలు చేయడం, డెలివరీ చేయడంపై తమ దృష్టిసారిస్తామని అదానీ తెలిపారు. తమ ఆస్తులు పటిష్టంగానే ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక విలువ సృష్టిపైన దృష్టిసారించడం కొనసాగిస్తామని గౌతమ్ అదానీ తెలిపారు. మా ప్రతి వ్యాపారం బాధ్యతాయుతమైన రీతిలో విలువను సృష్టించడం కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యం కలిగి ఉన్న తమ సంస్థలు ఏర్పాటుచేసుకున్న గవర్నెర్స్ సూత్రాలు బలమైన ధ్రువీకరణ అని ఆయన పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ స్థిరీకరించబడిన తర్వాత, అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ తన కేపిటల్ మార్కెట్ వ్యూహాన్ని సమీక్షిస్తుందని, వ్యాపార కార్యకలాపాలలో పాలన, సామాజిక, పర్యావరణ సూత్రాలకు ప్రాధాన్యతనిస్తూ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. భారతదేశ వెలుపల, లోపల పెట్టుబడి బ్యాంకర్లు, సంస్థాగతంగా ఉన్న పెట్టుబడిదారులు, వాటాదారుల నుంచి ఈ సమయంలో వస్తున్న మద్దతుకు అదానీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పెట్టుబడిదారుల నుంచి గ్రూపుకు మద్దతు లభిస్తుంది అన్న నమ్మకాన్ని అదానీ వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్న ఆయన, సంభావ్య నష్టాల నుంచి పెట్టుబడిదారులను రక్షించడానికి తాను ఎఫ్‌పిఒను ఉపసంహరించుకున్నానని అదానీ తేల్చి చెప్పారు.



# వ్యక్తిగత పొదుపు విస్మరించిన కేంద్రం: మాజీ మంత్రి చిదంబరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** బడ్జెట్ 2023లో ఆదాయ పన్ను విధానంలో పలు మార్పుల నేపథ్యంలో వివిధ వర్గాల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త, పాత పన్ను విధానం పేరిట ప్రభుత్వం హడావుడి సృష్టించిందని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం అన్నారు. తద్వారా ప్రజల వ్యక్తిగత పొదుపు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతున్న తరుణంలో వ్యక్తిగత పొదుపే వారికి సామాజిక భద్రత అని వ్యాఖ్యానించారు. కొత్త విధానంలో ఉన్న రహస్యం బయటపడుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. పన్ను చెల్లింపుదారులు తొందరపడి సొంతంగా ఎలాంటి నిర్ణయానికి రావొద్దని సూచించారు. సరైన లెక్కలు వేసుకోవాలన్నారు. అవసరమైతే ఛార్టెడ్ అకౌంటెంట్లను సంప్రదించాలన్నారు. పన్ను విధానం సంక్లిష్టంగా ఉందని ఆయన అన్యాపదేశంగా అభిప్రాయపడ్డారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్దును చిదంబరం బుధవారం కఠోరమైన బడ్జెట్‌గా వ్యవహరించిన విషయం విదితమే. సామాన్యుల అవసరాలు ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వంపై భరోసా పెట్టుకున్న ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు దాదాపు చివరి గంటన్నర ముందు వరకు అదే బాటలో కొనసాగాయి. చివరికి కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. కానీ ముగింపునకు ముందు నిఫ్టీలో అమ్మకాలు జోరందుకొని ఈ సూచి ఫ్లాట్‌గా ముగిసింది. చివరికి సెన్సెక్స్ 224.16 పాయింట్లు లాభపడి 59,933.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 5.90 పాయింట్లు నష్టపోయి 17,612.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంఉ, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటంర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 27శాతం క్షీణించింది. అదానీ పవర్, అదానీ విల్మర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ లోయర్ సర్క్యూట్‌లను తాకాయి.



# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 2:** బంగారం,వెండి ధరలు రికార్డులను బద్ధలు కొడుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు షాక్ ఇస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచడంతో ఒక్కసారిగా బంగారం ధరలు రికార్డుస్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1950 డాలర్ల మార్కును దాటిట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేట్ 24.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు పెరగడంతో దాని ప్రభావం దేశీయంగాను కనిపిస్తుంది. ఊహించని విధంగా రికార్డులను బ్రేక్ చేస్తూ బంగారం ధరలు భారతదేశంలో సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. గురువారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 పెరగ్గా, 24 క్యారెట్లు రూ.550 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53వేలుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.57,820 గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,160గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ. 57,990 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.53,010 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,830గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర రూ.53,010గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 57,830గా ఉంది. మొత్తంగా చూస్తే బంగారం ధరలు యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచగానే ఒక్కసారిగా పెరిగిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. రెక్కలొచ్చిన బంగారంధరలు తిరిగి కిందికి దిగే పరిస్థితులు లేవని తాజా పరిణామాలతో అర్థమవుతుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచడంతో బంగారం కొత్త రికార్డులను చేరుతోంది.

# రూ.24వేల కోట్ల నష్టం చూసిన విమానయాన రంగం


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత విమానయాన పరిశ్రమ 2020-22 మధ్య రెండు ఆర్థిక సంవత్సరాల్లో రూ.24 వేల కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. గురువారం కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, పరిశ్రమ2020-21లో రూ.12,479 కోట్లను, 2021-22లో రూ.11,658 కోట్లను నష్టపోయింది. పరిశ్రమకు మద్దతిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, విమాన ఇంధనం (ఎటిఎఫ్)పై విలువ ఆధారిత పన్ను తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాకుండా డొమెస్టిక్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ సేవలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించామన్నారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, ఇతర విమానాశ్రయాల అభివృద్ధి, ఇప్పటికే ఉన్న టెర్మినళ్ల విస్తరణ, మార్పులు, ఇతర కార్యకలాపాల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.98 వేల కోట్ల మూలధన వ్యయాన్ని లక్ష్యంగా కలిగి ఉంది. విమానయాన రంగానికి ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని కూడా ప్రభుత్వం ఆమోదించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.



# వాణిజ్యం

## లేఆఫ్‌లకు బదులు 'ఇంటెల్' జీతాల్లో కోత

**ముంబై, ఫిబ్రవరి 2:** ఐటి దిగ్గజ సంస్థ ఉద్యోగులను తొలగిస్తూ ఖర్చులు తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఉద్యోగులను తొలగిస్తున్న క్రమంలోనే ఇంటెల్‌సంస్థ ఉద్యోగులను తొలగించకుండా, వేతనాలు తగ్గించే యోచనలో ముందుకు కది లింది. ఇంటెల్ తన ఉద్యోగుల జీతాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. అయితే కంపెనీ సిఇఒ స్థాయి నుంచి కిందిస్థాయి ఉద్యోగులవరకు తమ జీతాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇంటెల్ తాజాగా ఆసంస్థ సిఇఒ పాట్ గెల్‌సింగర్ వేతనంలో 25శాతం కోత విధించగా, ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగులకు 15శాతం వేతనం తగ్గించను న్నారు. సీనియర్ మేనేజర్లకు 10 శాతం, మధ్యస్థాయి మేనేజర్లకు 5శాతం వేతనాల్లో కోత విధించేందుకు నిర్ణయం తీసుకుంది.



## ఫెడ్‌ఎక్స్‌లో 10% ఉద్యోగులు ఔట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఫెడ్‌ఎక్స్ కార్ప్ కూడా ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. అమెరికాలో ఇప్పటికే 12 వేల మంది సాధారణ ఉద్యోగులను తొలగించిన సంస్థ ఇప్పుడిక మేనేజ్‌మెంట్ వర్క్ ఫోర్స్ ను తగ్గించుకునేందుకు నిర్ణయించింది. షిప్పింగ్ మందగమనం నేపథ్యంలో ఫెడెక్స్ కార్ప్ తన గ్లోబల్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో 10శాతం కంటే ఎక్కువ మందిని తొలగిస్తున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. ఈ మేరకు తమ సిబ్బందిని ఇ-మెయిల్ సమాచారాన్ని అందించింది. అలాగే కంపెనీ ఆఫీసర్, డైరెక్టర్ ర్యాంకుల పరిమాణాన్ని తగ్గిస్తున్నట్లు, కొన్ని టీంలను కలిపివేస్తున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజ్ సుబ్రమణ్యం వెల్లడించారు. సంస్థ అభివృద్ధి కోసం దురదృష్టవశాత్తూ ఇలాంటి నిర్ణయం తీసుకోక తప్పలేదని పేర్కొన్నారు. డిసెంబరులో దాని ఆర్థిక ప్రకటన ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 5,50,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14